జన శ్రేయస్సే మా బాధ్యత

# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 204, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ మంగళవారం -19 - నవంబర్ - 2024

Published From, Srikakulam : Circulated at,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool , Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad

విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948

## మణిపూర్ లో మళ్లీ మంటలు.. జిరిబామ్ లో దమనకాండే కారణమా?




కుకీ తెగకు చెందిన టీచర్ పై అత్యాచారం, హత్యతో మరోసారి రగులుతున్న మణిపూర్

మైతేయీ యువకుడిని దారుణంగా హత్య చేసిన కుకీలు

జిరిబామ్ లో ఆరుగురిని ఎత్తుకెళ్లి హత్య చేసిన కుకీ మిలిటెంట్లు

## ఢిల్లీ ఎయిర్‌పోర్టులో దట్టమైన పొగమంచు.. ఏడు విమానాలు రద్దు




న్యూఢిల్లీ: రాజధాని ఢిల్లీని కాలుష్యం కమ్మేసింది. పొల్యూషన్ కారణంగా ఏర్పడిన పొగమంచు విమానాల రాకపోకలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. దట్టమైన పొగమంచు కారణంగా దృశ్యమానత(విజిబులిటీ) తగ్గడంతో ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో మిగతా..2లో

## రాజు నివాసానికే కన్నం పెట్టిన దొంగలు... యూకే రాజభవనంలో చోరీ




ప్యాలెస్ లోకి ప్రవేశించి ఓ ట్రక్కు బైకు ఎత్తుకెళ్లిన వైనం

అక్టోబర్ లో జరిగిన చోరీ వివరాలు ఆలస్యంగా వెలుగులోకి!

భద్రతా వైఫల్యంపై బ్రిటన్ లో ఆందోళన

## ‘దమ్ముంటే కేంద్ర కమిటీని పంపు’.. మోడీకి సీఎం రేవంత్ రెడ్డి సవాల్



2లో

- తెలంగాణలో మేం రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి చేసి చూపించాం
- 25 రోజుల్లో రూ.18 వేల కోట్లతో 23 లక్షల మంది రైతులకు రుణవిముక్తి కల్పించాం
- వైఫల్యాలు వారి వైపు ఉన్నప్పటికీ ప్రధాని మోడీ మా గ్యారెంటీల గురించి మాట్లాడుతున్నారు


హైదరాబాద్ : : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ చేస్తున్న విమర్శలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు.


## శాసనమండలి నుంచి వైసీపీ వాకౌట్.. మంత్రి అనిత సెటైర్లు



- వైసీపీ హయాంలో మహిళలపై దారుణాలు జరిగాయంటూ అనిత ఫైర్
- నిర్భయ చట్టాన్ని వదిలేసి దిశ చట్టాన్ని తీసుకొచ్చారని విమర్శ
- సమాధానాలు చెప్పే ధైర్యం లేక వైసీపీ సభ్యులు పారిపోయారంటూ సెటైర్లు

## వైసీపీ బిగ్ డెసిషన్ ని కూటమి తిరగతోడాల్సిందేనా ?





ఏపీలో పదమూడు జిల్లాలతో 2014లో ఏర్పడింది

పది జిల్లాలతో ఉన్న తెలంగాణా 31 జిల్లాలుగా రూపాంతరం చెందింది

వైసీపీ ప్రజా ప్రతినిధులు కూడా తమ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తప్పు పట్టిన సందర్భాలు ఉన్నాయి

వైసీపీ ప్రభుత్వం మాత్రం కొత్త జిల్లాల మీద మొగ్గు చూపించింది ఏకంగా 13 జిల్లాను 26గా మార్చింది

2014లో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం ఈ విషయంలో తొందర పడలేదు




టీడీపీకి చెందిన మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు తన మండపేట నియోజకవర్గాన్ని తూర్పు గోదావరి జిల్లాలోనే కలిపేయాలని అసెంబ్లీలో డిమాండ్

వైసీపీ బిగ్ డెసిషన్ ని కూటమి తిరగతోడాల్సిందేనా ? ఏపీలో పదమూడు జిల్లాలతో 2014లో ఏర్పడింది. అయితే ఆ తరువాత పది జిల్లాలతో ఉన్న తెలంగాణా 31 జిల్లాలుగా రూపాంతరం చెందింది. దాంతో ఏపీలోనూ కొత్త జిల్లాల డిమాండ్లు వచ్చాయి. అయితే 2014లో అధికారంలోకి వచ్చిన మిగతా..2లో

## తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రకటన.. ఎలక్ట్రిక్ వాహనదారులకు బంపరాఫర్




- ఎలక్ట్రిక్ వాహనాలపై రెండేళ్లపాటు రోడ్ ట్యాక్స్, రిజిస్ట్రేషన్ ఛార్జీల మినహాయింపు
- 100 శాతం ఉపశమనం కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం
- డిసెంబర్ 2026 చివరి వరకు అవకాశం
- ద్విచక్రవాహనాలతో పాటు కార్లు, ట్యాక్సీలు, క్యాబ్‌లు సహా అన్ని ఎలక్ట్రిక్ వాహనాలకు వర్తింపు
- కాలుష్య నియంత్రణే లక్ష్యంగా రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం

# తెలంగాణ కల నెరవేరుస్తున్న రేవంత్

- హైదరాబాద్‌కు ధీటుగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి
- రెండు కారణాల వల్ల అది వాణిజ్య కార్యకలాపాలు అమలు వేదికగా కాలేదు
- వ్యూహాత్మక అడుగులు వేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ ఈ క్రమంలో తాజాగా కీలక ముందడుగు
- తెలంగాణ ప్రజల సుదీర్ఘ కాంక్ష అయిన రెండో విమానాశ్రయానికి సైతం ఓకే చేస్తుండటం రేవంత్ రెడ్డికి



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజల సుదీర్ఘకాల ఆకాంక్ష నెరవేర్చేందుకు వేగంగా ముందుకు సాగుతున్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేయలేని పనులు ఏవో మిగతా..2లో

## అరబిందో సంస్థపై చర్యలు తీసుకోండి: సోమిరెడ్డి



2లో

- 18 లక్షల మందికి అంబులెన్స్‌లు అత్యవసర సేవలు అందించలేకపోయాయని మండిపడ్డారు
- విజయసాయి రెడ్డి అల్లుడికి చెందిన అరబిందోపై చర్యలు తీసుకోవాలని డిమాండ్
- సభ్యులు చేసిన ఆరోపణలు నిజమేనని మంత్రి సత్యకుమార్ యాదవ్ సమాధానమిచ్చారు

అమరావతి: ‘108’ మాటున అరబిందో సంస్థ భారీ అక్రమాలకు పాల్పడిందని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అసెంబ్లీలో ఆధారాలు బయటపెట్టారు.

## కూటమి కంటిన్యూ... పవన్ సంగతేంటి ?

కూటమి 2024లో ఉన్నట్లుగానే అవే పొత్తులు అవే సీట్లతో ముందుకు వెళ్తుందా అన్నదే పెద్ద ప్రశ్న

ఇటీవల పిఠాపురం నియోజకవర్గంలో జరిగిన సభలో మాట్లాడుతూ కూటమిని విచ్ఛిన్నం ఎవరూ చేయలేరని స్ట్రాంగ్ స్టేట్మెంట్

బీజేపీ కూడా తమకు 2024లో పది సీట్లు ఇస్తే ఎనిమిది గెలిచామని కాబట్టి ఈసారి తన కోటా కూడా పెంచాలని కోరుతుంది

అవి రాష్ట్ర స్థాయి నుంచి గ్రౌండ్ లెవెల్ వరకూ చాలానే మార్పులు



అమరావతి:ఏపీ లో టీడీపీ కూటమి కంటిన్యూ కావాలని చంద్రబాబు ప్రగాఢంగా కోరుకుంటున్నారు. అదే టైం లో ఈ కూటమిలో ఎలాంటి పొరపొచ్చాలు లేవు అని చెబుతున్నారు. అంతా కలసి వచ్చే ఎన్నికలను ఎదుర్కొంటామని చెబుతున్నారు. అయితే 2024 పొలిటికల్ సినారియో వేరు 2029 పొలిటికల్ సీన్ వేరు అని అంటున్నారు. పవన్ కళ్యాణ్ 2024 ఎన్నికలకు ముందు మిగతా..2లో

## రేవంత్ రెడ్డి అప్పుల కోసం ఏకంగా టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేశారు: కిషన్ రెడ్డి



కేసీఆర్ రూ.7 లక్షల కోట్ల అప్పులు చేశారని విమర్శ

బీఆర్ఎస్ దారిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తోందని ఆగ్రహం

కేసీఆర్, రేవంత్ రెడ్డి నైతిక విలువలు వదిలేశారని వ్యాఖ్య

హైదరాబాద్ : బీ ఆర్ఎస్ హయాంలో కేసీఆర్ రూ.7 లక్షల కోట్ల అప్పులు చేస్తే... రేవంత్ రెడ్డి అప్పుల కోసం ఏకంగా ఒక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేశారని

## బిలియనీర్లు, పేదలకు మధ్య పోరే ఈ ఎన్నికలు: రాహుల్

2లో



- భూమి అంతా తమ చేతుల్లోకి వెళ్లాలని ఆ బిలియనీర్లు కోరుకుంటున్నారు
- తెలంగాణ, కర్ణాటకలో మాదిరి మహారాష్ట్రలో కూడా కులగణన పూర్తి చేస్తాం
- “పారిశ్రామికవేత్తల ప్రయోజనాల కోసమే మోదీ సర్కార్ పని చేస్తోంది
- మహారాష్ట్రలో ఎంవీఏ కూటమి అధికారంలోకి వచ్చాక అక్కడి ప్రజలకు భూములను తిరిగి అప్పగిస్తుంది

# మణిపూర్ లో మళ్లీ మంటలు.. జిరిబామ్ లో దమనకాండే కారణమా?

న్యూఢిల్లీ : ఈశాన్య రాష్ట్రం మణిపూర్ మరోసారి రగులుతోంది. కుకీలు, మైతేయీ తెగల మధ్య జరుగుతున్న గొడవల్లో ఈ నెల 7 నుంచి నేటి వరకు 19 మంది చనిపోయారు. భద్రతా బలగాల పహారాలో కొంతకాలం దాడులు ఆగినా.. తాజాగా మరోసారి హింస చెలరేగింది. రెండు తెగలకు చెందిన ప్రజలు పరస్పరం ఆరోపణలు చేసుకుంటూ దమనకాండను కొనసాగిస్తున్నారు. ఈ నెల 7న హమర్ ట్రైబ్ కు చెందిన ఓ 31 ఏళ్ల మహిళను దుండగులు దారుణంగా అత్యాచారం చేసి చంపేశారు. ఆపై మృతదేహాన్ని లోపల ఉంచి ఇంటికి నిప్పంటించారు. చనిపోయిన మహిళ కుకీ తెగకు చెందిన టీచర్, ముగ్గురు పిల్లల తల్లి.. ఈ దారుణానికి పాల్పడింది మైతేయీ మిలిటెంట్లేనని కుకీలు ఆరోపిస్తున్నారు. ఈ దారుణం తర్వాత మైతేయీ యువకుడు ఒకరు హత్యకు గురయ్యాడు. ఆపై మరో కుకీ యువకుడిని గుర్తుతెలియని వ్యక్తులు చంపేసి నదిలో పడేశారు. ఈ క్రమంలోనే సీఆర్పీఎఫ్ బలగాల దాడిలో పది మంది కుకీ తెగకు చెందిన యువకులు చనిపోయారు. వారంతా మిలిటెంట్లేనని మైతేయీలు ఆరోపిస్తుండగా.. గ్రామ రక్షక దళమని కుకీలు చెబుతున్నారు. ఈ ఘోరం జరిగిన రోజే జిరిబామ్ గ్రామానికి చెందిన ఓ కుటుంబంలో ఆరుగురు అదృశ్యమయ్యారు. ఇందులో ముగ్గురు మహిళలతో పాటు రెండేళ్ల వయసున్న ఓ చిన్నారి కూడా ఉన్నారు. కనిపించకుండా పోయిన ఈ ఆరుగురిలో ముగ్గురి మృతదేహాలను అడవిలో గుర్తించడంతో జిరిబామ్ లో మరోసారి ఉద్రిక్తత నెలకొంది. ఆ తర్వాత రోజుకో మృతదేహం చొప్పున స్థానిక నదిలో కొట్టుకు వచ్చాయి. ఇది చూసి మైతేయీలు ఆగ్రహంతో రగిలిపోయారు. మణిపూర్ సీఎం బీరేన్ సింగ్ పూర్వీకుల నివాసంతో పాటు ఎమ్మెల్యేలు, మంత్రుల నివాసాలపై దాడులు చేశారు. ఇళ్లల్లోని ఫర్నీచర్ ను బయటకు తెచ్చి నిప్పంటించారు. సీఎం బీరేన్ సింగ్ అల్లుడి ఇంటిపైనా నిరసనకారులు దాడులు చేశారు. ఆదివారం మైతేయీ సంఘాల నేతలు సమావేశమై రాష్ట్రంలో శాంతిని నెలకొల్పేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలంటూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 24 గంటల్లో ఇందుకు అవసరమైన చర్యలు చేపట్టాలంటూ రాష్ట్ర ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేశారు.

# ఢిల్లీ ఎయిర్‌పోర్టులో దట్టమైన పొగమంచు.. ఏడు విమానాలు రద్దు

మొదటి పేజి తరువాయి

సోమవారం ఉదయం 8.30 గంటల వరకు దాదాపు 160విమానాలు ఆలస్యంగా నడిచాయి. ఫ్లైట్-ట్రాకింగ్ వెబ్‌సైట్ తెలిపిన వివరాల ప్రకారం విమానాలు బయలుదేరే సమయంలో సగటున 22 నిమిషాల ఆలస్యం జరిగింది. ఢిల్లీలో పొగమంచు కారణంగా దృశ్యమానత తక్కువగా ఉండటంతో ఐదు విమానాలను (జైపూర్-04, డెహ్రాడూన్-01) దారి మళ్లించారు. ప్రస్తుతం అన్ని విమాన కార్యకలాపాలు సాధారణంగానే ఉన్నాయని విమానాశ్రయ అధికారులు పేర్కొన్నారు. ఎకనామిక్ టైమ్స్ వార్తల ప్రకారం దట్టమైన పొగమంచు కారణంగా దృశ్యమానత తగ్గినందున సోమవారం ఉదయం ఢిల్లీ విమానాశ్రయంలో ఏడు విమానాలను రద్దు చేశారు. ఇండిగో ఎయిర్‌లైన్స్ విమానాల రాకపోకలపై ఒక ప్రకటన విడుదల చేసింది. 'ప్రస్తుతం ఢిల్లీలో ఏర్పడిన పొగమంచు విజిబులిటీని ప్రభావితం చేస్తోంది. ఫలితంగా విమాన షెడ్యూళ్లలో జాప్యం జరగవచ్చు. ప్రయాణికులు తమ ప్రయాణాన్ని ప్రారంభించే ముందు విమాన రాకపోకల స్థితిని ఒకసారి చెక్ చేసుకోవాలి' అని తెలియజేసింది. స్పైస్‌జెట్ కూడా ఇదే విధమైన సూచన చేసింది. ఢిల్లీలో ప్రస్తుతం గాలి అత్యంత ప్రమాదకర స్థాయిలో ఉంది. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (ఏక్యూఐ) 481కి చేరింది. కాలుష్యం కారణంగా ఏర్పడిన అధ్వాన్న పరిస్థితుల దృష్ట్యా నేటి (సోమవారం) నుంచి ఢిల్లీలో గ్రాప్-4 నిబంధనలను అమలు చేశారు.

# రాజు నివాసానికే కన్నం పెట్టిన దొంగలు... యూకే రాజభవనంలో చోరీ

న్యూఢిల్లీ : బ్రిటన్ రాజు కింగ్ ఛార్లెస్ నివాసంలో దొంగలు పడ్డారు. ఓ ట్రక్కు, మరో క్వాడ్ బైకు (నాలుగు చక్రాల బైకు)ను ఎత్తుకెళ్లారు. కట్టుదిట్టమైన భద్రత ఉండే ప్యాలెస్ లో చోరీ జరగడం కలకలం రేపింది. భద్రతా వైఫల్యంపై అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అక్టోబర్ లో జరిగిన ఈ చోరీకి సంబంధించిన వివరాలు తాజాగా బయటకు వచ్చాయి. అధికార వర్గాల సమాచారం ప్రకారం... ప్రిన్స్ ఛార్లెస్ దంపతులు వారంలో రెండురోజులు విండ్సర్ ప్యాలెస్ లో గడుపుతుంటారు. ఈ భవనానికి జస్ట్ 5 నిమిషాల నడక దూరంలో యువరాజు ప్రిన్స్ విలియమ్ దంపతుల నివాసం అడిలైడ్ కాటేజీ ఉంది. ఈ క్రమంలోనే అక్టోబర్ 13న విండ్సర్ క్యాజిల్ లో దొంగతనం జరిగింది. అర్ధరాత్రి ప్రాంతంలో ఇద్దరు దొంగలు ఫెన్సింగ్ దూకి విండ్సర్ క్యాజిల్ ఎస్టేట్ లోకి ప్రవేశించారు. నేరుగా సెక్యూరిటీ జోన్ లోని ఓ ఫామ్ వద్దకు వెళ్లి అక్కడున్న ట్రక్కును, బైక్ ను ఎత్తుకెళ్లారు. ట్రక్కుతో గేటును ఢీ కొట్టి పారిపోయారు. ఆ సమయంలో రాజ దంపతులు క్యాజిల్ లో లేరని తెలుస్తోంది. అయినప్పటికీ తరచూ రాజదంపతులు వచ్చిపోయే భవనం కావడంతో కట్టుదిట్టమైన భద్రత ఉంటుంది. రాత్రి పగలు తేడా లేకుండా సిబ్బంది పహారా కాస్తుంటారు. ఎస్టేట్ లో సెక్యూరిటీ అలారం కూడా ఉంటుంది. అనుమానాస్పద కదలికలు కనిపిస్తే అలారం మోగుతుంది. ఇంత భద్రత ఉన్నప్పటికీ దొంగతనం జరగడంపై అధికారుల్లో ఆశ్చర్యం వ్యక్తమవుతోంది. దొంగలు ట్రక్కును తీసుకెళుతుంటే అలారం ఎందుకు మోగలేదు... దొంగలు ఫెన్సింగ్ దూకినా సెక్యూరిటీ సిబ్బంది ఎందుకు గుర్తించలేకపోయారనేది ప్రశ్నార్థకంగా మారింది. దీనిపై భద్రతా సిబ్బంది విచారణ జరుపుతున్నట్లు సమాచారం.

# శాసనమండలి నుంచి వైసీపీ వాకౌట్.. మంత్రి అనిత సెటైర్లు

అమరావతి : ఏపీ శాసనమండలి నుంచి వైసీపీ సభ్యులు వాకౌట్ చేశారు. రాష్ట్రంలో మహిళలపై జరిగిన అత్యాచారాలు, హత్యలపై హోంమంత్రి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వ హయాంతో పోలిస్తే ప్రస్తుత పరిస్థితి చాలా మెరుగ్గా ఉందని ఆమె అన్నారు. వైసీపీ ప్రభుత్వం ఉన్న సమయంలో బాధితులను పరామర్శించేందుకు వెళ్లిన తమపై కూడా కేసులు పెట్టారని మండిపడ్డారు. జగన్ ప్రభుత్వంలో మహిళలపై లెక్కలేనన్ని దారుణాలు జరిగాయని చెప్పారు. దిశ చట్టం గురించి గొప్పగా చెప్పుకున్నారని... అసలు దిశ చట్టం ఉందా? అని ప్రశ్నించారు. ఉన్న నిర్భయ చట్టాన్ని వదిలేసి... లేని దిశ చట్టాన్ని తీసుకొచ్చారని ఎద్దేవా చేశారు. దిశ చట్టం సరిగా పని చేసి ఉంటే మహిళలపై దారుణాలు ఎందుకు జరిగేవని ప్రశ్నించారు. ఈ క్రమంలో వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణకు, అనితకు మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో, సభ నుంచి వైసీపీ సభ్యులు వాకౌట్ చేశారు. ఈ నేపథ్యంలో అనిత మాట్లాడుతూ... వైసీపీ హయాంలో జరిగిన దారుణాలపై తాను మాట్లాడుతుంటే, వాటికి సమాధానం ఇచ్చే దమ్ము, ధైర్యం లేక సభ నుంచి పారిపోయారని అనిత సెటైర్లు వేశారు. అయితే, గౌరవ మంత్రి స్థానంలో ఉండి దమ్ము, ధైర్యం అనే పదాలు వాడటం సరికాదని మండలి ఛైర్మన్ వ్యాఖ్యానించడంతో... ఆమె క్షమాపణ చెప్పారు.

# 'దమ్ముంటే కేంద్ర కమిటీని పంపు'.. మోడీకి సీఎం రేవంత్ రెడ్డి సవాల్

మొదటి పేజి తరువాయి




రాష్ట్రంలో రైతు రుణమాఫీపై దమ్ముంటే కేంద్ర ప్రభుత్వం తరపున ఓ కమిటీ వేసి తెలంగాణకు పంపించాలని ప్రధాని నరేంద్ర మోడీ, బీజేపీ పెద్దలకు సవాల్ విసిరారు. రాష్ట్రానికి వచ్చేందుకు మీ దగ్గర డబ్బులు లేకపోతే చెప్పాలని.. నేనే ప్రత్యేక విమానం ఏర్పాటు చేస్తానని చాలెంజ్ చేశారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ఉన్న సీఎం రేవంత్.. ఇవాళ పుణేలో మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో మేం రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి చేసి చూపించామన్నారు. 25 రోజుల్లో రూ.18 వేల కోట్లతో 23 లక్షల మంది రైతులకు రుణవిముక్తి కల్పించామన్నారు. కేంద్ర కమిటీ రాష్ట్రానికి వస్తే దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇస్తామన్నారు. రాహుల్ గాంధీ, ఖర్గే నేతృత్వంలో రైతులకు ఇచ్చిన అతి పెద్ద గ్యారెంటీ రుణమాఫీని అమలు చేశామన్నారు. బీజేపీ ప్రభుత్వం రైతులు, పేదలు, నిరుద్యోగుల కోసం ఏమి చేయలేదని, ఇన్ని వైఫల్యాలు వారి వైపు ఉన్నప్పటికీ ప్రధాని మోడీ మా గ్యారెంటీల గురించి మాట్లాడుతున్నారని విమర్శించారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు, మహిళలకు ఫ్రీ బస్సు ప్రయాణం కల్పిస్తున్నామన్నారు. సన్న రకం వరిపై ఎంఎస్పీ మీద రూ.500 బోనస్‌ను రైతులకు ఇస్తున్నామన్నారు.

11 ఏళ్లలో మోడీకి సక్సెస్ స్టోరీనే లేదు

కాంగ్రెస్ గ్యారెంటీ అంటే భారతీయ ఝూటా పార్టీ గ్యారెంటీ, మోడీ గ్యారెంటీ కాదని సీఎం రేవంత్ విమర్శించారు. రాజకీయాల్లో నష్టం వచ్చినా వెనకడుగు వేసే ప్రసక్తే లేదని, ఆరు నూరైనా హామీలన్నీ అమలు చేసి తీరుతామన్నారు. ప్రధాని మోడీకి ఈ 11 ఏళ్లలో ఎలాంటి సక్సెస్ స్టోరీ లేదని, మహారాష్ట్రలో కోవర్ట్ అపరేషన్ పాలిటిక్స్ నడిపారని ధ్వజమెత్తారు. మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్, అశోక్ చౌహాన్ వారి పార్టీలకు వెన్నుపోటు పొడిచి మోడీకి గులాములుగా మారి ముంబయిని లూటీ చేస్తున్నారని ఆరోపించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం వేళ పీఎం మోడీ విదేశీ పర్యటనకు వెళ్లడం ఈ ఎన్నికల్లో బీజేపీ ఓటమిని అంగీకరించిందని విమర్శించారు.

# వైసీపీ బిగ్ డెసిషన్ ని కూటమి తిరగతోడాల్సిందేనా ?

మొదటి పేజి తరువాయి




తెలుగుదేశం ప్రభుత్వం ఈ విషయంలో తొందర పడలేదు. పైగా విభజనతో అనేక కష్టాలతో కునారిల్లిన ఏపీలో కొత్త జిల్లాలు పెను సవాళ్ళుగా మారుతాయని భావించింది అని అంటారు. / అయితే 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం మాత్రం కొత్త జిల్లాల మీద మొగ్గ చూపించింది ఏకంగా 13 జిల్లాను 26గా మార్చింది. ఇది మంచిదే అనుకున్నా అందులో కొంత శాస్త్రీయత లోపించింది అని అంతా నాడే విమర్శలు చేశారు. వైసీపీ ప్రజా ప్రతినిధులు కూడా తమ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తప్పు పట్టిన సందర్భాలు ఉన్నాయి. అది అన్నమయ్య జిల్లా కేంద్రం విషయంలోనూ కనిపించింది. అలాగే ఇతర జిల్లాలలోనూ మార్పుచేర్పులు చేయమని నాడే డిమాండ్లు వచ్చాయి. అయితే ఒకసారి ఈ డిమాండ్లు కనుక ఓకే చేస్తే మళ్లీ అదంతా కలసి పెద్ద ఇష్యూ అవుతుందని భావించిన వైసీపీ ప్రభుత్వం ఏమీ చేయకుండా అలాగే ఉంచేసింది. ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న టీడీపీ మాత్రం కొత్త జిల్లాల విషయంలో ఏర్పడిన ఇబ్బందులను తమ పార్టీ అధికారంలోకి వస్తే చక్కదిద్దుతామని అందరికీ మేలు చేసేలా చూస్తామని చెప్పింది. ఇవన్నీ పక్కన పెడితే విశాఖ జిల్లాలో గ్రామీణ ప్రాంతం లేదు, అలాగే కొన్ని జిల్లాలకు జిల్లా కేంద్రాలు దూరంగా ఉన్నాయి. మరి కొన్ని జిల్లాలలో ఇబ్బందులు పలు రకాలుగా ఉన్నాయి. వారు ఉన్నది ఒక చోట అయితే విసిరేసినట్లుగా వేరే జిల్లాలో కలిపారు అని అంటున్నారు. దాంతో దీని మీద టీడీపీకి చెందిన మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు తన మండపేట నియోజకవర్గాన్ని తూర్పు గోదావరి జిల్లాలోనే కలిపేయాలని అసెంబ్లీలో డిమాండ్ పెట్టారు. మండపేటను కోనసీమ జిల్లాలో కలిపారు అని ఆయన చెప్పారు. రాజమండ్రికి చేరువగా ఉన్న తమ జిల్లాను తూర్పు గోదావరిలో కలపడమే మేలు అని ఆయన అంటున్నారు. ఇక చూస్తే పెద్దదైన తూర్పు గోదావరి జిల్లా అతి పెద్ద జిల్లాగా ఉంది. దానిని కొత్త జిల్లాల పేరుతో నాలుగు భాగాలుగా చేశారు. తూర్పుగోదావరి జిల్లా, కోనసీమ జిల్లా, అల్లూరు జిల్లా, కాకినాడ జిల్లాలుగా చేశారు. అయితే ఈ విభజన వల్ల ఇబ్బందులు ఉన్నాయని అంటున్నారు. దాంతో మరోసారి జిల్లాల పునర్ విభజన విషయం పరిశీలించాలని అంతా కోరుతున్నారు. అదే విధంగా హిదూపురాన్ని జిల్లా కేంద్రంగా చేయమని స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రభుత్వాన్ని కోరుతున్నారు. అలాగే ఇతర ప్రాంతాల నుంచి కూడా డిమాండ్లు ఉన్నాయి. మరి కూటమి ప్రభుత్వం ఈ విషయంలో ఏమి చేస్తుంది అన్నది చూడాల్సి ఉంది. అయితే చాలా మటుకు కొత్త జిల్లాల సమస్యలను పరిష్కరించే దిశగా కూటమి ఆలోచన చేస్తుంది అని అంటున్నారు. కొత్త జిల్లాలు 26గా ఉన్నా జిల్లా పరిషత్తులు మాత్రం ఇంకా విభజించబడలేదు. అవి పదమూడుగానే ఉన్నాయి. వాటికి 2026లో ఎన్నికలు పెడితే అపుడు కొత్త జిల్లాల పేరిట పెడతారని అంటున్నారు. అయితే కొత్త జిల్లాలలో మార్పు చేర్పులను కూటమి ప్రభుత్వం చేస్తుందా అన్నది చూడాల్సి ఉంది. చేస్తే కనుక ఏ అంశాలను గమనంలోకి తీసుకుంటుంది అన్నది కూడా చూడాలి. పాతిక లోక్ సభ సీట్లను ప్రాతిపదికగా తీసుకుని వైసీపీ కొత్త జిల్లాలను ఏర్పాటు చేసింది. అయితే టీడీపీ కూటమి ఈ విషయంలో కనుక డెసిషన్ తీసుకుంటే అది ఒక కీలక నిర్ణయంగానే ఉంటుంది అని అంటున్నారు. మరి వైసీపీ నిర్ణయాన్ని తిరగతోడేందుకు కూటమి సిద్ధంగా ఉందా అంటే చూడాల్సి ఉంది అని అంటున్నారు.

# తెలంగాణ కల నెరవేరుస్తున్న రేవంత్

మొదటి పేజి తరువాయి

వివరాలు రాసుకొని... వాటిని పూర్తి చేయడమే తన ఉద్దేశం అన్నట్లుగా వ్యూహాత్మక అడుగులు వేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ ఈ క్రమంలో తాజాగా కీలక ముందడుగు వేశారు. తెలంగాణ రాష్ట్రంలో రెండో అతిపెద్ద నగరంగా పేరొంది, అభివృద్ధిలో వ్యూహాత్మకంగా ఎదుగుతున్న వరంగల్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున కీలక నిర్ణయం తీసుకున్నారు. %-%వరంగల్ ఎయిర్‌పోర్ట్ కల%-% నెరవేర్చేందుకు కీలక అడుగు పడేలా చేశారు. హైదరాబాద్‌కు ధీటుగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. ఇందులో భాగంగా, సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న వరంగల్ జిల్లా కేంద్రంలోని మామునూర్ ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున కీలక ఆదేశాలు ఇచ్చారు. వరంగల్ లో ఇప్పటికే విమానాశ్రయం ఉన్నప్పటికీ రెండు కారణాల వల్ల అది వాణిజ్య కార్యకలాపాలు అమలు వేదికగా కాలేదు. ఒకటి జీఎంఆర్ సంస్థ. రెండోది స్థానికంగా భూమి లభ్యత. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నిర్మించే సమయంలో, 150 కిలోమీటర్ల పరిధిలో మరో ఎయిర్‌పోర్ట్ నిర్మించవద్దని జీఎమ్మార్ సంస్థ ఒప్పందం కుదుర్చుకుంది. ఇందువల్ల వరంగల్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం ముందుకు సాగలేదు. అయితే, వరంగల్ జిల్లా మామునూర్ ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి అడ్డంకిగా ఉన్న ఈ నిబంధనను జీఎంఆర్ వెనక్కు తీసుకునేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేసింది. ఇక ఎయిర్ పోర్ట్ విస్తరణకు అవసరమైన భూ సేకరణ. ఇప్పటికే ఎయిర్ పోర్ట్ పరిధిలో 696 ఎకరాల భూమిని గుర్తించారు. అయితే, ఇందుకు భూ సేకరణ సమస్య ఎదురైంది. మొత్తం 696 ఎకరాల భూమిలో 253 ఎకరాల భూమిని సేకరించాల్సి ఉంది. దీంతో ఎయిర్ పోర్ట్ విస్తరణకు అవసరమైన 253 ఎకరాల భూసేకరణకు రూ. 205 కోట్లను విడుదల చేస్తూ ప్రభుత్వం జీవో ఇచ్చింది. దీంతో భూసేకరణ వేగంగా ముందుకు సాగనుంది. కాగా, 253 ఎకరాల భూమిలో కొంత రన్ వే విస్తరణ, టెర్మినల్ బిల్డింగ్, ఏటీసీ (ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్), నెవిగేషనల్ ఇన్ స్ట్రుమెంట్ ఇన్ స్టలేషన్ విభాగాల కోసం నిర్మాణాల కోసం వినియోగిస్తారు. అంతేకాకుండా, ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి సంబంధించి డిజైన్లతో కూడిన డీపీఆర్ ను సిద్ధం చేయాలని ఎయిర్ పోర్ట్ అథారిటీకి ఆర్ అండ్ బీ శాఖ లేఖ రాసింది. ఈ నెల 19న సీఎం రేవంత్ రెడ్డి వరంగల్‌లో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఎయిర్ పోర్టు నిర్మాణ పనులను ప్రారంభించనున్నట్లుగా సమాచారం. వరంగల్ భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా వరంగల్ విమానాశ్రయాన్ని అందుబాటులోకి తీసుకురావడంతో పాటుగా తెలంగాణ ప్రజల సుదీర్ఘ కాంక్ష అయిన రెండో విమానాశ్రయానికి సైతం ఓకే చేస్తుండటం రేవంత్ రెడ్డికి తప్పకుండా మైలేజీగా మారే అంశమని పేర్కొంటున్నారు.

# తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రకటన.. ఎలక్ట్రిక్ వాహనదారులకు బంపరాఫర్

హైదరాబాద్ : ఎలక్ట్రిక్ వాహనదారులకు తెలంగాణ ప్రభుత్వం అదిరిపోయే గుడ్‌న్యూస్ చెప్పింది. 2026 చివరి దాకా అన్ని రకాల ఎలక్ట్రిక్ వాహనాలపై రోడ్ ట్యాక్స్‌ను మినహాయిస్తున్నట్లు ప్రకటించింది. రాష్ట్రంలో కొనుగోలు చేసే అన్ని ఎలక్ట్రిక్ వాహనాలపై రిజిస్ట్రేషన్ ఫీజు 100 శాతం మినహాయింపు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి సర్కారు నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వం కీలకమైన విధానపరమైన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో కాలుష్య నియంత్రణే లక్ష్యంగా ఈ కీలక ప్రకటన చేసింది. ఈ మేరకు గతంలో ఉన్న పరిమితులను రద్దు చేసి మరో రెండేళ్ల వరకు ట్యాక్స్‌లను రద్దు చేస్తూ జీవోను కూడా జారీ చేసింది. దీంతో ఎలక్ట్రిక్ ద్విచక్రవాహనాలు, కార్లు, ట్యాక్సీలు, క్యాబ్‌లు, ఆటోరిక్షాలు, తేలికపాటి రవాణా వాహనాలు, బస్సుల కొనుగోలు చేసినవారికి భారీ ఉపశమనం లభిస్తుంది. రాష్ట్రంలో కొనుగోలు చేసిన ఎలక్ట్రిక్ ట్రాక్టర్లకు కూడా ఈ ఆఫర్ వర్తిస్తుంది. సోమవారం నుంచి రాష్ట్రంలో నూతన ఈవీ పాలసీని అమలు చేయడంపై తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదివారం మీడియాతో మాట్లాడారు. ఢిల్లీ తరహాలో హైదరాబాద్‌లో కాలుష్యాన్ని నివారించేందుకు ఈ విధానాన్ని తీసుకొచ్చామని చెప్పారు. సోమవారం నుంచి ఎలక్ట్రిక్ వాహనాల నూతన విధానం అమల్లోకి వస్తుందని వెల్లడించారు. అన్ని రకాల ఎలక్ట్రిక్ వాహనాలపై 100 శాతం పన్ను మినహాయింపులు ఉంటాయని వివరించారు. ఇక డిసెంబర్ 31, 2026 వరకు తెలంగాణలో కొనుగోలు చేసి రిజిస్టర్ చేసిన ఎలక్ట్రిక్ బస్సులపై లైఫ్ టైమ్ రోడ్డు పన్ను, రిజిస్ట్రేషన్ ఫీజుల నుంచి ఉపశమనం ఇవ్వనున్నట్లు పొన్నం ప్రభాకర్ వివరించారు. అయితే ఈ బస్సులను తప్పనిసరిగా నడపాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. టీజీఆర్టీసీ బస్సులతో పాటు తమ సొంత ఉద్యోగుల రవాణా కోసం కంపెనీలు కొనుగోలు చేసే ఎలక్ట్రిక్ బస్సులకు కూడా ఈ మినహాయింపు వర్తిస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. అయితే ప్రైవేటు కంపెనీలు వాణిజ్య అవసరాల కోసం ఎలక్ట్రిక్ బస్సులను ఉపయోగిస్తే ప్రయోజనాలు దక్కవని క్లారిటీ ఇచ్చారు. అలాగే కాలుష్య స్థాయిలను నియంత్రించేందుకు హైదరాబాద్‌లో ప్రస్తుతం ఉన్న మూడు వేల బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో రూ.10 లక్షల లోపు ధరతో కారు కొనుగోలు చేసినవారికి రూ.1.40 లక్షల నుంచి రూ.1.90 లక్షల దాకా ట్యాక్స్ మిగులుతుంది. ఇక బైక్‌లు, కార్లకు రిజిస్ట్రేషన్ ఫీజు రూపంలో రూ.1500-రూ.2,000 వరకు మిగులుతుంది. కాగా ఎలక్ట్రిక్ వాహనాలతో శబ్ద, వాయు కాలుష్యాలు తగ్గుతాయి.ం

# అరబిందో సంస్థపై చర్యలు తీసుకోండి: సోమిరెడ్డి

మొదటి పేజి తరువాయి

వైకాపా ప్రభుత్వ హయాంలో వైద్యసేవలు అందాల్సిన 18 లక్షల మందికి అంబులెన్స్‌లు అత్యవసర సేవలు అందించలేకపోయాయని మండిపడ్డారు. మొత్తం 34 లక్షల మంది బాధితులకు గానూ 17.8 లక్షల మందికి గోల్డెన్ అవర్ సమయంలో చేరలేకపోయాయని ఆడిట్ జనరల్ తప్పుబట్టిందన్నారు. 61 శాతం అంబులెన్స్‌లో సెలైన్ల కొరత, ఫస్ట్ ఎయిడ్ కిట్ల కొరత ఉన్నట్లు కాగ్ నిర్ధరించిదని గుర్తు చేశారు. విజయసాయి రెడ్డి అల్లుడికి చెందిన అరబిందోపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అరబిందో సంస్థ 430 అంబులెన్స్‌లు నడిపినప్పటికీ.. 720 అన్నట్లు చూపించారని నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం హయాంలో అంబులెన్స్‌లకు చట్టాలు వర్తించవా? అని ప్రశ్నించారు. ప్రజల ప్రాణాలతో ఆడుకున్న సంస్థపై గట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సభ్యులు చేసిన ఆరోపణలు నిజమేనని మంత్రి సత్యకుమార్ యాదవ్ సమాధానమిచ్చారు. ఇప్పటివరకు అరబిందోకు రూ.600 కోట్ల చెల్లింపులు జరిగాయని, మరో రూ.800కోట్ల పైచిలుకు చెల్లింపులు చేయాల్సి ఉందని వెల్లడించారు. అంబులెన్స్‌ల విషయంలో నిర్లక్ష్యంతోపాటు దోపిడీ జరిగిందని స్పీకర్ అయ్యన్న పాత్రుడు పేర్కొన్నారు. ఏం చర్యలు తీసుకుంటున్నారో సభకు, ప్రజలకు తెలియాలన్నారు.ం

# బిలియనీర్లు, పేదలకు మధ్య పోరే ఈ ఎన్నికలు: రాహుల్

ముంబై: మహారాష్ట్ర ఎన్నికలు ఇద్దరు బిలియనీర్లు, పేదల మధ్య పోరుగా పేర్కొన్నారు కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ముంబైలోని భూమి అంతా తమ చేతుల్లోకి వెళ్లాలని ఆ బిలియనీర్లు కోరుకుంటున్నారని అంబానీ, అదానీలను పరోక్షంగా ఉద్దేశిస్తూ విమర్శించారు. ఈ మేరకు ముంబైలో సోమవారం రాహుల్ మాట్లాడుతూ.. ఫాక్స్‌కాన్, ఎయిర్‌బస్ సహా రూ.7 లక్షల కోట్ల ప్రాజెక్టులను మహారాష్ట్ర నుంచి గుజరాత్‌కు తరలించారని మండిపడ్డారు. దీని వల్ల మహారాష్ట్రలో యువత ఉద్యోగాలు కోల్పోయారని ఆయన అన్నారు. 'మహారాష్ట్ర రైతులు, పేదలు, నిరుద్యోగులు, యువతకు సహాయం అవసరం. మహా వికాస్ అఘాడి ప్రభుత్వం మహారాష్ట్ర ప్రజల ప్రయోజనాలను పరిరక్షిస్తుంది. మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి మహిళ బ్యాంకు ఖాతాలో ఉచితంగా రూ.3000 జమ చేస్తాం, మహిళలకు, రైతులకు బస్సు ప్రయాణం, రూ.3 లక్షల వరకు రుణమాఫీ చేస్తాం. సోయాబీన్‌కు క్వింటాల్‌కు రూ.7వేలు మద్దతు ధర ఇస్తాం. తెలంగాణ, కర్ణాటకలో మాదిరి మహారాష్ట్రలో కూడా కులగణన పూర్తి చేస్తాం. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని తొలగించి, దేశంలో కుల గణన నిర్వహిస్తాం' అని తెలిపారు. ఇక ఇటీవల ఏర్పాటు చేసిన ర్యాలీలో పాల్గొన్న ప్రధాని మోదీ.. 'ఏక్ హై తో సేఫ్ హై' (ఐక్యంగా ఉంటేనే మనమంతా సురక్షితంగా ఉంటాం) అని ప్రజలకు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. దీనిపై రాహుల్ గాంధీ స్పందిస్తూ.. "పారిశ్రామికవేత్తల ప్రయోజనాల కోసమే మోదీ సర్కార్ పని చేస్తోంది. పేదల గురించి వారికి ఎలాంటి ఆలోచన లేదు. ధారావిలోని నివాసితుల ప్రయోజనాలను విస్మరించారు. మహారాష్ట్రలో ఎంవీఏ కూటమి అధికారంలోకి వచ్చాక అక్కడి ప్రజలకు భూములను తిరిగి అప్పగిస్తుంది" అని రాహుల్ భరోసానిచ్చారు.

# రేవంత్ రెడ్డి అప్పుల కోసం ఏకంగా టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేశారు: కిషన్ రెడ్డి

మొదటి పేజి తరువాయి




బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి మండిపడ్డారు. బీఆర్ఎస్ దారిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తోందని విమర్శించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ... బీఆర్ఎస్ హయాంలో ఎలాగైతే అవినీతి జరిగిందో, ఇప్పుడు అదే కనిపిస్తోందని, అప్పుడు ఎలాగైతే గాలిమాటలు చెప్పారో ఇప్పుడూ అలాగే చెబుతున్నారన్నారు. వీటితో ప్రజలు విసిగిపోతున్నారని తెలిపారు. కేసీఆర్, రేవంత్ రెడ్డి రాజకీయాల్లో నైతిక విలువలు వదిలేశారన్నారు. రాష్ట్రాన్ని పూర్తిగా భ్రష్టు పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన ఏ హామీని అమలు చేయడం లేదన్నారు. రేవంత్ రెడ్డి వ్యక్తిగత విమర్శలకు దిగడం దారుణమని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తమ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునే ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. బీజేపీ నిర్మాణాత్మక రాజకీయాలే చేస్తోందన్నారు. తెలంగాణలో పని చేసేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ మూడు రాష్ట్రాల్లో అధికారంలో ఉండి భ్రష్టు పట్టించిందన్నారు.

# కూటమి కంటిన్యూ... పవన్ సంగతేంటి ?

మొదటి పేజి తరువాయి

తన పార్టీ సమావేశాలలో అప్పట్లో చెప్పిన మాటలు గుర్తు చేసుకుంటే జనసేన ఒక ఎన్నికల్లో ఎన్నో కొన్ని సీట్లు గెలిచి చూపిస్తే వచ్చే ఎన్నికల్లో డిమాండ్ చేయడానికి వీలుంటుంది అని అన్నారు. అలా కాకుండా ముందే సీట్లు ఎక్కువ తీసుకోవడం భావ్యం కాదని తన పార్టీ వారితో మాట్లాడుతూ చెప్పారు. ఈ లెక్కన చూస్తే జనసేన బలం ఏంటి అన్నది 2024 ఎన్నికలు నిరూపించాయి. పవన్ కళ్యాణ్ జనసేన పార్టీకి 21 సీట్లు ఇస్తే నూటికి నూరు శాతం విజయం సాధించి చూపించారు. అంతే కాదు గతంలో ఎన్నడూ లేని విధంగా టీడీపీ అభ్యర్ధులకు భారీ ఎత్తున మెజారిటీలు రావడానికి జనసేన ఫుల్ సపోర్టు కారణం అన్న విశ్లేషణలు కూడా ఉన్నాయి. ఈ నేపథ్యం నుంచి చూసినపుడు 2029 ఎన్నికల్లో ఇదే కూటమితో కలసి వెళ్ళాలని పవన్ కూడా కోరుకుంటున్నారు. ఆయన ఇటీవల పిఠాపురం నియోజకవర్గంలో జరిగిన సభలో మాట్లాడుతూ కూటమిని విచ్ఛిన్నం ఎవరూ చేయలేరని స్ట్రాంగ్ స్టేట్మెంట్ ఇచ్చారు. దానిని బట్టి చూస్తే ఆయన కూడా వచ్చే ఎన్నికల్లో విడిగా పోటీ చేయడానికి సుముఖంగా ఉండరని అర్ధం అవుతోంది. మరి అలా చూస్తే కనుక కూటమితోనే 2029 లో బీజేపీ కూడా కలసి రావడం ఖాయమని అంటున్నారు. ఇవన్నీ కూటమి కలసి రావడానికి కారణాలుగా చెప్పుకున్నా మరి కూటమి 2024లో ఉన్నట్లుగానే అవే పొత్తులు అవే సీట్లతో ముందుకు వెళ్తుందా అన్నదే పెద్ద ప్రశ్న. ఎందుకు అంటే 2024లో కేవలం 21 సీట్లను మాత్రమే తీసుకున్న జనసేన 2029 ఎన్నికల నాటికి తన పెరిగిన బలాన్ని చూపించి ఇంకా ఎక్కువ సీట్లు డిమాండ్ చేయడం ఖాయమని విశ్లేషణలు అయితే ఉన్నాయి. అంతే కాదు బీజేపీ కూడా తమకు 2024లో పది సీట్లు ఇస్తే ఎనిమిది గెలిచామని కాబట్టి ఈసారి తన కోటా కూడా పెంచాలని కోరుతుంది. అలా ఈ రెండు పార్టీలు సీట్లను పెంచమనడమే కాకుండా ఈసారి అధికారంలో షేర్ కూడా కోరుతాయని ప్రచారం అయితే ఉంది.అది అపుడు టీడీపీ పెద్దలకు ఆమోదయోగ్యంగా ఉంటుందా అన్నదే చూడాలని అంటున్నారు. ఎందుకు అంటే కూటమి కంటిన్యూ అయితే పెద్దన్న పాత్రలో టీడీపీ ఉంటుంది అన్నది ఒక మాట. మరి ఎపుడూ టీడీపీ పెద్దన్నగా ఉంటే పవన్ కళ్యాణ్ సంగతి ఏమిటి ఆయన సీఎం అవుతారని ఆశించే అభిమానుల సంగతి ఏమిటి వారితో పాటుగా దశాబ్దాలుగా సీఈం పదవి తమ సామాజిక వర్గానికి దక్కలేదని భావించే అతి పెద్ద వర్గం ఆకాంక్షల సంగతి ఏమిటి అన్న చర్చ కూడా ఉంది. ఇలా మొత్తంగా చూసుకుంటే కనుక కూటమి కంటిన్యూ అయినా చాలా లెక్కలు మారుతాయని అంటున్నారు. అవి రాష్ట్ర స్థాయి నుంచి గ్రౌండ్ లెవెల్ వరకూ చాలానే మార్పులు తెస్తాయని అంటున్నారు. అలా అన్నీ కుదిరితేనే కూటమి రథం ముందుకు కదులుతుందని అంటున్నారు. సో ఇపుడున్న పరిస్థితులలో అంతా ఒక్కటే అన్నీ బాగానే ఉన్నాయని అనుకున్నా తీరా ఫీల్డ్ లోకి దిగేసరికి చాలానే వ్యూహాలు చూడాల్సి ఉంటుందని అంటున్నారు. సో అదన్న మాట మ్యాటర్.

## రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబును ఘనంగా సన్మానించిన సగర సంగం నాయకులు



కాకినాడ జిల్లా ,జగ్గంపేట , జనం రిపోర్టర్,నవంబర్ 18: స్థానిక సుభాష్ వీధిలోని ఆర్యవైశ్య సేవా సంఘం అధ్యక్షులు, రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు)ను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించడంతో అనేకమంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. సోమవారం గండేపల్లి మండలం తెలుగుదేశం పార్టీ బిసి సెల్ అధ్యక్షులు జిల్లా సగర సంఘం నాయకులు తంగేళ్ల అప్పారావు, సగర సంఘం నాయకులు టిడిపి సీనియర్ నాయకులు నక్కా కృష్ణ, సగర సంగం నాయకులు నక్క వెంకటేష్, జలతారపు కృష్ణ తదితరులు కొండబాబును శాలువాతో సత్కరించి పూలమాలలు బొకేలతో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా ప్రియతమ నాయకులు జ్యోతుల నెహ్రూ ఆశీస్సులతో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన కొత్త కొండబాబుని ఘనంగా సత్కరించుకున్నామని ఆయన ఏ పదవి చేసిన ఆ పదవికి వన్నె తెచ్చే విధంగా పనిచేస్తారని ఆయన అన్నవరం దేవస్థానం బోర్డు సభ్యులుగా సేవలందించి భక్తులకు అనేక సౌకర్యాలు కల్పించడం లో కీలకపాత్ర పోషించారని అదేవిధంగా సామాజిక సేవా కార్యక్రమంలో పాల్గొంటూ పల్స్ పోలియో, వాకర్స్, లైన్స్ క్లబ్బు వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటారని అటువంటి కొండబాబుని గుర్తించి ప్రభుత్వం డైరెక్టర్ గా నియమించినందుకు కార్యకర్తలంతా సంతోషిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిటీ కేబుల్ పిల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంస్థలను స్వాధీనం చేసుకొని పరిపాలన చేస్తున్నా మంత్రి మండల పరిషత్ కోటి రూపాయలు నిధుల దుర్వినియోగం పైనా విచారణ కు సిద్ధమేనా



/నవంబర్ 18(జనం రిపోర్టర్): కన్నాయిగూడెం మండలం బుట్టాయి గూడెం గ్రామ పంచాయతీ పరిధిలో బీజేపీజిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి మాజీ సర్పంచ్ దుర్గం సమ్మక్క ఆధ్వర్యంలో బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సమావేశం కు ముఖ్య అతిధిగా దళితమోర్చారాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత మాట్లాడుతూ ప్రభుత్వ సంస్థలను స్వాధీనం చేసుకొని పరిపాలన చేస్తున్నా పంచాయితీ గ్రామీణ అభివృద్ధి మహిళా అభివృద్ధి శాఖ మంత్రి కన్నాయిగూడెం మండల పరిషత్ లో కోటి రూపాయలనిధులు దుర్వినియోగం పైనా పంచాయతీ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సిద్ధమేనా అన్నారు ప్రభుత్వ అధికార్లను భయభ్రాంతులకు గురిచెయ్యడం వలన ములుగు జిల్లాకు అధికారులు రావడానికి భయపడుతున్నారని అన్నారు అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు ములుగు నియోజకవర్గంలో ప్రభుత్వ సంస్థలను మంత్రి అనుషర్లు స్వాధీనం చేసుకొని పరిపాలన చేస్తున్నా కానీ జిల్లా కలెక్టర్ స్పందించకపోవడమే ఇందుకు నిదర్శనం అన్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులుములుగు నియోజకవర్గంలోఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తామని 50వేలనుండి లక్ష రూపాయలు వరకు వసూల్ చెయ్యడం మొదలు పెట్టారు కానీ కాంగ్రెస్ పార్టీ నాయకులనునమ్మి డబ్బులు ఇచ్చి మోసపోకూడదని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత అన్నారు అదేవిదంగా బీజేపీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అధికారం రావడం కోసం ఆరు గ్యారంటీ లహామీలునెరవేర్చే వరకు కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలతీసుకుంటూనే కాంగ్రెస్పార్టీ చేస్తున్నా భూకబ్జాలా అవినీతి అక్రమాలపైననియోజకవర్గ ప్రజలను ఆపమాత్రంగా ఉండే విదంగా చూడాలని అన్నారు కన్నాయిగూడెం ఏటూరునాగారం మండలలో కొండాయి బ్రిడ్జి ఎలిశెట్టి పల్లి చలపాక బ్రిడ్జిలు ఐలపురం కాంతానపల్లి రోడ్లు కాంతానపల్లి పెద్దచెరువు అయ్యేవరకు ప్రజల పక్షాన బీజేపీ పార్టీ నాయకులు కార్యకర్తలు స్పందించాలని అన్నారు పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళ శిశు సంక్షమా శాఖమంత్రి ప్రభుత్వ సంస్థలను స్వాధీనం చేసుకొని ఇంజనీర్లు లేకుండా రోడ్లు పొయ్యడం అగ్రికల్చర్ అధికారులు పౌర సర్పరా అధికారులు తహసీల్దార్ కానీ సంబంధిత అధికారులు లేకుండా దళార్లతో కలిసి ధాన్యం కొనుగులు కేంద్రాలను మంగపేట ఏటూరునాగారం కన్నాయిగూడెం మండలలో కాంగ్రెస్ నాయకులు ధాన్యం కొనుగులు కేంద్రాలను ప్రారంభం చెయ్యడానికి అర్హతాలు ఏమి ఉన్నాయో చెప్పాలని అన్నారు ఇప్పటికైనా ములుగు జిల్లా ప్రజలు అర్థం చేసుకొని స్థానిక ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్దులను గెల్పిస్తే కేంద్ర ప్రభుత్వం పథకాలు ప్రతి ఇంటికి అందే విదంగా బీజేపీ పార్టీ నాయకులు కార్యకర్తలు చూస్తారని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత అన్నారు ఈ సమావేశం లో బీజేవైఎం అధ్యక్షులు జనగాం ఆనంద్ మహిళా మోర్చా అధ్యక్షురా లు పానుగంటి సంగీత భూతు అధ్యక్షులు సుధాకర్ ఆనంద్ మండల నాయకులు ఆలం నగేష్ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు

## జగ్గంపేటలో అయ్యప్ప స్వామి వారి అంబళ్ళం పడిపూజ మహోత్సవం



కాకినాడ జిల్లా, జగ్గంపేట, జనం రిపోర్టర్,నవంబర్ 18: మెరక వీధి రామాలయం లో జగ్గంపేట అయ్యప్ప మాలధారణ భక్తుల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి వారి అంబలం పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నారు. మామిళ్లపల్లి రామకృష్ణ గురు స్వామి నేతృత్వంలో జరుగుతున్న ఈ కార్యక్రమం ఉదయం 6 గంటలకు గణపతి పూజా కార్యక్రమంతో ప్రారంభమై కలశపూజ స్వామి వారి పల్లకి సేవ108 కళశాలతో స్వామి వారి ఊరేగింపు, అభిషేకం జరుగుతున్నాయి. మధ్యాహ్నం మూడు గంటల నుండి తిరు ఆభరణం, పేటతుళ్లై, అభిషేకం అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. సాయంత్రం 6 గంటల నుండి అంబలం పడిపూజ మరియు పుష్పాభిషేకం, అఖండ హారతి వంటి పూజా కార్యక్రమాల తర్వాత స్వాములకు భిక్ష, పడి ఏర్పాటు చేశారు. వచ్చే భక్తులందరికీ కూడా తీర్థప్రసాదాలు ఇవ్వడం జరుగుతుంది. పల్లకి సేవ కార్యక్రమంలో కాకినాడ జిల్లా భారతీయ ధర్మ పరిషత్ అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి, కార్యదర్శి సత్య భారతి దంపతులు రాపేలమ్మ అమ్మవారి దేవస్థానం ధర్మకర్త జీను రాంబాబు తదితరులు పాల్గొని సేవలో పాల్గొని పల్లకి మోసుకుంటూ గ్రామం లో తిరిగారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ప్రతి పేదవాడి ఆకలి తీర్చేందుకే అన్నా క్యాంటీన్ లు

కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



కాకినాడ జిల్లా, జగ్గంపేట, జనం రిపోర్టర్,నవంబర్ 18: అన్న నందమూరి తారక రామారావు స్ఫూర్తితో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి పేదవాడు కడుపునిండా అన్నం తినాలని ఈ అన్న క్యాంటీన్ లు ఏర్పాటు చేయడం జరిగిందని కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ అన్నారు. రెండు సంవత్సరాలుగా జగ్గంపేట ఎన్టీఆర్ విగ్రహం వద్ద దాతల సహకారంతో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆదేశాలతో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ లో ఈ సోమవారం జగ్గంపేట గ్రామానికి చెందిన కీర్తిశేషులు స్వర్గీయ ఎలిబండి సత్యనారాయణ సతీమణి రామలక్ష్మి దంపతుల కుమారుడు జగ్గంపేట సత్య (శ్రీ కేబుల్ నెట్వర్క్) అధినేత ఎలిబండి గంగారావు (బుజ్జి) ఆర్థిక సహాయంతో నిర్వహించిన అన్న క్యాంటీన్ ను ప్రారంభించి పేదలకు అన్నదానం చేసిన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవాడి ఆకలి తీర్చేందుకు టిడిపి ప్రభుత్వం అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేసిందని జగ్గంపేటలో అన్నా క్యాంటీన్ ఏర్పడే వరకు దాతల సహకారంతో ప్రతి సోమవారం అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మారిశెట్టి భద్రం, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, జిల్లా కార్యాలయ కార్యదర్శి బుర్రి సత్తిబాబు, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి నీలం శ్రీను, నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షులు ఉద్ది సురేష్, టిడిపి యువనేత రాయి సాయి, టౌన్ సెక్రటరీ కోపారి రమేష్, బిసి సెల్ కార్యదర్శి తుమ్మల కిషోర్, మారిశెట్టి రాధా, కొత్త నాగ పండు, ప్రేమ స్వరూప్ బజ్జి, వాన శెట్టి శ్రీను, కేసు బోయిన చిన్ని తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత



చొప్పదండి, జనం రిపోర్టర్, నవంబర్ 18: చొప్పదండి మండలం కాట్నపల్లి గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన కట్టెకోల లచ్చయ్య నిన్నటి రోజున గుండెపోటుతో మరణించగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. భవిష్యత్తులో ప్రభుత్వ పరంగా వచ్చే పథకాలలో వారికి అవకాశం కల్పించడంతో పాటు వారి కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

## గ్రామపంచాయతీ వర్కర్స్ పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి



అమరచింత (వనపర్తి) నవంబర్ 18 జనం రిపోర్టర్: గ్రామపంచాయతీ వర్కర్స్ పెండింగ్ వేతనాలు ఇవ్వాలని. టి యు సి ఐ జిల్లా కార్యదర్శి సి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం వనపర్తి జిల్లా కలెక్టర్ రెవెన్యూ (వెంకటేశ్వర్లు)ను కలిసి గ్రామపంచాయతీ వర్కర్స్ సమస్యలను వివరించారు.. ఈ సందర్భంగా సి రాజు మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో వివిధ మండల కేంద్రాలు, గ్రామాలలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ వర్కర్స్ ప్రభుత్వం తలపెట్టిన ప్రతి స్పెషల్ కార్యక్రమాలను గ్రామాలలో ముందు వరుసలో ఉండి స్పెషల్ కార్యక్రమాల్ని విజయవంతం చేయడంలో కార్మికులు పనిచేస్తున్నారు. అలా పని చేస్తున్న గ్రామపంచాయతీ వర్కర్స్ కు గత మూడు నాలుగు నెలలుగా జీతాలు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతి మండలంలో రెండు మూడు గ్రామాలకు రెగ్యులర్ గా వస్తున్నాయి. తప్ప మిగతా అన్ని గ్రామాల కార్మికుల పరిస్థితి ఇలాగే ఉంది. కనీసం నెల 3 నెలలు 4 నెలల వరకు వేతనాలు పెండింగ్ లో ఉన్నాయి. మిగతా గ్రామాలకు సరైన సమయంలో వేతనాలు రావడం లేదు. జీతాలు సకాలంలో చెల్లించాలని గ్రామ కార్యదర్శులని అడిగితే చెక్కులు రాసి పంపినాము రాకపోతే మా బాధ్యత కాదు మీరు పని చేస్తే చేయండి లేకపోతే లేదు అని కార్మికులను భయబంతులకు గురి చేస్తున్నారు. ఎంపీడీవో లను అనేకసార్లు కలిసిన ఫలితం లేదు. జిల్లా అధికారులు వెంటనే స్పందించి పెండింగ్ వేతనాలను చెల్లించాలి. అలాగే కార్మికులు పని ప్రదేశాలలో రక్షణ కోసం వాళ్లకు శానిటేషన్ సామాగ్రి వెంటనే ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిల గ్రామపంచాయతీ వర్కర్ యూనియన్ జిల్లా కార్యదర్శి గణేష్, జిల్లా ఉపాధ్యక్షులు గోవిందమ్మ, జిల్లా నాయకులు పెంటయ్య , గంగమ్మ ,కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

## కమీషనరేట్ 66 కేంద్రాల్లో ప్రశాంత వాతావరణంలో జరుగుతున్న గ్రూప్-3 పరీక్ష.

రెండోవ రోజు గ్రూప్-3 పరీక్షా కేంద్రాలను పరిశీలించిన పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్



రామగుండం /నవంబర్ 18(జనం రిపోర్టర్): రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ( ఐజి) పెద్దపల్లి జోన్ పరిధిలోనీ సేంట్ క్లియర్ స్కూల్, ఏన్టీపీసీ, గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మంచిర్యాల జోన్ పరిధిలోని సిసిసి నస్పూర్ సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాల, ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ , మంచిర్యాల పట్టణం లోని అర్.బి.ఎచ్.వి స్కూల్, తదితర పరీక్ష కేంద్రాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్ల గురించి, పరీక్ష అనంతరం ఎగ్జామ్స్ షీట్స్ స్ట్రాంగ్ రూమ్ తరలింపు గురించి పోలీస్ అధికారులకు సిబ్బందికి తగు సూచనలు, సలహాలు చేశారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ భాస్కర్ , గ్రూప్ 3. ఎగ్జామ్ పోలీస్ నోడల్ అధికారి అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్, ఏ ఆర్ ఏసీపీ సుందర్ రావు, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, మంచిర్యాల రూరల్ సీఐ అశోక్, మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్, , పోలీస్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## రేగులకుంట బక్షికుంట చెరువులను సందర్శించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్..



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, నవంబర్ 18,(జనం రిపోర్టర్): చందానగర్ డివిజన్ దీప్తి శ్రీ నగర్ కాలనీ లోని రేగులకుంట బక్షికుంట చెరువులలోకి చుట్టుపక్కల ఉన్న గేటెడ్ కమ్యూనిటీల నుండి మురుగునీరు చెరువుల్లోకి వదులుతున్నారని స్థానికులు ఫిర్యాదు ఇవ్వడంతో హైడ్రా కమిషనర్ రంగనాథ్,మరియు లేక్ మ్యాన్ ఆఫ్ ఇండియా అని పిలుచుకునే పర్యావరణవేత్త ఆనంద్ మల్లిగా, మరియు హైడ్రా బృందం ఇరిగేషన్ అధికారులు కలిసి రేగులకుంట బక్షకుంట చెరువులను సందర్శించి స్థానికుల నుంచి మరిన్ని సమస్యలను వివరంగా అడిగి తెలుసుకోగా దీప్తి శ్రీ నగర్ కాలనీ లేఅవుట్ ఏదైతే ఉందో దాంట్లో 5400 గజాల స్థలానీ గతంలో లేఅవుట్ అనుమతుల సమయంలో పబ్లిక్ పర్పస్ స్థలం గా అంటే ఆ స్థలంలో స్కూల్లు ,లేదా హాస్పిటల్ వంటి కాలనీలోని ప్రజావసరాలకు ఉపయోగపడే వాటిని నిర్మించుకోవడానికి అని కేటాయించిన స్థలాన్ని ఇప్పుడు ఆ వెంచర్ కి సంబంధించిన బిల్డర్లు ప్లాట్లుగా మార్చి విక్రయిస్తున్నారు అంటు హైడ్రా కమీషనర్ రంగనాథ్,కి వివరించారు. స్థానికుల సమస్యలను తెలుసుకున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్, మాట్లాడుతూ కచ్చితంగా సమస్యలను పరిష్కరిస్తాం అంటూ చెరువులు కుంటల్లోకి డ్రైనేజ్ నీరు వదిలే వారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని ఎవరైతే చెరువులు కుంటల్లోకి డ్రైనేజ్ నీరు నేరుగా వదులుతున్నారో వారందరూ మరో ప్రత్యామ్నాయ మార్గం చూసుకోవాలి లేదంటే మునుముందు చర్యలు కఠినంగా ఉంటాయి అని తెలుపుతూ మీ చుట్టుపక్కల ఎక్కడైనా ప్రభుత్వ స్థలాలు చెరువులు కుంటలను ఎవరైనా ఆక్రమిస్తున్నట్టుగా తెలిస్తే హైడ్రా కు ఫిర్యాదు చేయాల్సిందిగా తెలిపారు ప్రభుత్వ స్థలాలు చెరువులు కుంటలు ఆక్రమణలకు గురి కాకుండా కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు తమ వంతు కృషి చేయాలి అన్నారు..

## నేడు కొత్తకోటలో మహా స్వచ్చంద రక్తదాన శిబిరం



అమరచింత (వనపర్తి )నవంబర్ 18 జనం రిపోర్టర్: వనపర్తి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాచాల యుగంధర్ గౌడ్ అభిమానుల ఆధ్వర్యంలో నేడుఉదయం 10 గంటలకు కొత్తకోట పట్టణంలోని బి పి ఆర్ గార్డెన్ లో స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా వైస్ చైర్మన్ సయ్యద్ కలాం పాషా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం అంటే ప్రాణదానమని రక్తదానం చేసే ప్రతి మనిషి దైవ సమానమని బీసీ పొలిటికల్ జెఎసి రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ జన్మదిన శుభ సందర్భంగా మహా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఈ రక్తదాన శిబిరంలో పట్టణ పరిసర గ్రామాల యువతి యువకులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేయాలని ఇతరులకు ఆదర్శనీయులుగా నిలువాలని రక్తదానం చేయువారు 18 సంవత్సరాలు పైబడిన వారు 45 కేజీలు బరువు ఉండి ఆరోగ్యంగా ఉన్నవారు అర్హులని 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వయసు గలవారు సంవత్సరానికి నాలుగు సార్లు రక్తదానం చేయవచ్చని రక్తదానం చేయడంతో ఆరోగ్యవంతులుగా ఉంటారని రక్తహీనతతో బాధపడుతున్న వారికి తల సేమియా వ్యాధిగ్రస్తులకు గర్భిణీ మహిళలకు ప్రమాదవశాత్తు గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారికి రక్తం చాలా అవసరమని ఇలాంటి బాధితుల కోసం యువతి యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని రక్తదానం అంటే ఒక పుణ్య కార్యమని వనపర్తి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి రక్త నిధి కేంద్రంలో సరైన రక్త నిల్వలు లేవన్న సమాచారం తెలుసుకున్న రాచాల యుగంధర్ గౌడ్ అభిమానులు తమ ప్రియతమ నేత జన్మదిన శుభ సందర్భంగా కొత్తకోట పట్టణంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడానికి ముందుకు రావడం అభినందనీయమని ఈ స్వచ్ఛంద రక్తదాన శిబిరంలో ప్రతి ఒక్కరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు చొప్పున ఇళ్లస్థలాలు కేటాయించి

బీ ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల చొప్పున మంజూరుచేయాలి




నార్పల /నవంబర్ 18(జనం రిపోర్టర్): పాళ్యము నారాయణస్వామి సీపీఐ జిల్లా సహాయకార్యదర్శి సీపీఐదిది వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సింగనమల మండలం సలకం చెరువు గ్రామ సచివాలయం దగ్గర ధర్నాకు సిపిఐ మండల కార్యదర్శి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.చిన్నప్పయాదవ్ , అధ్యక్షత జరిగినది.ఈ కార్యక్రమానికి మూఖ్యఅథితులుగా సీపీఐ జిల్లాసహాయకార్యదర్శి పి.నారాయణస్వామి హజరై మాట్లాడుతూ, గత వైసిపి ప్రభుత్వ హయాంలో పేదలకు గ్రామాల్లో ఒకటిన్నర సెంట్లు, పట్టణాల్లో 1 సెంటు చొప్పున ఇళ్లస్థలాల పట్టాలు ఇవ్వడం జరిగింది. ఆయా ఇళ్లస్థలాలు పట్టణాలకు సుదూరంగా నివాసయోగ్యంకాని ప్రాంతాలలో కేటాయించడం జరిగింది, అందులో చాలామంది పేదలకు ఇప్పటివరకు ఇళ్లస్థలాలు చూపలేదు. ప్రభుత్వం ఇచ్చే 1 సెంటు స్థలం పేదల నివాసానికి ఏమాత్రం సరిపోదని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆనాడే వైసిపి ప్రభుత్వానికి చెప్పినప్పటికీ ఖాతరు చేయకుండా మొండిగా ముందుకెళ్లింది. కాకి లెక్కలతో 32 లక్షల మందికి ఇళ్లపట్టాలు యిచ్చినప్పటికీ పేదలు ఆ స్థలాలపట్ల సుముఖత చూపలేదు. పైగా ఇంటి నిర్మాణానికి ఇచ్చే ఆర్థిక సహాయం కూడా కేవలం రూ.1,80,000/-లు మాత్రమే ప్రకటించారు. ఆ ఆర్థిక సహాయంతో పునాదులు కూడా పూర్తిచేయలేమని పేదలెవ్వరూ కూడా ఇంటి నిర్మాణం చేపట్టలేదు. వైసిపి ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్లస్థలాలు, పట్టాలు నిరుపయోగంగా మారాయి. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారు పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల చొప్పున ఇళ్లస్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కూడా ముఖ్యమంత్రి గారు అదే విధంగా హామీ ఇస్తూ, ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షల చొప్పున ఇస్తామని చెప్పడం జరిగింది. ఇంటి స్థలాల కేటాయింపుపట్ల చంద్రబాబు గారి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సానుకూలమే. సిమెంటు, ఇసుక, ఇటుక, ఇనుము, కంకర తదితర సామాగ్రి ధరలు పెరిగిన రీత్యా రూ. 5 లక్షలకు పెంచి గృహ నిర్మాణానికి మంజూరు చేయాలి. పేదల ఇళ్ల నిర్మాణానికి సిమెంట్, ఇసుక, ఇసుము, ఇటుక, కంకర ప్రభుత్వమే ఉచితంగా సరఫరా చేయాలి. ఇళ్లస్థలాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పట్టణాల్లో, గ్రామాల్లో నివాసయోగ్యంగా, గృహ నిర్మాణానికి అనుకూలప్రాంతాలను గుర్తించాలి. గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఏర్పాటుచేసిన లేఅవుట్లను మార్పుచేసి పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు చొప్పున ఇక్ష్లస్థలాలను కేటాయించాలి. రోడ్లు, విద్యుత్, త్రాగునీరు, డ్రైనేజీ పారుదల వంటి మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలి,కూటమి ప్రభుత్వము తక్షణమే సూఫర్ సిక్స్ పథకాలను తక్షణమే అమలు చేయాలనిడిమాండ్ చేస్తున్నాము. పాల్గొన్నవారు, జిల్లాఅధ్యక్షులు హనుమంతు, శింగనమల నీయోజకవర్గఅధ్యక్షులు మధుయాదవ్, జిల్లాఉఫాధ్యక్షులు,మంజునాథ్, చేనేత కార్మిక సంఘముమండలకార్యదర్శి,చేనేతమధు,రైతుసంఘము మండలఅద్యక్షులుమంధలభయన్న,సీపీఐ సీనియర్ నాయకులు,వెంకటరెడ్డి,నారప్ప,సీపీఐ ప్రజా సంఘాలనాయకులు, రామసుబ్బారెడ్డి, చెన్నప్ప ,నాగభయన్న,మసూద్ వలి,చికెన్ బాషా,సురేష్ , కోల్లారిరామాంజి, వెంకటరాముడు, నారాయణస్వామి, తిరుపాలమ్మ,నారమ్మ,కోనప్ప,పరమేశ్,అజయ్ ,తాతయ్య,కుల్లాయిస్వామి,తతదితరులుపాల్గోనడమైనది.

## చిల్లా పల్లి శ్రీనివాసరావుకు అభినందనలు తెలిపిన జనసేన నేతలు



పొన్నూరు నవంబర్ 18. జనం రిపోర్టర్: రాష్ట్ర మెడికల్ ఇన్ఫ్రాటెక్చర్స్ కార్పొరేషన్ చైర్మన్ గా చిల్లా పల్లి శ్రీనివాసరావు సోమవారం ప్రమాణ స్వీకారం సందర్భంగా జనసేన పార్టీ పొన్నూరు నియోజకవర్గ మండల ,టౌన్ అధ్యక్షులు నేరెళ్ల వెంకటేశ్వరరావు కాకాని, నాగిశెట్టి సుబ్బారావు, పొన్నూరు, షేక్ కరీముల్లా పొన్నూరు, మేకల రామయ్య, మంచాల జిల్లా కార్యదర్శి . చల్లాపల్లి శ్రీనివాసరావు గారిని కలిసి పూల బొకేలు అందించి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపి వారి ఆశీస్సులను అందించారు.

## ఆర్డిఓ కార్యాలయంలో గ్రీవెన్స్ కు ఐదు ఫిర్యాదులు నమోదు



రేపల్లె నవంబర్ 18 జనం రిపోర్టర్: రెవెన్యూ డివిజనల్ అధికారి వారి అధ్యక్షతన రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయం రేపల్లె నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించడం జరిగినది . ఈ సందర్భంగా ఆర్డీవో రామలక్ష్మి మాట్లాడుతూ గ్రీవెన్స్కు ఐదు ఫిర్యాదులు నవోదయ అని తెలియజేశారు వచ్చిన ఫిర్యాదు వివరములు తెలియజేస్తూ1. చిలుమూరు లంకగ్రామం కొల్లూరు మండలం కాపురస్తులు అయిన కోట విజయ్ కుమార్ తండ్రి కోట కొండయ్య లేటు అను వారు ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కోసం దాఖలు చేసిన అర్జీ 2. రేపల్లె మున్సిపల్ పదో వార్డు ఇందిరానగర్ కాపురస్తుడు షేక్ జానీ గారి కుమారుడు షేక్ మహమ్మద్ గౌస్ అనువారు వారి ఇంటికి వెళ్ళు రహదారి మార్గముకు రోడ్డు వేయించవలసిందిగా కోరుతూ దాఖలు చేసిన అర్జీ 3.బాపట్ల జిల్లా ,నిజాంపట్నం మండలం , దిండి గ్రామ కాపురస్తులు అయిన పిన్ని బోయిన నారాయణ కుమారుడు పిన్నిబోయిన స్వాములు అనువారులకు దిండి గ్రామ సర్వేనెంబర్ 74 లో ఎకరం 0.05 1/2 సెంట్లు . స్థిరాస్తి క ఇంటి నివేసినస్థలం కలదని సదరు స్థలమును సర్వే చేయించి సర్వే సర్టిఫికెట్లు మంజూరు చేయవలసిందిగా కోరుచు దాఖలు చేసిన అర్జీ 4. భట్టిప్రోలు మండలం పెదలంక గ్రామం నుంచి యన్నం సురేష్ అనువారు వీరి తండ్రికి ప్రభుత్వం వారు ఎకరం 1-04 సెంట్లు పంట భూమిని ఇచ్చి ఉన్నారని వీరి పొలమును అక్రమంగా ఆక్రమించి రోడ్డు వేసినారని వీరు పొలంలో వేసిన రోడ్డుని తొలగించి రోడ్డు వేసిన నిందితులపైన వారికి సహకరించిన అధికారుల పైన చట్టరీత్యా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుచు దాఖలు చేసిన అర్జీ 5 రెపల్లె మండలము చీకటి బుల్లి కోటయ్య అనువారు వీరు వీధిలో మురుగనీరు వెళ్లకుండా వీధుల వాళ్ళు అడ్డుకుంటున్నారని కాలువ పొంగినప్పుడు జనాలు సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని వీరు వీధిలో మురుగు కాలువ తవ్వించి వీరికి న్యాయం చేయవలసిందిగా విజ్ఞప్తి చేయుచు దాఖలు చేసిన అర్జీ, మొత్తం ఐదు అర్జీలు వచ్చినవి.అని తెలియజేశారు వచ్చిన దరఖాస్తులను పరిశీలన చేసి ఆయా శాఖలకు పంపడం జరుగుతుందని త్వరితగతిన సమస్యలు పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటామని ఆమె తెలియజేశారు గ్రీవెన్స్ కార్యక్రమం కు తాసిల్దార్లు ఎంపీడీవోలు డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు


## జనం రిపోర్టర్ కథనానికి స్పందన..



/నవంబర్ 18(జనం రిపోర్టర్): ఈనెల 12వ తేదీన “”ప్రాణాల పోతే స్పందిస్తారా”“కథనం జనం రిపోర్టర్ దినపత్రికలో ప్రచూరించబడింది. కథనానికి స్పందించిన పొన్నూరు విద్యుత్ శాఖ అధికారులు జిబిసి రోడ్డులో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ పై ఉన్న పిచ్చి మొక్కలు, ముళ్ళపొదలను తొలగించారు.”సమస్యను ప్రచూరించిన జనం రిపోర్టర్”కు స్పందించిన విద్యుత్ శాఖ అధికారులకు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## గోపీమూర్తిని గెలిపించండి

కాంట్రాక్టు లెక్చరర్స్ అసోసియేషన్ నాయకులు విజ్ఞప్తి



ఏలేశ్వరం, నవంబర్ 18, జనం రిపోర్టర్: ఉభయగోదావరిజిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి బొర్రా గోపీమూర్తిని గెలిపించాలని కాంట్రాక్టు లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు గొర్ల మాణిక్యం,శేషగిరి విజ్ఞప్తి చేశారు. సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ రాజశేఖర్ తో పాటు ఇతర అధ్యాపకుల్ని కలిసి కరపత్రాలు పంచారు.ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాణిక్యం మాట్లాడుతూ చట్ట సభల్లో ప్రజలపక్షం వహించే పిడిఎఫ్ ఎమ్మెల్సీల గెలిపించుకోవలసిన ఆవశ్యకత ఉపాధ్యాయుల పై ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కర్రోతు బాబ్జి,వాగు మాధవ్,వొలుపు కనకరాజు,పలివెల శివాజీ అనిల్,తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్స్ యూనివర్సిటీలో వైభవంగా 'ఉద్భవ్ - 2కే24'

పొన్నూరు నవంబర్ 18. జనం రిపోర్టర్: చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో జాతీయ స్థాయి మేనేజ్‌మెంట్ మీట్ 'ఉద్భవ్%-%2కే24' వేడుకలను సోమవారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కైజెన్( కీ టు ఆంబీషియస్ అండ్ ఇంటెలెక్చుయల్ జోన్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ నోవల్టీ)స్కూల్ ఆఫ్ లా అండ్ మేనేజ్‌మెంట్ విభాగంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖపట్నంలోని ఐఐఎం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సుశీల్ కుమార్ హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం డాక్టర్ సుశీల్ కుమార్ మాట్లాడుతూ సాంకేతిక అంతరాయాలు, ప్రపంచీకరణ, మారుతున్న సామాజిక అంచనాల కారణంగా నిర్వహణ రంగం ఎలా అభివృద్ధి చెందుతుందో చర్చించారు. నేటి డైనమిక్ వ్యాపార వాతావరణంలో నిరంతర అభ్యాసం ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. విద్యార్థులందరూ కమ్యూనికేషన్ స్కిల్స్‌ను పెంచుకోవడంతో పాటు వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. సమయాన్ని సరైన రీతిలో వినియోగించుకోవడం అలవాటు చేసుకోవడం నేర్చుకోవాలన్నారు. ప్రతి విషయాన్ని ఇతరులతో పోల్చుకునే అలవాటును మానేయాలన్నారు. వీలైతే సరికొత్త స్టార్టప్స్‌గానీ, ఎంటర్‌ప్రెన్యూర్స్‌గా ఎదగడానికి ప్రయత్నించాలన్నారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన హైదరాబాద్‌లోని మైక్రో ల్యాబ్స్ లిమిటెడ్ సేల్స్ మేనేజర్ వీసీ. మరళీ క్రిష్ణ రాజ్ మాట్లాడుతూ కార్పొరేట్ ప్రపంచంలో తన వ్యక్తిగత ప్రయాణాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. వ్యాపార రంగంలో విజయం సాధించడం, అమ్మకాలు, నాయకత్వ లక్షణాలు, ఆవిష్కరణలు ఎంత ప్రభావవంతంగా ఉంటాయో వివరించారు. డేటా ఆధారిత నిర్ణయం తీసుకోవడం, కస్టమర్ సంబంధాలు, మార్కెటింగ్ రంగంలో అవకాశాలు మరియు మార్కెట్ మార్పుల నేపథ్యంలో అనుకూలత వంటి వాటి ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. అంతేకాకుండా ప్రతి విద్యార్థి ఎప్పటికప్పుడు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధితోనే జీవితంలో మంచి ఉపాధిని, ఉన్నత స్థానాలను పొందగలరని తెలిపారు. నెట్‌వర్కింగ్, కొలాబరేషన్, డెసిషన్ మేకింగ్, లీడర్‌షిప్ డెవలప్‌మెంట్ వంటి వాటిని విద్యార్థులు అభివృద్ధి చేసుకోవాలన్నారు. హైదరాబాద్‌లోని డ్రీమ్‌ప్లగ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ డెప్యూటీ మేనేజర్, పూర్వ విద్యార్థి రాఘవేంద్ర పొన్నగంటి మాట్లాడుతూ ఇన్నోవేషన్, ఎంట్రప్రెన్యూర్‌షిప్ మరియు నెట్‌వర్కింగ్ యొక్క ప్రాముఖ్యతను వివరించి విద్యార్థుల స్వంత కెరీర్ మార్గాల గురించి, సవాళ్లను ఎలా అధిగమించాలో వివరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ విద్యార్థులందరూ కంఫర్ట్ జోన్‌లు వదిలి కొత్త సవాళ్లను స్వీకరించడానికి సిద్ధంగా ఉండాలన్నారు. పోటీ వ్యాపార ప్రపంచంలో ముందుకు సాగడానికి నిరంతర అభ్యాసం, అనుకూలత అవసరమన్నారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. 'ఉద్భవ్ - 2కే24'లో భాగంగా విద్యార్థులకు యంగ్ మేనేజర్, బిజినెస్ ప్లాన్, మార్కెట్ మేకర్స్, టీమ్ బిల్డింగ్, హెచ్ఆర్ ఈవెంట్, పేపర్ ప్రజెంటేషన్, బిజినెస్ క్విజ్, మాక్ ట్రేడింగ్, షార్ట్ ఫిల్మ్ కాంపిటీషన్, ట్రెజర్ హంట్, మిస్టర్ అండ్ మిస్ ఉద్భవ్, సోలో డాన్స్, గ్రూప్ డాన్స్, విజ్ఞాన్ ప్రీమియర్ లీగ్, ఫోటోగ్రఫీ కాంపిటీషన్, సింగింగ్ కంటెస్ట్‌లు నిర్వహించి పలు పోటీల్లో సత్తాచాటిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను, మెమొంటోలను అందజేసారు. కార్యక్రమంలో విశాఖపట్నంలోని ఐఐఎం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సుశీల్ కుమార్, హైదరాబాద్‌లోని మైక్రో ల్యాబ్స్ లిమిటెడ్ సేల్స్ మేనేజర్ వీసీ. మరళీ క్రిష్ణ రాజ్, హైదరాబాద్‌లోని డ్రీమ్‌ప్లగ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ డెప్యూటీ మేనేజర్ రాఘవేంద్ర పొన్నగంటి, విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, విజ్ఞాన్స్ వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.







### భారీ వన మారాధన భవన నిర్మాణ కార్మికుల
## సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో



ఏలేశ్వరం,నవంబర్ 18, జనం రిపోర్టర్: ఏలేశ్వరం కార్తీక వన సమారాధన ద్వారా ప్రజల్లో మరింతగా ఐకమత్యం ఏర్పడుతుందని పట్టణం తెలుగుదేశం అధ్యక్షుడు, 14వ వార్డు కౌన్సిలర్, ఎం ఎన్ ట్రస్ట్ చైర్మన్, రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ మూదీ నారాయణస్వామి పిలుపునిచ్చారు. ఈ మేరకు స్థానిక కప్పల వారి చెరువు వద్ద ఉన్న కాలనీలో శ్రీ విఘ్నేశ్వర భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్తీక వన సమారాధనలో మూది నారాయణస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత సాంస్కృతి సాంప్రదాయాల కు ప్రత్యేకంగా కార్తీక వన సమారాధనలు నిలుస్తాయన్నారు. ఈ వన సమారాధనలో పాల్గొనడం ద్వారా ప్రజల్లో కులమత బేధాలు లేకుండా మరింతగా ఐక్యత ఏర్పడుతుందన్నారు. ఈ వనసమారాదన లో 5000 మంది అన్న ప్రసాదాలను స్వీకరించినట్లు ఆ సంఘ సభ్యులు తెలిపారు.



## విద్యార్థులు . చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

### రేపల్లె డిఎస్పి శ్రీనివాసరావు



రేపల్లె నవంబర్ 18 జనం రిపోర్టర్ : స్థానిక శారద ఐటిఐ కాలేజీ నందు విద్యార్థులకు డ్రగ్స్ త్రిబుల్ రైడింగ్ గంజాయి సెల్ఫోన్ వాడకం వలన కలిగే అనర్థాలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని డిఎస్పి ప్రసంగించారు శారద ఐటీ ఐ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమం లో డీఎస్పీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు . ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని చెడు వ్యసనాలకు బానిస కాకూడదన్నారు ర్యాగింగ్ వంటి వాటికి దూరంగా ఉండి యువత మంచి మార్గంలో సత్ప్రవర్తనతో ఉండాలన్నారు విద్యార్థులకు కేవలం అవగాహన కల్పించేందుకు విద్యాసంస్థల్లో డ్రగ్స్ పై త్రిపుల్ రైడింగ్ పై గంజాయి వల్ల కలిగే అనర్థాలు గురించి వివరించేందుకు వారిలో అవగాహన కల్పించే చర్యలు పోలీస్ శాఖ చేపట్టిందన్నారు కార్యక్రమం నిర్వహించిన నిర్వాహకులను డిఎస్పి అభినందించారు. 18 సంవత్సరాల లోపు మైనర్లు వాహనాలు నడిపితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అంతేకాకుండా ద్విచక్ర వాహనం ఇచ్చిన తల్లిదండ్రు లను పోలీస్ స్టేషన్కు పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వటం జరుగుతుందని మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వవద్దని డిఎస్పి ఈ సందర్భంగా హెచ్చరించారు మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని విద్యార్థులకు పలు సూచనలు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శారద ఐటిఐ కాలేజ్ కరస్పాండెంట్ బడుగు వెంకటనారాయణ సీనియర్ న్యాయవాది దారం సాంబశివరావు ఐటిఐ కాలేజ్ ఉపాధ్యాయుడు మండే ప్రసాద్ ప్రిన్సిపాల్ జ్యోత్స్న విద్యార్థులు పాల్గొన్నారు....

## నేటి నుంచి 22 వరకు ప్రత్యేక ఆధార్ క్యాంప్ లు.



పొన్నూరు నవంబర్ 18. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు పురపాలక సంఘం పరిధిలోని 17 సచివాలయాల పరిధిలో రేపటి నుంచి ఈనెల 22 వరకు ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు కార్యాలయంలో మీడియాకు తెలిపారు. ఉదయం 10గం.నుండి సాయంత్రం 5 గంటల వరకు ఆధార్ క్యాంప్ కేంద్రాలు పనిచేస్తాయని పేర్కొన్నారు. ప్రజలు తమ ఆధార్ కార్డులో సమస్యలను కేటాయించబడిన కేంద్రాలలో పరిష్కరించుకోవచ్చని ఆయన తెలిపారు.

### ఇంటి స్థలాలు ఇవ్వాలని సిపిఐ ఆధ్వర్యంలో
## తహాశిల్దార్ కార్యాలయం వద్ద నిరసన



మడకశిర నవంబర్ 19 జనంరిపోర్టర్: శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర సిపిఐ తాలూకా సెక్రెటరీ పవిత్ర ఆధ్వర్యంలో తహశిల్దార్ కార్యాలయం నందు పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని వైఎస్ఆర్ సర్కిల్ నుండి తహశిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు.ఇంటి స్థలాలు ఇవ్వాలని నినాదాలు చేస్తూ తహశిల్దార్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ఇందులో భాగంగా డిప్యూటీ తహసిల్దార్ లక్ష్మీనారాయణ కు వినతిపత్రం అందజేశారు.మీడియాతో సిపిఐ తాలూకా సెక్రెటరీ పవిత్ర మాట్లాడుతూ ఎన్నికల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు పేదలకు ఇచ్చిన హామీ మేరకు పట్టణంలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు ఇంటి స్థలాలు ఇవ్వాలని పేదల ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షలు ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి,నారా చంద్రబాబునాయుడును, కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కన్యాకుమారి మారుతి సరస్వతమ్మ మెట్టబండప్ప దుర్గమ్మ లక్ష్మీదేవి చంద్రకళ రామాంజీనమ్మ కార్యకర్తలు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి నాటు బండి ఎడ్ల పోటీలు



రేపల్లె నవంబర్ 18 జనం రిపోర్టర్ : రైతులు ఎంతో ఇష్టంగా ఆదరించే క్రీడల్లో ఎడ్ల పోటీలు ముఖ్యమైనవని రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ మరియు స్టాంపులు శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ తెలియజేశారు సోమవారం నియోజకవర్గంలోని చెరుకుపల్లి మండలం అరుంబాక గ్రామంలో శ్రీ పోలేరమ్మ, నెల్లిమ్మ, అంకమ్మ తల్లుల ఆశీస్సులతో రాష్ట్ర స్థాయి నాటు బండి పూటి ఎడ్ల పోటీలనుఅనగాని శివప్రసాద్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎడ్ల పోటీలకు ఆదరణ ఎక్కువగా ఉండటం అభినందనీయమన్నారు రాష్ట్ర స్థాయి పోటీలు ఈ ప్రాంతాల్లో జరగడం రైతులను ఉత్సాహపరచటం మేనని ఆయన తెలియజేశారు వెంట టిడిపి రాష్ట్ర కార్యదర్శి పంతాన్ని మురళి నాయకులు తాత ఏడుకొండలు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

## పేదలకు 3 సెంట్ల స్థలాన్ని ఇవ్వాలి



**నార్పల/నవంబర్ 18(జనం రిపోర్టర్):** పేదలందరికీ 3 సెంట్ల ఇంటి స్థలాన్ని మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ మండల కార్యదర్శి గంగాధర సారధ్యంలో సిపిఐ నాయకులు స్థానిక పంచాయతీ కార్యాలయం ముందు సోమవారం ధర్నా నిర్వహించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా పేద ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు 3 సెంట్ల నివాస స్థలాన్ని, 5 లక్షలను గృహ నిర్మాణానికి మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గంగాధర, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పెద్ద పెద్దయ్య, సహాయ కార్యదర్శి చేపల రామాంజి, సీనియర్ నాయకులు సుధాకర్, గూగూడు పెద్దక్క, ఈశ్వరయ్య, సెక్సవలి, హసీనా, జ్యోతి పాల్గొన్నారు.

## విద్యార్థుల కోసం ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రం



**నార్పల/నవంబర్ 18(జనం రిపోర్టర్):** మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో అధికారులు ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. విద్యార్థుల ఆధార్ కార్డు లోని తప్పిదాలను సరి చేయుటకు, ఆపార్ కార్డు జనరేట్ లో అవుతున్న సమస్యల్ని పరిష్కారం కోసం ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆధార్ ప్రత్యేక నమోదు కేంద్రం వారం రోజులపాటు నిర్వహిస్తామని తెలిపారు. మండల విద్యాధికారి నారపరెడ్డి ఆధార్ కేంద్రాన్ని సందర్శించి, విద్యార్థుల తల్లిదండ్రుల సందేహాల్ని నివృత్తి చేశారు. విద్యార్థులకు పలు సూచనలు అందించారు. ఆధార్ నమోదు కేంద్రాన్ని ఎంపీడీవో గంగావతి, పి ఓ ఆర్ డి శైలజ రాణి ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రాన్ని సందర్శించారు.

## వీధిలైట్లు వెలగడం లేదు



**నార్పల/నవంబర్ 18(జనం రిపోర్టర్):** మండలం పరిధిలోని కేశేపల్లి గ్రామంలో వీధిలైట్లు సక్రమంగా వెలగడం లేదని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తెలిపారు. వీధిలైట్లు సక్రమంగా వెలగకపోవడం వల్ల ప్రజలు అవస్థలు పడుతున్నారని, దోమల నివారణకు పాగించేయాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శి కి సోమవారం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వినతి పత్రాన్ని అందించారు.

## జియో ట్యాగ్ తో కుస్తీ



**నార్పల/నవంబర్ 18(జనం రిపోర్టర్):** ప్రభుత్వ ఆదేశాల మేరకు సచివాలయ సిబ్బంది జియో ట్యాగ్ చేయడంలో నిమగ్నమయ్యారు. నివాస గృహాల యజమానులు అందుబాటులో లేకపోవడం ఇబ్బందికరంగా తయారైంది. బర్త్ సర్టిఫికెట్ కోసం వస్తున్న విద్యార్థులకు విఆర్వోలు, సచివాలయ సిబ్బంది జియో ట్యాగ్ చేయడం కోసం వీధిలో ఉండడం విద్యార్థులకు ఇబ్బందికరంగా తయారయింది. ప్రజలు అందుబాటులో లేకపోవడం వల్ల ఇబ్బందిగా ఉందని, సాయంకాలం లో మాత్రమే అందుబాటులో ఉంటున్నారని సచివాలయ సిబ్బంది పేర్కొంటున్నారు.

## ఇళ్ల స్థలాల కోసం సిపిఐ ఆధ్వర్యంలో అర్జీలు అందజేత



పొన్నూరు నవంబర్ 18. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా,పెదకాకాని మండలం కొప్పురావూరు గ్రామంలో సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం నివేశన స్థలాల కోసం అర్జీలను గ్రామ కార్యదర్శికి ప్రజలు అందించారు. సిపిఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ సీపీఐ, వ్యవసాయ కార్మిక సంఘం పిలుపులో భాగంగా నియోజకవర్గంలోని గ్రామాల ప్రజలు ఇళ్ల స్థలాల కోసం అర్జీలు అందించినట్లు తెలిపారు. 90శాతం దళితులు, గిరిజనులు, మైనారిటీలు, వెనుకబడిన తరగతుల వారే ఉన్నారని ఆయన పేర్కొన్నారు

## అహుడ చైర్మన్ ను కలిసిన అంకె.ఈశ్వరయ్య



**నార్పల/నవంబర్ 18(జనం రిపోర్టర్):** అనంతపురం అహుడ చైర్మన్ టిసి వరుణ్ ను జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ అంకె ఈశ్వరయ్య, జనసేన పార్టీ నాయకురాలు శశిరేఖ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అహుడ చైర్మన్ టి సి వరుణ్ కు శాలువా కప్పి, పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు



**నార్పల/నవంబర్ 18(జనం రిపోర్టర్):** మండల కేంద్రంలోని గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిని జీవన ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు గ్రంథాలయాల ప్రాధాన్యత, పరుగు పందెంలో పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు మంజుల, సీనియర్ పాఠకులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### మాచవరం మండలంలో
## ఆధార్ కేంద్రాలు ఏర్పాటు ఎంపీడీవో శ్రీనివాసరావు



**/నవంబర్ 18(జనం రిపోర్టర్):** మాచవరం మండలంలోని అన్ని గ్రామాల్లోని గ్రామ వార్డు సచివాలయంలోనూ మాచవరం లోని జిల్లా పరిషత్ హై స్కూల్ లోను ఆధార్ క్యాంపులు రెండు విడతలుగా నిర్వహించబడును మొదటి విడత ఈ నెల 19 నుండి 22వ తేదీ వరకు రెండవ విడత 26వ తేదీ నుండి 29వ తేదీ వరకు నిర్వహించబడును కనుక విద్యార్థులు మండలంలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో శ్రీనివాసరావు కోరారు

# ఘనంగా భక్త కనకదాసు జయంతోత్సవం



నార్పల/**నవంబర్ 18(జనం రిపోర్టర్):** మండల కేంద్రంలోని భక్త కనకదాసు జయంతోత్సవాన్ని కురువ సంఘం నాయకులు ఘనంగా సోమవారం జరుపుకున్నారు. భక్త కనకదాసు 523 జయంతోత్సవం సందర్భంగా భక్త కనకదాసు విగ్రహానికి పూలమాల వేసి నమస్సుమాంజలి ఘటించారు. కార్యక్రమంలో కురుబ సంఘం నాయకులు, ఎంపీటీసీ సభ్యులు జానగాని శివశంకర్ , వెంకటేశులు, వెంకటస్వామి, సతీష్, వెంకట శివ, కప్పల దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో గంగాధర్



గుడిబండ **/నవంబర్ 18(జనం రిపోర్టర్):** సోమవారం గుడిబండ మండలం పరిధిలో,దేవరహట్టి, సచివాలయలో ఎంపీడీవో గంగాధర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన హాజరు, రికార్డులను పరిశీలించి ప్రజలకు అన్ని రకాల సేవలను ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సకాలంలో పూర్తి చేయాలని సూచించారు .ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెన్నెల డిజిటల్ అసిస్టెంట్ ఓంకార్ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# 25 వ వార్డులో తెదేపా సభ్యత్వ నమోదు. ..





పొన్నూరు నవంబర్ 18. జనం రిపోర్టర్: పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఆదేశాల మేరకు సోమవారం పొన్నూరు పట్టణంలోని 25వ వార్డులో సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. తెలుగుదేశం పార్టీ మహిళ నాయకురాలు డొక్కు రమాదేవి ఆధ్వర్యంలో సభ్యత్వ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు ప్రెసిడెంట్ షేక్ అబ్దుల్లా ,సుభాని మారిష్ , కార్యకర్తలు పాల్గొన్నారు.

# నివేశన స్థలాలు ఇవ్వాలని సిపిఐ ఆందోళన






పొన్నూరు నవంబర్ 18. జనం రిపోర్టర్: భారత కమ్యూనిస్టుపార్టీ రాష్ట్ర సమితి పిలుపుమేరకు సోమవారం పొన్నూరు నివేశన స్థలాలు లేని నిరుపేదల కు స్థలాలు ఇవ్వాలని పొన్నూరులో 25వ వార్డు సచివాలయం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ధర్నాకు మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రాపూరి సుగుణ అధ్యక్షత వహించగా ఆంధ్ర ప్రదేశ్ ప్రజా నాట్యమండలి గుంటూరు జిల్లా కార్యదర్శి అరేటి రామారావు పాల్గొని మాట్లాడుతూ నివేశన స్థలాలు లేని నిరుపేదల కు పట్టణాల్లో 2. సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు ఇంటి స్థలం కేటాయించి గృహాలు నిర్మించి ఇస్తానన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాటనిలుపుకో వాలని, ఇంటి స్థలం వున్నవారికి 5లక్షలు గృహనిర్మాణానికి రుణాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.దేవరకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇచ్చిన సెంటు,సెంటున్న ర స్థలములో పేదలు ఎలానివసిస్తారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వ స్తే పట్టణాల్లో 2సెంట్లు గ్రామాల్లో 3సెంట్లు ఇస్తామన్న మాట నిలుపుకోవాలని అన్నారు.ఈకార్యక్రమంలో100మందికి పైగా మహిళలు పాల్గొన్నారు.ధర్నా లోఅయ్యప్ప,వలి, మున్నీ, మోతి, కోటేశ్వరమ్మ,, జరీనా, గౌశ, లక్ష్మి హసీనా, బేగం తదితరులు పాల్గొన్నారు. అనంతరం సచివాలయ అడ్మిన్ కు వినతి పత్రం అందించారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

**బోనస్ తో కలిపి క్వింటాలుకు మద్దతు ధర 2820 రూపాయలు చెల్లిస్తాం**

**నర్వ పిఎసిఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి**



అమరచింత (నర్వ) నవంబర్ 18 జనం రిపోర్టర్: రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం మద్దతుతో పాటు సన్నాలకు రూ,2320 ,500 బోనస్ తో కలిపి 2820 రూపాయలు చెల్లిస్తుందని నర్వ పిఎసిఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ తెలిపారు. మక్తల్ శాసనసభ్యులు డాక్టర్ శ్రీ వాకిటి శ్రీహరి ఆదేశానుసారం సోమవారం నర్వ మండల కేంద్రం పిఎసిఎస్ సెంటర్లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సన్నాలకు రూ, 500 రూపాయల బోనస్ ను ప్రతి రైతు అకౌంట్లో వారం నుండి 10 రోజుల లోపు తప్పకుండా జమ చేస్తుందని రైతులెవరు అధైర్య పడవద్దని అన్నారు, అదేవిధంగా క్వింటాల్ కు రూ,2320 రూపాయలు మద్దతు ధర ఇస్తుందని ఇట్టి మొత్తాన్ని అమ్మిన 48 గంటల లోపు రైతుల అకౌంట్లో జమ చేస్తుందని తెలిపారు. నర్వ మండలంలో 5 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని 1. నర్వ, 2. పెద్ద కడుమూరు, 3. రాయికోడ్,4. చిత్తనూర్,.5. కనుమనూరు ఈ కేంద్రాల ద్వారా రైతుల వద్లను ఆఖరి గింజ వరకు పూర్తిస్థాయిలో కొనుగోలు చేయడం జరుగుతుందని ఉన్నారు. రైతులు అధైర్యపడవద్దని, దళారుల నమ్మి మోసపోవద్దని కోరారు. దళారులను నమ్మి 2000,2100 వంద రూపాయలకు అమ్ముకొని మోసపోవద్దని, అదేవిధంగా రైతులు వడ్లను రెండు రోజులు ఆరబడితే తేమ 17 లోపు వస్తుందని సొసైటీ కి అమ్ముకోవచ్చని తెలిపారు, రైతులకు అవసరమైన గన్ని బ్యాగులు అందుబాటులో ఉన్నాయని పిఎసిఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి నర్వ మండల రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ లక్ష్మణ్ , నాగన్న గారి శ్రీనివాస్ రెడ్డి, కృష్ణారెడ్డి,నర్వ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు డబ్బుల కోసం ప్రజలను పీడిస్తే సహించేది లేదు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హెచ్చరిక



జీలుగుమిల్లి/**నవంబర్ 18(జనం రిపోర్టర్):** ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్యక్రమానికి ఎంపీ పుట్ట మహేష్ కుమార్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పోలవరం నియోజకవర్గ పరిధిలో అధికారులు ఎవరైనా డబ్బుల కోసం ప్రజలను పీడిస్తే ఉపేక్షించేది లేదని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని అనంతరం జరిగిన కార్యకర్తలు, నాయకుల ఆత్మీయ సమావేశంలో ఎంపీ మహేష్ కుమార్ ప్రసంగించారు. అధికారులు ఇష్టం వచ్చినట్లు పనిచేస్తే శాఖపరమైన చర్యలు తప్పవని ఎంపీ మహేష్ కుమార్ హెచ్చరించారు. ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే తన దృష్టికి తీసుకురావాలని ఎంపీ సూచించారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తున్నట్లు ఎంపీ తెలిపారు. త్వరలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిని కలిసి నిర్వాసితుల సమస్యలు వివరిస్తానని ఎంపీ పేర్కొన్నారు. సంబంధించిన సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా ఒక కమిటీ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నట్లు ఎంపీ వెల్లడించారు. పోలవరం నియోజకవర్గం పరిధిలోని రహదారులను అభివృద్ధి





చేయడానికి తనకు కొంత సమయం ఇవ్వాలని, వచ్చే ఏడాది నాటికి రహదారులన్ని నూతన శోభ సంతరించుకుంటాయని ఎంపీ తెలిపారు. జీలుగుమిల్లి ప్రాంతంలో ఆయుధ కర్మాగారం ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే స్థానికులకు 3 వేల ఉద్యోగాలు, ఇతర ప్రాంతాల రూ .2 వేల కోట్ల అంచనా వ్యయంతో చేపట్టే ఈ ప్రాజెక్టు వెళ్లిపోతే పోలవరం నియోజవర్గంలో అభివృద్ధి కుంటుపడుతుందని ఎంపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు సుంకవల్లి సాయి కృష్ణ, ఎంపిటిసి నాలి శ్రీను, ఉండవల్లి సోమ సుందరం, కారపాటి శ్రీనివాసరావు, నందికోవల వీర్రాజు, సురేష్ రెడ్డి, పద్దం వెంకటకృష్ణ, టిడిపి నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# రామగుండం నలుగురు మహిళా కార్పోరేటర్ల పై పోలీసు ఉన్నతాధికారి అసభ్య పదజాలంతో మాట్లాడటంపై మాజీ మంత్రి కొప్పుల అగ్రహం....



రామగుండం/**నవంబర్ 18(జనం రిపోర్టర్):** గోదావరిఖని బిఆర్ఎస్ కార్యాలయంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్ మీడియా సమావేశం.ఈ సందర్భంగా మాజీ కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ..రాష్ట్రంలో ఎన్నడూ చూడని పాలన కాంగ్రెస్ పాలిస్తుంది.!తెలంగాణ రాష్ట్రంలో పోలీసు రాజ్యం నడుస్తుంది, స్థానికంగా ఎమ్మెల్యే అండతో పోలీసులే ప్రభుత్వం నడుపుతున్నారు.న్యాయాన్ని రక్షించాల్సిన పోలీసులు అన్యాయం వైపు నిలుస్తున్నారు. రామగుండం నలుగురు మహిళా కార్పోరేటర్ల పై పోలీసు ఉన్నతాధికారి అసభ్య పదజాలంతో మాట్లాడడం దారుణం ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాం,హైడ్రా పేరిట హైదరాబాద్ లోనే కాకుండా రామగుండంలో తిలక్ నగర్, లక్ష్మీనగర్, చౌరస్తాలో నిరు పేదల సంబంధించిన కట్టడాలు అక్రమంగా కూల్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణనగర్ లోని డిప్యూటీ మేయర్ పై పెట్రోల్ పోస్తే, పోలీసులకు కంప్లైంట్ చేస్తే ఆ వ్యక్తి పై పోలీసులు కేసు నమోదు చేయలేదు,ఎంత దారుణం అంటే పూర్తిగా స్థానిక ఎమ్మెల్యే కనుసన్నలలో పోలీస్ యంత్రాంగం నడుస్తున్నది.రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా లేదా అనే అనుమానాలు వస్తున్నాయి. ఈ కూల్చడం పై సింగరేణి, మున్సిపల్ అధికారులు సమాధానం చెప్పడం లేదు,బిఆర్ఎస్ కార్పొరేటర్ అనే ఒకే ఒక్క కారణంతో సిరి ఫంక్షన్ హాల్ కూల్చివేశారు.హైకోర్టు నుండి స్తే ఆర్డర్ వున్న కుట్రపూరితంగా కూల్చివేశారు అని అగ్రహం వ్యక్తం చేశారు.

# నామమాత్రంగా బీటీ రోడ్డు మరమ్మతు పనులు



అమరచింత వనపర్తి జిల్లా నవంబర్ 18 జనం రిపోర్టర్: అమరచింత మండల కేంద్రం నుండి కొంకనివానిపల్లి గ్రామం వరకు గతుకులమైన బీటీ రోడ్డుకు మరమ్మతు పనులు జరుగుతున్నాయి. మరమ్మతు పనుల కోసం ప్రభుత్వం తొమ్మిది లక్షల రూపాయలు మంజూరు చేసింది. కాంట్రాక్టర్ ఈ పనులను నామమాత్రంగా చేపడుతున్నారు. చేపట్టే పనులు పూర్తిగా నాసిరకంగా ఉన్నాయని పట్టణ ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. మరమ్మతుల కోసం 9 లక్ష రూపాయలు కేటాయించగా అరకొర పనులు కేటాయించి కాంట్రాక్టర్ చేతులు దులుపుకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు ప్రభుత్వ ధన వృధా కాకుండా ఈ పనులను పర్యవేక్షించి సంబంధిత కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు.

# పొన్నూరు పి జి ఆర్ ఎస్ కు అర్జీలు నిల్..



పొన్నూరు నవంబర్ 18. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ఒక్క అర్జీ కూడా రాలేదని తహసిల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ ఒక ప్రకటనలో మీడియాకు తెలిపారు. పొన్నూరు మండలంలో 29 గ్రామాలు,32 మున్సిపల్ వార్డులు ఉన్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజలు సమస్యల పై అర్జీలు ఇవ్వటానికి విముఖంగా లేరని సోమవారం జరిగిన కార్యక్రమంలో తేటతెల్లమైంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం జిల్లా, మండల హెడ్ క్వార్టర్లలో నిర్వహిస్తున్న కార్యక్రమం ఇది. సోమవారం నిర్వహించిన కార్యక్రమానికి ఒక్క అర్జీ రాకపోవడం పై అధికారులు అర్జీలను సత్వరమే పరిష్కరించటం వలన ప్రజలకు సమస్యలు లేవా?.. అర్జీలు ఇచ్చిన అధికారులు సమస్యలు పరిష్కరించటం లేదనా?.. సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# రేషన్ దుకాణాలకు దరఖాస్తులు చేసుకోవాలి

రేపల్లె నవంబర్ 18 జనం రిపోర్టర్ : రేపల్లె డివిజన్ పరిధిలోని 46 రేషన్ దుకాణాలకు అర్హులేనవారు ధరకాస్తు చేసుకోవాలని అర్ డి ఓ రామలక్ష్మి తెలియజేశారు . సోమవారము ఆమె మాట్లాడుతూ దరఖాస్తులకు ఆకరు తేదీ ఈ నెల 28 తేదీ స్కుటిని అని తెలియజేశారు 30 వతేది హాల్ టికెట్లు పంపిణీ డిశం బర్ 2 రాత పరీక్ష జరుగుతుందని తెలిపారు. డిసెంబర్ 6వ తేధి అర్హుల జాబితాను విడుదల కానుంది అని తెలియజేశారు కళీల వివరాలు .రిజర్వేషన్ వివరాలు కర్యాలయంవద్ద నో టీ స్ బోర్డు లో వుందని తెలియజేశారు

# నభూతో.. నా భవిష్యతిగా కార్తీక పౌర్ణమి వేడుకలు







నార్పల/**నవంబర్ 18(జనం రిపోర్టర్):** మండల కేంద్రంలోని శివాలయంలో కార్తీక మాసం 3వ సోమవారం ఘనంగా కార్తీక మాసం వేడుకలు అత్యంత వైభవపేతంగా, నాభుతో.. నా భవిష్యత్తు అన్నట్టుగా ఘనంగా జరిగాయి. శివునికి అత్యంత ప్రీతిపాత్రమైన మాసం కార్తీక మాసం, అందులో సోమవారం శివునికి అత్యంత ప్రీతిపాత్రమైన రోజు కాబట్టి భక్తాదులు అశేష భక్తాదులో శివాలయాన్ని దర్శించి మొక్కులు చెల్లించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హర హర మహాదేవ శంభో.. నినాదాలతో ఆలయ ప్రాంగణం మార్మోగిపోయింది. ఆలయంలో సాంస్కృతిక కార్యక్రమాలు భక్తాదులను అలరించాయి. ఆలయ పరిసరాలు భక్తాదులతో కిక్కిరిసిపోయాయి. అశేష ఆపాల గోపాలం శివాలయాన్ని దర్శించి మూల విరాట్ ను దర్శించుకొని భక్తిపార్వశ్యంలో మునిగిపోయారు. ఆలయ అర్చకులు భక్తాదులకు తీర్థ ప్రసాదాలను అందించారు.

# పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తాం ఎంపీ పుట్టా మహేష్ కుమార్



టి నరసాపురం/**నవంబర్ 18(జనం రిపోర్టర్):** ఏలూరు జిల్లా టి.నరసాపురం మండలం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్యక్రమానికి హాజరైన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలవరం నియోజకవర్గం పరిధిలో అధికారులు ఎవరైనా డబ్బుల కోసం ప్రజలను పీడిస్తే ఉపేక్షించేది లేదని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హెచ్చరించారు. టి.నరసాపురంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సోమవారం ఎంపీ మహేష్ కుమార్ ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యకర్తలు, నాయకుల ఆత్మీయ సమావేశంలో ఎంపీ మహేష్ కుమార్ ప్రసంగించారు. అధికారులు ఇష్టం వచ్చినట్లు పనిచేస్తే శాఖపరమైన చర్యలు తప్పవని ఎంపీ మహేష్ కుమార్ హెచ్చరించారు. కార్యకర్తలు ఎవరైనా నాయకులు, ఆధికారులకు ఒక్క రూపాయి ఇవ్వకుండా పని చేయించుకోవాలని ఎంపీ సూచించారు. ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే తన దృష్టికి తీసుకురావాలని ఎంపీ సూచించారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తున్నట్లు ఎంపీ తెలిపారు. త్వరలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిని కలిసి నిర్వాసితుల సమస్యలు వివరిస్తానని



ఎంపీ పేర్కొన్నారు. జీలుగుమిల్లి ప్రాంతంలో ఆయుధ కర్మాగారం ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే స్థానికులకు 3 వేల ఉద్యోగాలు, ఇతర ప్రాంతాల వారికి మరో రెండు వేల మందికి ఉద్యోగాలు వచ్చే వీలుందని ఎంపీ తెలిపారు. పోలవరం నియోజకవర్గం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ గౌడ్, మాజీ జడ్పిటిసి చలపతిరావు, మాజీ గ్రంథాలయ చైర్మన్ శ్రీరామ్ మూర్తి, మాజీ ఎంపీపీ సేలం వెంకటేశ్వరరావు, సూర్యనారాయణ, వెంకటేశ్వరరావు, నారాయణ, రామారావు, రాంబాబు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మియాపూర్ లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఎగ్జామ్ కిట్లు పంపిణీ చేసిన మియాపూర్ కమ్మ సంఘం.....





శేరిలింగంపల్లి,నవంబర్18 (జనం రిపోర్టర్): చేతన ఫౌండేషన్ చైర్మన్ వేనిగళ్ళ రవికుమార్ సహకారంతో వారి జన్మదిన సందర్భంగా మియాపూర్ ప్రభుత్వ పాఠశాలల్లో అనగా మియాపూర్ ఈ సేవ రోడ్ లోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో మరియు మహబూబ్ మక్త లోని జిల్లా పరిషత్ హైస్కూలు విద్యార్థినీ విద్యార్థులకు ఎగ్జామ్ కిట్టు ఇవ్వడం జరిగినది.పరీక్షలకి వెళ్లేటప్పుడు వారికి కావలసిన ఎక్సమ్ ప్యాడ్, పెన్ను,పెన్సిల్ తదితర సామాగ్రిని ఎగ్జామ్ కిట్టు గా చేసి సుమారు 350 మంది పదవ తరగతి చదివే విద్యార్థినీ విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది.అమెరికాలోని పోర్ట్ ల్యాండ్ లో నివాసం ఉండే ప్రవాస భారతీయులు వెనిగళ్ళ రవికుమార్ కి విద్యార్థిని,విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు ఈ సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మియాపూర్ కమ్మ సంఘం అధ్యక్షులు లీలా ప్రసాద్,కమ్మ సంఘం అధ్యక్షులు డి ఎస్ ఆర్ కె ప్రసాద్,ప్రధాన కార్యదర్శి పరమేష్,మియాపూర్ ప్రముఖులు గంగాధర్,కమ్మ సంఘం కార్యదర్శులు రాజేంద్రప్రసాద్,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# చెక్ పోస్ట్ వద్ద 24/7 పగడ్బందీగా తనిఖీలు...

**అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ తనిఖీ చేసిన రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్....**



రామగుండం/**నవంబర్ 18(జనం రిపోర్టర్):** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కోటపల్లి మండలం రాపాన్ పల్లి అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ ను గత కొద్దీ రోజులుగా ఏర్పాటు చేయడం జరిగింది. ఉన్నత అధికారులు విజిట్ లో భాగంగా ఈరోజు రామగుండం పోలీస్ కమిషనర్ మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఐపిఎస్., తో కలిసి అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ ను తనిఖీ చేసి అక్కడ విధుల్లో ఉన్న పోలీసులు అప్రమత్తంగా ఉంటూ, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ సూచించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. చెక్ పోస్ట్ లో ఇద్దరు ఎస్ఐ లు పోలీస్ సిబ్బంది ఆయుధాలను కలిగి 24/7 పగడ్బందీగా అప్రమత్తంగా ఉంటూ వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించి అక్రమంగా డబ్బు, మద్యం, బంగారం, ప్రజలను ప్రలోబాలకు గురి చేసే విలువైన వస్తువులు తరలిస్తుంటే పట్టుకోవడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు 4 లక్షల విలువ చేసే మద్యం ను పట్టుకోవడం జరిగింది అన్నారు. అదేవిధంగా పక్క రాష్ట్రాల నుండి ధాన్యం రవాణా కాకుండా సివిల్ సప్లై వారు చెక్పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగింది. సంయుక్తంగా మహారాష్ట్ర నుండి ధాన్యం వాహనాలు వస్తే వాటిని తనిఖీ చేసి సివిల్ సప్లై అధికారుల ఆదేశాల మేరకు, వాటిని తిరిగి





పంపించడం జరిగింది అన్నారు. అనంతరం వాహన తనిఖీల సమయంలో వివరాలు నమోదు చేసిన రిజిస్టర్ ను పరిశీలించడంతో పాటు, వాహనాల తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహారించండంతో పాటు, వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఐపిఎస్., అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, ఎస్ఐ సుబ్బారావు, వెంకట కృష్ణ,తదితరులు ఉన్నారు.

## మహారాష్ట్ర ఎన్నికల సందర్భంగా రాజురా నియోజకవర్గంకు వెళ్తున్న రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు....

### మీడియా సమావేశం నిర్వహించిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్....

### మహారాష్ట్ర లో గెలిసేది కాంగ్రెస్ పార్టీనే....




రామగుండం/**నవంబర్ 18(జనం రిపోర్టర్):** గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో గౌరవ రవాణా శాఖ మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ గారు మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ... కేటీఆర్ మహారాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయద్దు




అంటున్నారు. అంటే బీజేపీకి ఓటు వేయు అంటున్నారు. బీజేపి కి దోస్తీ ఎవ్వరు తెలంగాణ లో బి.ఆర్.యెస్ పార్టీయే కదా...! బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారికి అవగాహన ఉందో లేదో తెలియడం లేదు ఎందుకంటే పదే పదే కేటీఆర్ అక్కారుకురాని ఆరోపణలు తరచూ కాంగ్రెస్ పార్టీ మీద చేయడం చేస్తున్నారు.కేటీఆర్ గత 10 సంవత్సరాల మీ ప్రభుత్వం పాలనలో బీజేపీ పార్టీకి తెలంగాణ లో అండదండలు అందించి తెలంగాణ దృహులు మీరు కదా...? అని మీడియా సమావేశంలో తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు ,వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

## మాజీ జడ్పిటిసి కుమారుడు వివాహానికి హాజరైన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



జీలుగుమిల్లి/**నవంబర్ 18(జనం రిపోర్టర్):** ఏలూరు జిల్లా జిలుగుమిల్లి మండలం మాజీ జడ్పిటిసి సభ్యులు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గడ్డమనుగు. రవి కుమార్ ప్రధమ కుమారుని



వివాహ వేడుకలు హాజరైన సందర్భంగా పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించండం జరిగింది .. ఈ కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గం కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు...

## గుర్తు తెలియని వ్యక్తి మృతి..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 18 (జనం రిపోర్టర్): వికారాబాద్ జిల్లా కేంద్రంలో వెంకటేశ్వర కాలనీ కమాన్ సమీపంలో విజయ బేకరీ ముందు మెట్లపై ఒక గుర్తు తెలియని వ్యక్తి రాత్రి నుండి చల్ల చలికి రాత్రంతా అక్కడ కూర్చొని ఉండి అక్కడే మృతి చెందాడని స్థానికులు వికారాబాద్ పట్టణ పోలీసులకు సమాచారం ఇచ్చిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న వికారాబాద్ పోలీసులు మృతి చెందిన వ్యక్తిని వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.. మృతి చెందిన వ్యక్తి దగ్గర ఎలాంటి ఆధార్ కార్డు అడ్రస్ లేదు... మృతుని ఒంటిపై బూడిద రంగు ప్యాంటు తెల్లచొక్కా కుడి చేతికి ఎర్ర దారం ఉంది.. మృతుడిని ఎవరైనా గుర్తుపట్టినట్లయితే వికారాబాద్ పోలీసులను సంప్రదించగలరు. వికారాబాద్ పట్టణ సీఐ 8712670030 ఎస్సై 8712670031 సంప్రదించగలరు.

## సాధారణ బదిలీల్లో భాగంగా పరిగి డి.ఎస్.పి బదిలీ



### జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, ఐపీఎస్..!!

వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 18 (జనం రిపోర్టర్): వికారాబాద్ జిల్లా పరిధిలోని పరిగి డిఎస్పీ కరుణసాగర్ రెడ్డిని సాధారణ బదిలీలలో భాగంగా డీజీపీ ఆఫీస్ కి అటాచ్ చేస్తూ డీజీపీ జితేందర్ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది అని జిల్లా ఎస్పీ తెలియజేయడం జరిగింది.

పరిగి డీఎస్పీగా శ్రీనివాస్ బదిలీపైన రావడంజరిగింది.

## యువత స్వయంఉపాధితో రాణించాలి

### మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ. సుధాకర్ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 18 (జనం రిపోర్టర్): వికారాబాద్ మున్సిపల్ లోని అఫ్సార్ జంగ్ బాగ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన రహీం డిజిటల్ ఫోటో స్టూడియో ప్రారంభించిన వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ సుధాకర్ రెడ్డి ఈ సందర్భంగా యువత చెడుమార్గంలోకి వెళ్లకుండా ప్రతి ఒక్కరు వివిధ రంగాల్లో తమ ప్రతిభని కనబర్చి ఉన్నత స్థాయికి ఎదగాలని గాంధీ గారి బాటలో నడుస్తూ ప్రతి ఒక్కరు సమాజ సేవ మరియు న్యాయం, ధర్మం, అహింస సూత్రాలు పాటించి గౌరవంగా జీవించాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువనాయకుడు శ్రీనివాస్ ముదిరాజ్, రహీం,కరీం, విజయ్ కుమార్.మహేష్ సతీష్ ప్రశాంత్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణిలో కార్బన్ డయాక్సైడ్ నుండి మిథనాల్ తయారీ ప్లాంట్ ఏర్పాటు...

రామగుండం/**నవంబర్ 18(జనం రిపోర్టర్):** సింగరేణిలో కార్బన్ డయాక్సైడ్ నుండి మిథనాల్ తయారీ ప్లాంట్ ఏర్పాటు దేశంలోనే తొలి ప్రయోగాత్మక ప్లాంట్ రోజుకు 500 కేజీల కార్బన్ డయాక్సైడ్ నుండి 180 కేజీల మిథనాల్ తయారీ కోల్ ఇండియా మరియు ప్రైవేట్ సంస్థలతో కలిసి ఏర్పాటు ప్రయోగం సఫలం అయితే భారీ మిథనాల్ యూనిట్ స్థాపనకు సంసిద్ధం డిసెంబరు 31 నాటికి పూర్తి : సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ సింగరేణి భవన్, నవంబర్ 18,2024న.పర్యావరణహిత చర్యలకు పెట్టింది పేరుగా ఉన్న సింగరేణి సంస్థ మరో వినూత్న వ్యాపార విస్తరణ ఆవిష్కరణకు రంగం



సిద్ధమైంది. దేశంలోనే మొట్టమొదటిసారిగా కార్బన్ డయాక్సైడ్ వాయువు నుంచి మిథనాల్ ను ఉత్పత్తి చేసే ప్రయోగాత్మక ప్లాంటును సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం ఆధారంగా కంపెనీ ఏర్పాటు చేస్తోంది. సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో బొగ్గును మండించగా వెలువడే వాయువు నుండి రోజుకు 500 కేజీల పరిమాణం గల కార్బన్ డయాక్సైడ్ ను సేకరించి, దీనిని హైడ్రోజన్ వాయువుతో కుదింపు చేసి, చివరిగా మిథనాల్ ద్రవాన్ని పొందే ప్రక్రియను ఈ ప్లాంట్ లో చేపట్టనున్నారు. ఈ ప్రయోగాత్మక ప్లాంట్ నిర్మాణం ఇప్పటికే ప్రారంభమైందని, డిసెంబర్ 31 నాటికి పూర్తవుతుందని సంస్థ ఛైర్మన్, ఎండీ శ్రీ ఎన్.బలరామ్ తెలియజేశారు. ఈ త్వరలో రాష్ట్ర ప్రభుత్వ అనుమతితో లాంఛనంగా ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో బొగ్గు మండించగా వచ్చే కర్బన ఉద్గారాలను 99.9 శాతం వరకు వాతావరణంలో కలవకుండా నివారించడం కోసం ఇ.ఎస్.పీ. (ఎలక్ట్రో స్టాటిక్ ప్రెసిపిటేటర్స్) ను నెలకొల్పడం జరిగిందన్నారు. ఈ విధానంలో చివరిగా వాతావరణంలోకి



అనుమతించబడిన వాయువు నుండి మాత్రమే ఈ కార్బన్ డయాక్సైడ్ వాయువును స్వీకరించడం జరుగుతుందన్నారు. థర్మల్ పవర్ ప్లాంట్ చిమ్నికి అనుబంధంగా ఈ ప్రయోగాత్మక ప్లాంట్ నిర్మాణం జరుగుతోందన్నారు.పూర్తయిన సివిల్

### నిర్మాణాలు: ఈనెలలో యంత్రాల ఏర్పాటు :

కార్బన్ డయాక్సైడ్ నుండి మిథనాల్ తయారు చేసే ప్లాంట్ లో ఇప్పటికే సివిల్ నిర్మాణాలు పూర్తయ్యాయి. వీటిలో కార్బన్ డైయాక్సైడ్ను సంగ్రహించే యూనిట్ ను, హైడ్రోజన్ జనరేషన్ యూనిట్ ను, కంప్రెషన్ యూనిట్ ను, మిథనాల్ డిస్టిలేషన్ యూనిట్ ను ఏర్పాటు చేయనున్నారు. ఈ యంత్ర విభాగాలలో కొన్ని ఇప్పటికే నిర్మాణ ప్రాంతానికి చేరుకోగా మరికొన్ని ఈ నెలాఖరుకు చేరుకోనున్నాయి.

### సింగరేణి సౌజన్యంతో, నిర్మాణ సారథ్యంలో :

సింగరేణి సౌజన్యంతో, నిర్మాణ సారథ్యంలో కోల్ ఇండియా అనుబంధ రీసర్చ్ యూనిట్ అయిన సీఎం పిడిఐఎల్ వారి ఆర్థిక సహకారంతో, ఈ ప్లాంట్ నిర్మాణం చేపట్టడం జరిగింది. నిర్మాణ బాధ్యత, ప్లాంట్ నిర్వహణను బెంగళూరుకు చెందిన జవహర్లాల్ నెహ్రూ సెంటర్ ఫర్ అడ్వాన్స్డ్ సైంటిఫిక్ రీసెర్చ్, బ్రెత్ అప్లైడ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి అప్పగించడం జరిగింది. ఈ ప్లాంట్ నిర్మాణానికి సుమారు 20 కోట్ల రూపాయల ఖర్చు కానుంది.

### మిథనాల్ తో బహువిధ వ్యాపార ప్రయోజనాలు

ఈ ప్రయోగాత్మక ప్లాంటు ప్రారంభమైన తర్వాత రోజుకు 180 కేజీల మిథనాల్ తయారు జరగనుంది. ప్రస్తుతం దీనిని ఎవరికీ విక్రయించ బోవడం లేదు. ప్రయోగం విజయవంతం అయితే పెద్ద ఎత్తున మిథనాల్ ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి సింగరేణి సంసిద్ధంగా ఉంది. మిథనాల్ ను ఎరువుల తయారీలో, అక్రిలిక్ ప్లాస్టిక్, సింథటిక్ ఫైబర్ వస్త్రాల తయారీలో, ప్లైవుడ్, పెయింట్స్ తయారీలో కూడా విస్తృతంగా వినియోగిస్తారు. కనుక వ్యాపార విస్తరణ చర్యలో భాగంగా



పెద్ద ఎత్తున మిథనాల్ ప్లాంట్ ఏర్పాటు చేసి, ఈ మిథనాల్ ను వివిధ పరిశ్రమలకు సింగరేణి సంస్థ అమ్ముకునే అవకాశం ఉంది. దేశీయ అవసరాల కోసం వినియోగిస్తున్న 120 మిలియన్ టన్నుల మిథనాల్ లో దాదాపు 80 మిలియన్ టన్నులను ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాం. దేశీయంగా ఉత్పత్తి దిశగా ఈ ప్రయోగాత్మక ప్రాజెక్టు విజయవంతం అయితే అది భవిష్యత్లో ఏర్పాటు చేసే ప్లాంట్ల ద్వారా దేశానికి ఎంతో ఆర్థికంగా ఎంతో లబ్ధి చేకూర్చే అవకాశాలు ఉన్నాయి.

## మెడికల్ ఆఫీసర్లకు ఫార్మసిస్టులకు , స్టాఫ్ నర్స్ లకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి .అన్న ప్రసన్న కుమారి....

రామగుండం /**నవంబర్ 18(జనం రిపోర్టర్):** పెద్దపల్లి ప్రపంచ ఆంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ వారోత్సవాలను (18 నుండి 24 నవంబర్ 2024) పురస్కరించుకుని, సోమవారం సమగ్ర జిల్లా అధికారుల సముదాయము పెద్దపల్లి లోని సమావేశ మందిరం నందు మెడికల్ ఆఫీసర్లకు ఫార్మసిస్టులకు , స్టాఫ్ నర్స్ లకు అవగాహన కార్య క్రమమును నిర్వహించడం జరిగినదని, డాక్టర్ జి .అన్న ప్రసన్న కుమారి , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పెద్దపల్లి తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య అధికారి మాట్లాడుతూ.. అంటీ-మైక్రోబియల్ రెసిస్టెన్స్ (ఏఎంఆర్) అనగా సూక్ష్మజీవులు (బ్యాక్టీరియా, వైరస్లు, ఫంగస్, పరాన్నజీవులు) ఇన్ఫెక్షన్లను నయం చేయడానికి ఉపయోగించే మందులకు నిరోధకతను పెంచుకోవడాన్ని అంటీ-మైక్రోబియల్ రెసిస్టెన్స్ (ఏఎంఆర్) అంటారని అన్నారు.

### ఏఎంఆర్ రకాలు:

1. బ్యాక్టీరియల్ రెసిస్టెన్స్ (ఉదా: ఎంఆర్ఎస్ఎ, టీబీ), 2. వైరల్ రెసిస్టెన్స్ (ఉదా: హెచ్ఐవీ, ఇన్ఫ్లుయెంజా), 3. ఫంగల్ రెసిస్టెన్స్ (ఉదా: క్యాండిడా), 4. పరాన్నజీవుల నిరోధకత (ఉదా: మలేరియా), ఏఎంఆర్ కారణాలు: 1. అంటీమైక్రోబియల్స్ వినియోగం ఎక్కువగా ఉండటం 2. సరిపడని మోతాదు మరియు చికిత్స కాలం 3. కొత్త అంటీమైక్రోబియల్స్ అభివృద్ధి లేకపోవడం 4. ఇన్ఫెక్షన్ నియంత్రణ పద్ధతులు మొదలగునవి ఉంటాయని అన్నారు. ఈ సమస్య నివారణకు




సరైన ఆంటీ మైక్రోబియల్ లను వాడడం, టీకాల కార్యక్రమం, ఇన్ఫెక్షన్ల నివారించే కార్యక్రమం , స్టీవార్డ్ షిప్ ప్రోగ్రాములు , ఆంటీ మైక్రో బియాల్ పైన రీసెర్చ్ , అభివృద్ధి కార్యక్రమాలు జరుగుచున్నవని అన్నారు. అందుకే వీటి పైన ప్రాథమిక వైద్యములో భాగస్వాములైన డాక్టర్లు ఫార్మసిస్టులు, స్టాఫ్ నర్స్ లకు ఈ రోజు అవగాహన కల్పించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.వి సుధాకర్ రెడ్డి ప్రోగ్రాం ఆఫీసర్ (టీబి), డాక్టర్ బి కిరణ్ కుమార్ ప్రోగ్రాం ఆఫీసర్ (చైల్డ్ హెల్త్ ఇమ్యునైజేషన్ , ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## డిసెంబర్ 4వ తేదీన జరగనున్న సిపిఐ ఎంఎల్ లిబరేషన్ ప్రజా హక్కుల సభను విజయవంతం చేయాలి....



కాకినాడ జిల్లా, జగ్గంపేట, జనం రిపోర్టర్ ,నవంబర్ 18: డిసెంబర్ 4వ తేదీన విజయవాడలోని జింఖానా గ్రౌండ్స్ లో జరగనున్న సిపిఐ ఎంఎల్ లిబరేషన్ ప్రజా హక్కుల సభను విజయవంతం చేయాలని సిపిఎంఎల్ లిపరేషన్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఏగుపాటి అర్జునరావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సోమవారం జగ్గంపేట మెయిన్ రోడ్డు పై ప్రచార ర్యాలీ నిర్వహించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూపర్ సిక్స్ మాత్రమే కాదు ప్రజలు కోరే పీపుల్ సిక్స్ కూడా సాధిద్దాం, తెలుగు నేల నుంచి మత రాజకీయాలను తరిమేద్దాం, పోరాటాలతోనే నిజమైన ప్రజా ప్రతిపక్షం నిలబెడదాం అంటూ నినాదాలు చేశారు.గత వైసిపి ప్రభుత్వం అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలను విమరిస్తూ సూపర్ 6 పేరుతో ఆరు ప్రధాన జనాకర్షక పధకాలను వాగ్దానం చేసి టిడిపి జనసేన బిజెపిల కూటమి అధికారంలోకి వచ్చింది. ప్రజలు పథకాలతో పాటు రాష్ట్ర అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనతో ఉపాధి అవకాశాలు పెరుగుతాయనే నమ్మకంతో కూటమికి ఓటు వేయడం జరిగింది. కాని, కార్పోరేట్ బాసులకు నమ్మిన బంటుగా ఉంటూ "ఆంధ్ర సి.ఇ.ఒ" గా పేరు తెచ్చుకున్న చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం మరోసారి తన మోసకారి నైజాన్ని నెమ్మదిగా బయటపెడుతుందన్నారు. వైసిపి ప్రభుత్వం 22 మంది ఎం.పిలను గెలిచి కూడా కేంద్రంలోని బిజెపికి లోపాయికారిగా మద్దతు ఇచ్చింది. సి.ఎ.ఎ,ఎన్.ఆర్.సి విషయంలో, మూడు వ్యవసాయ నల్లచట్టాలు, కార్మిక చట్టాలన్ని రద్దు చేసి తెచ్చిన 4 లేబర్ కోడ్లుకానీ, రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ చేసిన ఏ పనిని కూడా పార్లమెంటులో వ్యతిరేకించకుండా మిన్నకుండి పోయింది. అధికారం కోల్పోయిన తరువాత కూడా కేసుల భయంతో బిజెపి ఆర్.ఎస్.ఎస్ అఘాయిత్యాలపై నోరెత్తలేని పరిస్థితిలో ఉందన్నారు. కాబట్టి ఈ రాష్ట్రంలో ప్రతిపక్షం లేకుండా పోయింది. అందు. కోసమే సి.పి.ఐ.యం.యల్ లిబరేషన్ పార్టి పేద మద్య తరగతి ప్రజలు, కార్మికులు, రైతులు, విద్యార్థులు, మహిళలు, యువత అనుభవిస్తున్న వాస్తవ సమస్యలపై "ఆరు" డిమాండ్ల లేవనెత్తి "పీపుల్స్ సిక్స్" పేరుతో ఉద్యమాన్ని చేపట్టింది.


ఏమిటి ఈ "పీపుల్స్ సిక్స్"?

అధికారంలోకి రావడం కోసం ఎన్నికల సందర్భంగా చంద్రబాబు ప్రభుత్వం "సూపర్ 6" పేరుతో కొన్ని ప్రజా కర్షక పధకాలను ప్రకటించింది. మహిళలకు ఉచిత బస్సు, యువతకు నిరుద్యోగ బృతి, ప్రతి నెల మహిళలకి 1500 రూపాయలు బృతి లాంటి వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి 4 నెలలు దాటినప్పటికీ ఇంకా ఆ పధకాల అమలు ఊసెత్తడం లేదు. చంద్రబాబు దృష్టంతా కార్పోరేట్ కంపెనీలను, కాంట్రాక్టర్లను, విద్యా-వైద్య రంగ మాఫియాలను సంతృప్తి పర్చడంపైనే ఉంది తప్ప వ్యవసాయ కూలీలు, రైతులు, కార్మికులు, మధ్య తరగతి ప్రజల సమస్యలు తీర్చడం పై లేదు. అందుకే సి.పి.ఐ. యం.యల్ లిబరేషన్ పార్టీ ప్రజా పోరాటాలనే ప్రతిపక్షంగా నిలబెట్టాలని కోరుకుంటుంది. ప్రజల్ని ఆకర్షించడానికి పెట్టిన పథకాలు మాత్రమే కాక ప్రజలు కోరుకుంటున్న ఆరు ప్రధాన డిమాండ్లను ముందుకు తెచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో జగ్గంపూడి రాజు, నాగులపల్లి రమణ, రోబ్బల శంకరమ్మ, మురద మంగమ్మ తదితరులు పాల్గొన్నారు..

## నేడు అమరచింతలో ఊరడమ్మ ఉత్సవాలు



అమరచింత వనపర్తి జిల్లా నవంబర్ 18 జనం రిపోర్టర్: అమరచింత పట్టణంలోని శ్రీకృష్ణ నగర్ లో వెలిసిన ఊరడమ్మ ఉత్సవాలు నేడు దేవాలయం దగ్గర జరుగుతాయని ఆలయ నిర్వాహకులు ఉప్పరి వెంకటన్న, తాటికొండ రమేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఉదయం ఆలయంలో అమ్మ వారికి అభిషేకాలు తదనంతరం పట్టణ ప్రజలు అమ్మవారికి నైవేద్యాలు సమర్పించాలని కోరడమైనది. పట్టణ ప్రజలు ఊరెడమ్మ దేవాలయం దర్శించుకుని అమ్మవారికి మొక్కులు చెల్లించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని నిర్వాహకులు కోరారు. అలాగే అమ్మవారికి నేడు ఉదయం 6 గంటలకు అభిషేకం అమ్మవారికి నైవేద్యాలు సమర్పించే వారు సమర్పించాలని నిర్వాహకులు తెలిపారు.



## గ్రీవెన్స్ లో దివ్యాంగుల సమస్యల గురించి అధికారులతోమాట్లాడుతున్న సులోచన రాణి, ఉలిచి కోటేశ్వరరావు



నవంబర్ 18 పొదిలి జనం రిపోర్టర్ : ప్రకాశం జిల్లా %ూ్రా శీటటఱవెవ% లో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో దివ్యాంగులా సమస్యల కొరకు గ్రీవెన్స్ లో అధికారి గారితో మాట్లాడుతున్న మీ సులోచన రాణి , ఉలిచి కోటేశ్వర రావు . దీనికి నిదర్శనం అధికారులే వికలాంగుల వద్దకు వచ్చి సమస్యలు తెలుసుకుంటున్నారు అనేదానికి నిదర్శనం ..... ఇంకా చాలామందికి ఇది కనువిప్పు కలగాలి అని కోరుకుంటున్న జాతీయ విభిన్న ప్రతిభావంతులకు హక్కుల సాధన ట్రస్ట్ మక్కేన సులోచన రాణి

## టీటీడీ ధర్మకర్తల సమావేశంలో పాల్గొన్న టీటీడీ బోర్డు సభ్యులు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

### సామాన్య భక్తులకు రెండు నుండి మూడు గంటల్లోనే దర్శనం చేసుకునేందుకు ఏర్పాట్లు




కాకినాడ జిల్లా, జగ్గంపేట,జనం రిపోర్టర్ నవంబర్ 18: తిరుపతి జిల్లా తిరుమలలో టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశం సోమవారం అన్నమయ్య భవన్ లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీటీడీ ఛైర్మన్ బి.ఆర్.నాయుడు టీటీడీ పాలకమండలి సభ్యులు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ తో పాటు బోర్డు సభ్యులందరూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీటీడీ పాలక మండలి కమిటీ కొన్ని నిర్ణయాలు వెల్లడించారు. సర్వదర్శనానికి వచ్చే భక్తులకు 2 నుంచి 3 గంటల్లోగా దర్శన భాగ్యం కల్పిస్తామని అన్నారు. టీటీడీలో పనిచేసే అన్యమత ఉద్యోగులను ప్రభుత్వానికి బదిలీ చేస్తామని టీటీడీ ఛైర్మన్ స్పష్టం చేశారు.ప్రభుత్వ బ్యాంకుల్లోకి టీటీడీ నగదు: డంపింగ్ యార్డులోని చెత్తను 3 నెలల్లో తొలగిస్తామన్న టీటీడీ ఛైర్మన్, శ్రీనివాస సేతు ఫ్లైఓవర్‌కు గరుడ వారధిగా నామకరణం చేస్తున్నట్లు ప్రకటించారు. తిరుమలలో రాజకీయాలు మాట్లాడకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రైవేటు బ్యాంకుల్లోని టీటీడీ నగదును ప్రభుత్వ బ్యాంకుల్లోకి బదిలీ చేస్తామని తెలిపారు.శారదా పీఠం లీజును రద్దు చేసి స్థలాన్ని తిరిగి తీసుకుంటామన్న బి.ఆర్.నాయుడు, పర్యాటక శాఖ ద్వారా ఇచ్చే దర్శన టికెట్లు రద్దు చేస్తున్నామని అన్నారు. నూతనంగా నిర్మిస్తున్న ముంతాజ్ హోటల్ అనుమతి రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. తిరుపతి ప్రజలకు ప్రతినెలా మొదటి మంగళవారం దర్శనానికి అవకాశం కల్పిస్తామని తెలిపారు. శ్రీవాణి ట్రస్టు పేరు రద్దు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. అనంతరం 2025 ఏడాది టీటీడీ క్యాలెండర్‌ను ఛైర్మన్ బి.ఆర్.నాయుడు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పాలకమండలి సభ్యులు ఆవిష్కరించారు.



## లేడీస్ హాస్టల్ ల పరిసర ప్రాంతాలను పరిశీలించిన పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజు



కాకినాడ జిల్లా, గండేపల్లి ,జనం రిపోర్టర్ 18: గండేపల్లి మండలం సూరంపాలెం,రామేశ్వరంపేటలో ఉన్నటువంటి లేడీస్ హాస్టల్ నిర్వహణ, పరిసరాల్ని పెద్దాపురం డి.ఎస్.పి శ్రీహరి రాజు పరిశీలించారు. సోమవారం సాయంత్రం జగ్గంపేట సీఐ %=ఖ% శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఎస్పీ లేడీస్ హాస్టల్ లను పరిసర ప్రాంతాలలో విసిబుల్ పోలీసింగ్ నిర్వహించి , హాస్టల్లో ఉంటున్న విద్యార్థుని లతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి శ్రీహరి రాజు హాస్టల్లోని పరిసరాలను పరిశీలించి,వారికి ఉన్నటువంటి సేఫ్టీ అండ్ సెక్యూరిటీ వివరాలను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థినులకు పోలీస్ పరంగా పూర్తిస్థాయిలో భరోసా భద్రతను కల్పించారు. పైన తెలిపిన రెండు గ్రామాల్లో ఉన్నటువంటి లేడీస్ హాస్టల్ల పరిసర ప్రాంతాలు అన్నిటిని ఈరోజు సాయంత్రం చూడటం జరిగిందని డిఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా హాస్టల్లో ఉన్నటువంటి సెక్యూరిటీ ఫీచర్స్ పైన, సీసీ కెమెరాలు ఏర్పాటు, పనితీరు పట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రోడ్డు భద్రతపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా మహిళా రక్షక్ కార్యక్రమం పై విద్యార్థినులకు వివరించారు. మహిళా రక్షక్ ద్వారా అందించే సేవలను, మహిళా భద్రత, మహిళా రక్షణ, మహిళలపై లైంగిక దాడుల పట్ల, మహిళలకు ఉన్నటువంటి పటిష్టమైన చట్టాల పట్ల పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు.హాస్టల్ ద్వారా ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థినులంతా ఎట్టి పరిస్థితుల్లోనూ ఈవిటీజింగ్, ర్యాగింగ్ వంటి వాటి జోలికి పోరాదని సూచించారు. అదేవిధంగా సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. అవాంఛనీయ వ్యక్తులు పంపించేటటువంటి వాట్సప్, టెక్స్ మెసేజ్ లో వచ్చే లింకులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ చేయరాదని సూచించారు. ఫేక్ అకౌంట్స్ ద్వారా మిమ్మల్ని ట్రాప్ లో దింపి సైబర్ నేరాలకు పాల్పడే వంటి అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తలు వహించాలన్నారు. ముఖ్యంగా ప్రేమ పేరుతో కొంతమంది కేటుగాళ్లు మాయమాటలు చెప్పి మీ వద్ద ఉన్నటువంటి పర్సనల్ డేటా, అకౌంట్ బ్యాలెన్స్ ఇతర వ్యక్తిగత వివరాలను చోరీ చేసే పరిస్థితులు ఎక్కువగా ఉన్నందున ప్రతి ఒక్క విద్యార్థిని అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గండేపల్లి ఎస్సై యువి శివ నాగబాబు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు .

## నవ దంపతులకు పెళ్ళికానుక 20 వేల రూపాయలు అందించిన టిడిపి కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్



కాకినాడ జిల్లా ,జగ్గంపేట , జనం రిపోర్టర్,నవంబర్ 18: స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నవ దంపతులకు పెళ్ళికానుక 20 వేల రూపాయలు అందించిన కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ వివరాల్లోకెళ్తే జగ్గంపేట గ్రామంలో చింతపల్లి అనంతలక్ష్మి వారి కుమార్తె చింతపల్లి దుర్గాభవాని, కోట వీర వెంకట సత్యనారాయణ నవ దంపతులకు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ అందిస్తున్న 20,000 రూపాయలు పెళ్ళికానుక జ్యోతుల నవీన్ కుమార్ అందజేశారు. జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా 20,000వేల రూపాయల చెక్కును నవ దంపతులకు అందించి ప్రతి పేదింటి ఆడపడుచు పెళ్లి సమయంలో ఈ పెళ్లి కానుక ఇస్తున్నామని ఇది 49వ పెళ్ళికానుక అని నవీన్ అన్నారు. ఈ కార్యక్రమంలోమరిశెట్టి భద్రం, అడబాల వెంకటేశ్వరరావు, గద్దె మారుతి, పైలా శివరామకృష్ణ తదితరులు హాజరయ్యారు.

## జన్నిపోగు ప్రభాకర్ కుటుంబాన్ని పరామర్శించిన దద్దాల

**20 వేలు ఆర్థిక సహాయం అందించిన దద్దాల**



(కనిగిరి నవంబర్ 18 జనంరిపోర్టర్ ): కనిగిరి నగర పంచాయతీ మాచవరం లో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన జెన్నిపోగు ప్రభాకర్ కుటుంబాన్ని కనిగిరి వైసీపీ ఇన్చార్జ్ దద్దాల నారాయణ యాదవ్ పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన వారి కుటుంబ అవసరాల నిమిత్తం జెన్నిపోగు ప్రభాకర్ సతీమణి విశ్రాంతమ్మ ( వసంత) కు 20రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పార్టీ అన్ని విధాల వారి కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో కనిగిరి జెడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ సూరసాని మోహన్ రెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు కటికల వెంకటరత్నం, సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి వార్డు కౌన్సిలర్ రాజా చంద్రశేఖర్ రెడ్డి,రాజిబాబు,బెంజిమెను విజయ్ ఇమ్మానియేలు కృపారావు రవి రత్నం ఇస్రాయేలు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీలో ఉన్న స్వేచ్ఛ ఏ పార్టీలో లేదు

**హైదరాబాద్, :** సంగారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో TPCC చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో ఉన్న స్వేచ్ఛ ఏ పార్టీలో లేదన్నారు. సీఎం రేవంత్‌ని వ్యతిరేకించిన అది పార్టీ కోసమే కానీ వ్యక్తిగతం కాదని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కొంత నారాజ్ ఉన్నారు ఆ విషయం తెలుసు అన్నారు. మీకు ఆ హక్కుంది.. మేము మీకు అండగా ఉంటామని ఆయన వ్యాఖ్యానించారు. మీరు పదేళ్లలో ఎంత అభివృద్ధి చేశారో చెప్పండి.. మేము 11 నెలల్లో ఎంత అభివృద్ధి చేశామో చూపిస్తామని హరీష్ రావుకి పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు. మన ప్రభుత్వంలో ఎన్నో అభివృద్ధి పనులు చేస్తున్నామని, అవన్నీ ప్రతి ఒక్క కార్యకర్త ప్రజలకు వివరించాలన్నా మహేష్ గౌడ్. జనవరిలో కొంతమంది పార్టీ నాయకులకు పదవులు ఇస్తామని, స్థానిక సంస్థల ఎన్నికల్లో మన సత్తా చాటాలన్నారు. అధికారంలోకి వచ్చి 11 నెలల్లోనే ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని, బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కై కాంగ్రెస్ పార్టీపై కుట్ర పన్నుతున్నాయన్నారు. కార్యకర్త కూడా సీమని కలిసే వెసులుబాటు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉందని, కార్యకర్తలు నారాజ్ అయితే మేం కుర్చీ దిగాల్సిందేనని ఆయన అన్నారు. మరోసారి మనం అధికారంలోకి రావాలి ఢిల్లీలో రాహుల్ గాంధీ ప్రధాని కావాలని, కేసీఆర్ రాష్ట్రాన్ని ఆగం చేస్తే కాంగ్రెస్ పార్టీ రిపేర్లు చేస్తుందన్నారు. అంతేకాకుండా..బంగారు తెలంగాణ అంటే కేసీఆర్ కుటుంబం మాత్రమే బంగారుమయం అయ్యిందని ఆయన విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో బీటలు బారుతున్నాయని, కాంగ్రెస్ పార్టీ కట్టిన ప్రాజెక్టు 70 ఏళ్లయిన చెక్కు చెదరలేదని, వచ్చే ఎన్నికల నాటికి తెలంగాణలో బీఆర్ఎస్ ఉండదన్నారు మహేష్ గౌడ్. హరీష్ రావు కూడా పక్క చూపులు చూస్తున్నాడని, చివరికి పార్టీలో తండ్రి, కొడుకు, కూతురు తప్ప ఎవరూ మిగలరని ఆయన వ్యాఖ్యానించారు.

## మహారాష్ట్ర ప్రజలకు పవన్ కల్యాణ్ హామీలు..

**అమరావతి,:** మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాల్గొంటున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా మహారాష్ట్ర ఎన్నికల గురించి ఆయన ట్వీట్ చేశారు. మహారాష్ట్ర, ఛత్రపతి శివాజీ మహారాజ్ భూమి, మరాఠా పరాక్రమానికి చిహ్నంగా, సనాతన ధర్మ రక్షకునిగా నిలుస్తుందన్నారు. శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు, నాయకత్వ వారసత్వంతో తరాలకు స్ఫూర్తినిచ్చే ఈ పుణ్యభూమిని సందర్శించడం గర్వకారణంగా ఉందన్నారు. పిఠాపురం శ్రీపాద శ్రీ వల్లభ స్వామి వారి ఆశీస్సులతో, పారిశ్రామిక, ఆర్థిక అభివృద్ధిలో వేగంగా అభివృద్ధి చెందుతూ, తన వీర స్ఫూర్తిని నిలబెట్టే మహారాష్ట్ర శ్రేయస్సు, పురోగతి కోసం తాను ప్రార్థిస్తున్నానన్నారు. దిగ్గజ నాయకుడు బాలాసాహెబ్ థాకరే జీని కూడా తాను గుర్తుంచుకుంటానన్నారు. ఆయన నిర్భయ నాయకత్వం ప్రతి భారతీయుడికి స్ఫూర్తిని నింపిందన్నారు. మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారం సందర్భంగా మహారాష్ట్ర నుంచి పిఠాపురంలోని శ్రీపాద శ్రీ వల్లభ స్వామి వారి ఆలయానికి వెళ్లే భక్తులు రైల్ స్టాప్ లేకపోవడంతో పడుతున్న ఇబ్బందుల గురించి తెలుసుకున్నానని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ విషయాన్ని రైల్వే శాఖతో చర్చిస్తానని, వారి ప్రయాణాన్ని సులభతరం చేయడానికి పిఠాపురంలో రైళ్లు ఆగేలా చూస్తానని హామీ ఇస్తున్నానన్నారు. తన లాతూర్ సందర్శన సమయంలో తిరుమలలో స్వామివారిని దర్శించుకునే భక్తుల కోసం లాతూర్ నుండి తిరుపతికి నేరుగా రైలు, విమాన సేవల కోసం తనకు అభ్యర్థనలు వచ్చాయన్నారు. వీలైనంత త్వరగా ఈ సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు చర్చించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తున్నానని పవన్ పేర్కొన్నారు. ఈ నెల 20వ తేదీన మహారాష్ట్ర ఎన్నికలకు సిద్ధమవుతున్న తరుణంలో ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా మార్గనిర్దేశం చేసే 'ఎన్డీఏ మహాయుతి' కూటమికి మద్దతు ఇవ్వాలని తాను ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. ఈ ఎన్నికల్లో కూటమి అద్భుతమైన విజయాన్ని హృదయపూర్వకంగా కోరుకుంటున్నానన్నారు. మహారాష్ట్ర వారి పాలనలో ఒక ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని హృదయపూర్వకంగా కోరుకుంటున్నానన్నారు.


# ఊబకాయంతో గుండెకు ముప్పు

**రెండు దశాబ్దాల్లో 180 శాతం పెరుగుదల**

**1999లో లక్ష మంది పురుషుల్లో 2.1గా ఉన్న మరణాల రేటు..**

**2020 నాటికి 7.2కు పెరుగుదల**

**అమెరికన్ హార్ట్ అసోసియేషన్ వెల్లడి**



ఆధునిక జీవన శైలి, ఆహారపు అలవాట్లు, ఒత్తిడి... అన్ని వయసుల వారిపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. వెరసి కొన్ని అనారోగ్య, దీర్ఘకాలిక సమస్యలు చుట్టుముడుతున్నాయి. ఇందులో ఊబకాయం కూడా ఆ కోవకు చెందినదే. వివిధ జబ్బులకు కారణమవుతున్న ఈ సమస్య మరణాల ముప్పును కూడా పెంచుతోంది. ఊబకాయుల్లో గుండె జబ్బుల మరణాలు గడచిన రెండు దశాబ్దాల్లో గణనీయంగా పెరిగినట్టు అమెరికన్ హార్ట్ అసోసియేషన్ అధ్యయనంలో వెల్లడైంది. 1999 నుంచి 2020 నాటికి ఊబకాయంతో ముడిపడి ఉన్న గుండె జబ్బుల మరణాల రేటు సుమారు 180 శాతం పెరిగినట్టు నిర్ధారించారు.

### పురుషుల మరణాల రేటులో పెరుగుదల

అధ్యయనంలో భాగంగా ఊబకాయ సంబంధిత ఇస్కిమిక్ గుండె జబ్బుతో ముడిపడిన 2.26 లక్షల మరణాలపై పరిశోధన నిర్వహించారు. 1999లో ప్రతి లక్ష మంది పురుషుల్లో 2.1గా మరణాలు రేటు ఉన్నట్టు గుర్తించారు. ఇది 2020నాటికి 243 శాతం పెరిగి 7.2కు చేరుకున్నట్టు వెల్లడించారు. అదేవిధంగా మహిళల్లో 1999లో ప్రతి లక్ష మందికి 1.6గా ఉన్న మరణాల రేటు... 131 శాతం పెరిగి 2020 నాటికి 3.7కు చేరుకుంది. అధ్యయనంలో గుర్తించిన అంశాల ఆధారంగా ఇస్కిమిక్ హార్ట్ స్ట్రోక్‌కు ఊబకాయం తీవ్రమైన ప్రమాదకారిగా నిర్ధారించారు. బరువు పెరుగుతున్న కొద్దీ గుండె జబ్బుల ప్రమాదం వృద్ధి చెందుతోందని అధ్యయనంలో పాల్గొన్న డాక్టర్ అలీనా మోహిస్సన్ తెలిపారు.

### ఏమిటీ ఇస్కిమిక్ హార్ట్ డిసీజ్

గుండెకు రక్తం సరఫరాలో ఏర్పడే ఇబ్బందిని 'ఇస్కిమిక్ హార్ట్ డిసీజ్' అంటారు. దీనికి పొగతాగడం, బీపీ, షుగర్, రక్తంలో కొలెస్ట్రాల్, ఊబకాయం ప్రధాన కారణం. గుండెకు రక్తం సరఫరా అయ్యే నాళాల్లో అడ్డంకులు ఏర్పడినప్పుడు కొన్ని రోజులకు గుండె కండరం క్రమేణా క్షీణిస్తూ... దెబ్బతింటుంది. ఈ డ్యామేజ్ శాశ్వతంగా అవ్వకముందే గుర్తించి వైద్యం చేస్తే ప్రాణాపాయ పరిస్థితులను అరికట్టవచ్చు. యాంజియోగ్రామ్ పరీక్ష ద్వారా రక్తనాళాల్లో అడ్డంకులను వైద్యులు గుర్తిస్తారు. అడ్డంకులు ఉన్నట్లయితే అవసరమైన మేరకు చికిత్స చేయడం, స్టెంట్ వేయడం ద్వారా సమస్యను పరిష్కరించవచ్చు. %రి

### ప్రతి ముగ్గురు ఊబకాయుల్లో ఇద్దరి మృతికి గుండె జబ్బే కారణం

ప్రపంచవ్యాప్తంగా గడిచిన నాలుగు దశాబ్దాల్లో ఊబకాయుల సంఖ్య రెట్టింపు అయ్యింది. దీంతో ప్రతి ముగ్గురు ఊబకాయుల్లో ఇద్దరి మరణాలకు గుండె జబ్బులే ప్రధాన కారణమని ఇటీవల ఓ అధ్యయనం వెల్లడించింది. ఊబకాయుల్లో గుండె వైఫల్యం, ఆకస్మిక గుండెపోటు, ధమనుల గోడల్లో కొవ్వు పేరుకుపోవడం, రక్తం గడ్డ కట్టడం, గుండె కొట్టుకోవడంలో అసమతుల్యత ప్రమాదాలు ఉన్నట్టు ఆ సర్వేలో గుర్తించారు. సాధారణ బరువున్న వారితో పోలిస్తే ఊబకాయుల్లో టైప్-2 డయాబెటీస్ బారినపడే ప్రమాదం మూడు రెట్లు అధికమని పేర్కొన్నారు. 20-49 ఏళ్ల వయసున్న పురుషుల్లో 78 శాతం, మహిళల్లో 65 శాతం అధిక రక్తపోటుకు బాడీమాస్ ఇండెక్స్(బీఎంఐ) ఎక్కువగా ఉండటమే కారణమని గుర్తించారు.

# సందిగ్ధ జ్ఞానం




జ్ఞానానికి, అజ్ఞానానికి మధ్య ఉన్నది 'అ'భేదమే కదా అనుకుంటాం కానీ, ఆ రెండింటికీ మధ్య ఏడు సముద్రాలంత దూరం ఉంది. అజ్ఞానమనే చీకటి ఒడ్డు నుంచి, జిజ్ఞాస అనే అలల మీదుగా, జ్ఞానమనే వెలుగుల తీరం వైపు సాగే ప్రయాణంలో ఆనందమే మనకు తెప్పవుతుంది. అందుకే జ్ఞానానందమనే మాట పుట్టింది. అయితే, ఆ ఆనందాన్ని అంటిపెట్టుకుని ఒక విషాదమూ ఉంటుంది. అది ఏమిటంటే... మన ఊహకు అందనంత వయసున్న ఈ అనంతవిశ్వంలో భూమి ఒక గోళీకాయ కన్నా కూడా చిన్నదనుకుంటే, దానిపై జీవించే మనిషి నలుసుపాటి కూడా చేయడు. అతని అస్తిత్వాన్ని కాలం కొలమానంతో కొలిస్తే అది కొన్ని క్షణాలను మించదు. కనుక అనంతవిశ్వం గురించిన జ్ఞానం సంగతలా ఉంచి, ఈ భూమి గురించి, ఈ భూమి మీద తన మనుగడ గురించిన జ్ఞానం మొత్తాన్నే ఒక మనిషి తన జీవితకాలంలో సంగ్రహించుకోవడం అసాధ్యం. అదీ అసలు విషాదం. మనిషిలో మెదడు ఎప్పుడు వికసించిందో అప్పుడే అతనిలో విశ్వం గురించిన జ్ఞానాన్వేషణ మొదలై, వేలసంవత్సరాలుగా కొనసాగుతూనే ఉంది. చంద్రుడి వృద్ధి, క్షయాలను అనుసరించి కాలగణనాన్నీ, ఋతుభ్రమణాన్ని అనుసరించి వేటజంతువుల గుర్తింపునూ మనిషి ప్రారంభించి వాటిని ఒక పొడవాటి ఎముకపై నమోదు చేయడం నక్షత్రాలు, రాశులతో ముడిపడిన జ్యోతిర్విజ్ఞానానికి నాంది అయిందంటారు. ఆపైన మొక్కల సేకరణ నుంచి, పెరటిసాగుకుబీ అక్కడి నుంచి వ్యవసాయానికి సాగే క్రమంలో ఆహారవిజ్ఞానాన్ని బహుముఖాలుగా విస్తరించుకుంటూ వెళ్ళాడు. రాతిపనిముట్ల తయారీలో సాంకేతికజ్ఞానాన్ని, ఏదో అతీతశక్తి ఈ విశ్వాన్ని సృష్టించి నడిపిస్తోందన్న ఊహ నుంచి మత, ఆధ్యాత్మిక విజ్ఞానాన్నిబీ నియమ నిబంధనలు, కట్టుబాట్లతో కలసి జీవించడం నుంచి సంస్కృతిని సంతరిస్తూ, నిర్మిస్తూ వచ్చాడు. ఇందులో ప్రతిదీ జ్ఞానాన్వేషణలో మేలి మలుపేబీ జ్ఞానపు నిచ్చెన నధిరోహించడంలో నిశ్చయాత్మకమైన మెట్టే. నగరాల నిర్మాణం మీదుగా నాగరికతాదిశగా సాగిన ఈ యాత్రలో ఇంతవరకు మనిషి ఎక్కడా మడమ తిప్పింది లేదుబీ ఆకాశమే హద్దుగా ఆ యాత్ర ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. అయినా సరే, సంపూర్ణజ్ఞానం మనిషికి ఎప్పటికీ అందని ఎండమావిలా ఊరిస్తూనే ఉంది. కనిపించని జ్ఞానచంద్రుడి చీకటిపార్శ్వం అదే. సంకేతాల నుంచి లిపిని అభివృద్ధి చేసుకుని జ్ఞానాన్ని పుస్తక రూపంలో భద్రపరచడం ఈ క్రమంలో మరొక మెరుపుల మజిలీ. మొదట్లో విశ్వసృష్టి, దేవుడు, మతం, ఆధ్యాత్మికత, శాస్త్ర విజ్ఞానం, సాంకేతికజ్ఞానం వగైరా వింగడింపు లేకుండా తనకు తెలిసిన జ్ఞానం మొత్తాన్ని, తనకు తెలిసిన ప్రక్రియలో ఒకేచోట రాశిపోసిన ఉత్సాహం మనిషిది. అందుకే గణితశాస్త్రాన్ని కూడా పద్యాల్లో చెప్పిన పావులూరి మల్లన్నలు మన దేశంలో, మన సాహిత్యంలో కనిపిస్తారు. తర్వాత తర్వాత జ్ఞానం అనేక శాఖలు గల మహావృక్షంగా ఎదిగిపోయి, ఒక మనిషి తన జీవితకాలంలో ఏ ఒక్క శాఖనూ పూర్తిగా తేరి చూసే వీలుకుండా నిలువుగా అడ్డంగా విస్తరించిపోయింది. తన కళ్ళ ముందే ఉన్న, తన నిత్యజీవనంతో ముడిపడి ఉన్న, తన అనుభవంలోకి వచ్చే అనేక విషయాల ఆనుపానులు తెలియకుండానే మనిషి తన జీవితకాలాన్ని ముగించవలసి రావడం కన్నా పెనువిషాదం ఇంక ఏముంటుంది? ప్రసిద్ధ కథారచయిత పెద్దిభొట్ల సుబ్బరామయ్య 'ఇంగువ' అనే కథలో ఈ విషాదాన్నే ఒకింత హాస్యగంభీరస్ఫోరకంగా చిత్రిస్తారు. అందులో రాజశేఖరం అనే వ్యక్తిని ఇంగువ ఎలా తయారవుతుందనే ప్రశ్న చిరకాలంగా వేధిస్తూ ఉంటుంది. అతను వృద్ధాప్యంలో మంచం పడతాడు. ఒక మిత్రుడు అతణ్ణి చూడడానికి వెడతాడు. రాజశేఖరం అతి కష్టం మీద నోరు తెరచి అదే ప్రశ్న అడుగుతాడు. దానికి సమాధానం తెలుసుకోకుండానే జీవితం చాలిస్తానేమోనన్న బెంగ అతని ముఖంలో కనిపిస్తుంది. మిత్రుడు వెంటనే వెళ్ళి ఇంకో మిత్రుని కలసి సమాధానం కనుక్కొని తిరిగి వస్తాడు. కానీ అప్పటికే రాజశేఖరం కన్నుమూస్తాడు. ఇప్పటిలా ఇంటర్నెట్ అందుబాటులోకి వచ్చి, గూగుల్ శోధించి ఉంటే, 'ఫెరులా' అనే మొక్క నుంచి పుట్టే జిగురే గట్టిపడి ఇంగువగా తయారవుతుందనీ, 'అసాఫోటిడా' అనేది దాని శాస్త్రీయ నామమనీ, ఈ మొక్క ఎక్కువగా ఇరాన్ ఎడారుల్లో, అఫ్ఘానిస్తాన్, ఉజ్బెకిస్తాన్ పర్వతప్రాంతాలలో సాగవుతుందనీ రాజశేఖరం తెలుసుకుని ఉండేవాడు. అలాగని అతనికా అదృష్టం లేకపోయిందనడానికీ వీల్లేదు. ఇంటర్నెట్ ఆధారిత బహుళ మాధ్యమాలతో సమాచారవిప్లవం కొత్తపుంతలు తొక్కిందనుకునే ఈ రోజున కూడా చిన్న చిన్న సందేహాలు తీరకుండానే దేహం చాలించే రాజశేఖరాలు ఉంటూనే ఉన్నారు. జ్ఞానతీరానికి ఏ కొంచెమైనా దగ్గరవడానికి ఏ అత్యాధునిక సాధనాలూ సాయపడడం లేదు. పరిమిత జీవితకాలం అతని నిస్సహాయతను ఇప్పటికీ గుర్తుచేసి వెక్కిరిస్తూనే ఉంది. మరోవైపు సమాచార ఉల్బణం నుంచి నిక్కమైన సమాచారానికి బదులు అసత్యాలు, అర్ధసత్యాలు, వక్రీకరణలు పుట్టుకొచ్చి జ్ఞానాన్వేషణను అజ్ఞానాన్వేషణగా మార్చివేశాయి. అలా వ్యాప్తిలోకి వచ్చినదే 'ఫేక్' లేదా నకిలీ సమాచారమనే మాట. నేటి రాజశేఖరాలను వేధిస్తున్నది కేవలం సమాచార రాహిత్యం కాదు, నిజమో, అబద్ధమో తెలియని సమాచార సందిగ్ధం. జ్ఞాన, అజ్ఞానాల మధ్య ఆ మాత్రపు అక్షరభేదాన్ని కూడా తుడిచేసి పూర్తి అభేదాన్ని స్థాపించే యుగంలో ఉన్నాం. అదీ విషాదం!

# డిఎపి ఎరువుకు గాజా యుద్ధం బ్రేక్




రబీసాగు విస్తీర్ణం గత ఏడాది కన్నా 7.4 శాతం తగ్గింది. గత ఏడాది నవంబర్ 8 నాటికి 157.73 లక్షల హెక్టార్లలో సాగు విస్తీర్ణం ఉండగా, ఈ ఏడాది 146.06 లక్షల హెక్టార్లలోనే సాగు విస్తీర్ణం కనిపిస్తోంది. సెనగలు, ఆవాలు, గోధుమ, జొన్నలు సాగు విస్తీర్ణం 7 శాతం వరకు తగ్గింది. గోధుమ 15.5 శాతం, సెనగలు 10.4 శాతం, ఆవాలు 1.6 శాతం, జొన్నలు 25.1 శాతం గత ఖరీఫ్ సీజన్ సాగు కన్నా ఈ రబీ సీజన్‌లో తక్కువ సాగు విస్తీర్ణానికి పరిమితం అయ్యాయి. గోధుమ, ఆవాలు పంటల దిగుబడి అధికంగా సాధించాలంటే డై అమోనియం ఫాస్ఫేట్ (డిఎపి) ఎరువులు విరివిగా వాడవలసి ఉంటుంది. కానీ ఇజ్రాయెల్ గాజా యుద్ధ సంక్షోభం డిఎపి ఎరువు కొరతకు దారి తీస్తోంది. పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో డిఎపి సరఫరా సమృద్ధిగా చేయాలంటూ ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలపై రైతులు ఒత్తిడి తెస్తున్నారు. డిఎపి ముమ్ముందు లభిస్తుందో లేదో అని రైతులు ఎరువుల పంపిణీ కేంద్రాల్లో ఆందోళనలకు దిగుతున్నారు.ఈ మూడు రాష్ట్రాలతో పాటు పశ్చిమబెంగాల్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, కర్ణాటక రాష్ట్రాల్లో కూడా డిఎపి వినియోగం ఎక్కువే. పంటలకు డిఎపి విరివిగా వినియోగించడం పరిపాటిగా వస్తోంది. పంటల నత్రజని, సల్ఫర్ అవసరాలను డిఎపి బాగా నెరవేరుస్తుంది. కానీ ఈ రాష్ట్రాల రైతులను డిఎపి కొరత తీవ్రంగా వేధిస్తోంది. హమాస్‌పై ఇజ్రాయెల్ యుద్ధంతో ఎర్రసముద్రంలో ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ యుద్ధం ప్రకంపనలు పశ్చిమాసియాలో విస్తరించి ఇరాన్, లెబనాన్, హెజ్‌బొల్లా, హూతీలు ఎర్రసముద్రంలో అంతర్జాతీయ సముద్ర మార్గం ద్వారా రవాణాకు తీరని ప్రతిబంధకాలు సృష్టిస్తున్నారు. మధ్యధరా సముద్ర మార్గాన్ని సూయెజ్ కాలువ ద్వారా హిందూ మహాసముద్రానికి అనుసంధానం చేసేది ఎర్రసముద్రమే. ఈ ఎర్రసముద్రంపై యెమెన్‌లోని హూతీలు పట్టుసాధించారు. నౌకల రాకపోకలకు తీవ్రఅంతరాయం కల్పిస్తున్నారు. అదేపనిగా నౌకలపై దాడులకు దిగుతుండడంతో ఎర్రసముద్రం మీదుగా సరకు రవాణా తగ్గిపోతోంది. ఆసియా ఆఫ్రికా ఖండాల మధ్య ఉన్న ఎర్రసముద్రం అంతర్జాతీయ వాణిజ్యంలో కీలకమైనది. ఈ సముద్ర మార్గం ద్వారా ఐరోపా, పశ్చిమాసియా, ఆఫ్రికా తదితర ప్రాంతాలకు, దేశాలకు భారత్ సరకు రవాణా చేస్తుంది. ఈజిప్టులోని సూయెజ్ కాలువ ద్వారా వెళ్లే ఈ మార్గం విదేశీ వాణిజ్యానికి కీలకం. ఏటా సూయెజ్ కెనాల్ మార్గంలో సుమారు 17,000 వరకు నౌకలు పయనిస్తుంటాయి. అయితే రెండేళ్లుగా జరుగుతున్న రష్యాఉక్రెయిన్ యుద్ధం కారణంగా అంతర్జాతీయ చమురు, ఆహారధాన్యాలు, ఎరువుల ఎగుమతి దిగుమతుల్లో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. గాజాపై ఇజ్రాయెల్ దాడులకు నిరసనగా ఇరాన్ మద్దతుతో హూతీ తిరుగుబాటుదారులు హింసకు దిగుతున్నారు. ఫలితంగా 2023 నవంబరు నుంచి ఈ మార్గం ద్వారా పయనించే అన్ని నౌకలపైనా దాడులు కొనసాగుతున్నాయి. సమీప భవిష్యత్తులో ఎర్రసముద్రంలో అలజడి తగ్గే అవకాశం కనిపించకపోవడంతో ఎగుమతిదారులు ప్రత్యామ్నాయ మార్గాలను వెతుకుతున్నారు. ఇందులో భాగంగా దక్షిణాఫ్రికాలోని కేప్ ఆఫ్ గుడ్‌హోప్ మార్గాన్ని వినియోగిస్తున్నారు. దీనివల్ల సుదూర ప్రయాణం చేయాల్సి రావడంతోపాటు గమ్యం చేరడానికి ఎక్కువ రోజులు పడుతుంది. ఫలితంగా రవాణా రుసుములు, వ్యయాలు మరింత పెరుగుతాయి. ప్రపంచంలోని దిగ్గజ షిప్పింగ్ కంపెనీలు సూయెజ్ కాలువ మార్గాన్ని వాడటం తాత్కాలికంగా నిలిపివేశాయి. ఈ నేపథ్యంలో ఎరువుల దిగుమతులపై ఆధారపడిన భారత్ వంటి దేశాలకు ఎరువులు అందడం కష్టసాధ్యమవుతోంది. భారత్ ఏటా 100 లక్షల టన్నుల డిఎపిని వినియోగిస్తోంది. వీటిలో అధిక భాగం దిగుమతుల ద్వారానే లభిస్తోంది. ఈ పరిస్థితుల్లో డిఎపి లోటు ప్రస్తుతం ఏకంగా 2.4 లక్షల మెట్రిక్ టన్నులకు దాటింది.ఫలితంగా సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో డిఎపి కష్టాలు మరింత పెరిగాయి. సెప్టెంబర్ నవంబర్ సీజన్‌లో కావలసినంత ఎరువును అందుబాటులో ఉంచాలని భావించినా ఆ స్థాయిలో సరకు దిగుమతి కాలేదు. భారత్ 2019 20లో 48.7 లక్షలు, 202324 లో 55.67 లక్షల మెట్రిక్ టన్నుల డిఎపిని దిగుమతి చేసుకుంది. డిఎపికి బదులు నైట్రోజన్, పాస్ఫరస్, పొటాసియం (ఎన్‌పిజి) ఎరువును వాడాలని రైతులకు కేంద్రం సూచిస్తోంది. ఇదిలా ఉండగా అంతర్జాతీయ మార్కెట్‌లో పెరిగిన ధరల వల్ల కూడా భారీగా డిఎపిని కేంద్రం కొనుగోలు చేయలేని పరిస్థితి ఏర్పడింది. 2023 సెప్టెంబరులో టన్ను డిఎపి 589 డాలర్లు ఉంటే, ఈ సెప్టెంబరు నాటికి ధర 632 డాలర్లకు పెరిగింది. అయినా కేంద్రం రాయితీ ద్వారా ఆ భారాన్ని భరిస్తూ వచ్చింది. 202021 సీజన్ నుంచి 50 కిలోల బస్తా ధర రూ, 1350 దాటకుండా చూసింది. రష్యాతో పాటు సౌదీ అరేబియా, ఈజిప్టు, మొరా కో, చైనాల నుంచి కూడా డిఎపిని దిగుమతి చేసుకుంటోంది.

# కెసిఆర్ మౌనం వెనుక ఏముంది



రాష్ట్రంలో రాజకీయాలు శీతాకాలపు చలిని మరిపించేంత వేడి పుట్టిస్తున్నా తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు మౌనమే పాటిస్తున్నారు. అప్పుడప్పుడు పార్టీ నాయకులు, కార్యకర్తలతో అంతర్గతంగా మాట్లాడుతున్న అంశాల సారాంశం మాత్రం బయటకు వస్తోంది. ఇటీవలే పాలకుర్తి నియోజకవర్గం వారితో మాట్లాడి, పంపిందీ అటువంటి సందేశమే! చాన్నాళ్లుగా ఆయన పాటిస్తున్న మౌనం వెనుక ఏముంది! అది వ్యూహాత్మక ఎత్తుగడా? రాజకీయ వైరాగ్యమా? జనం మెదళ్లను ఈ ప్రశ్న తొలుస్తోంది. ఇదుగో ఇప్పుడొస్తారు, అదుగో అప్పుడొస్తారు, అసెంబ్లీకి క్రమం తప్పకుండా వస్తూ సర్కారును ఎండగడతారు, దీపావళి కాగానే జనంలోకి వచ్చి జిల్లాల్లో పర్యటనలు చేస్తారు ఇలా రకరకాల వార్తా కథనాలు సామాజిక మాధ్యమాల్లో వస్తున్నా ఆయన మాత్రం బయటకు రాలేదు. అసెంబ్లీలో ఒక పూట కనిపించారంతే! అసెంబ్లీ, లోక్‌సభ రెండు వరుస ఎన్నికల్లో భారత్ రాష్ట్ర సమితి బిఆర్ఎస్ ఓటమి తర్వాత ఇంటికి, ఫామ్ హౌజ్‌కు మాత్రమే కెసిఆర్ పరిమితమవుతున్నారు. బయట ఏ కార్యక్రమాల్లోనూ పాల్గొనడం లేదు. అసెంబ్లీ ఎన్నిక ఫలితాల రోజు తగిలిన కాలిగాయం వల్ల ఆస్పత్రిలో, ఇంట్లో కొంతకాలం వైద్య చికిత్స తీసుకున్నారు. లోక్‌సభ ఎన్నికల ముందు కొన్నాళ్లు బస్సుయాత్ర చేశారు. ఇక లోక్‌సభ ఎన్నికల్లో కనీసం ఒక స్థానమైనా దక్కక పార్టీ పరాజయం పొందిన తర్వాత ఆయన ఎక్కడికీ రావట్లేదు. అధికారికంగా రాజకీయ ప్రకటనలూ చేయట్లేదు. రాష్ట్రంలో, కేంద్రంలో పాలక పక్షాలైన కాంగ్రెస్, బిజెపి నాయకులు నేరుగా ఆయనపై విమర్శలు చేసినా, నిర్దిష్ట ఆరోపణాస్త్రాలు సంధించినా కెసిఆర్ బదులీయడం లేదు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఒకడుగు ముందుకు వేసి, 'మీకు విశ్రాంతి కోసమే ప్రజలు అలా తీర్పిచ్చారు, విశ్రాంతి తీసుకుంటూనే ఉండండి, మీ ఇంట్లో నాలుగుద్యోగాలు పోవడం తప్ప రాష్ట్రంలో ఎవరికీ, ఏ నష్టమూ లేద'ంటూ రెచ్చగొట్టినా ఆయనేం స్పందించడం లేదు. దీని వెనుక ఏదో బలమైన కారణమే ఉండి ఉంటుందనే ఊహ రాజకీయ వర్గాల్లోనే కాక, సామాన్య జనంలోనూ ఉంది! పుష్కర కాలానికిపైగా ఉద్యమం నడిపి, తెలంగాణ సిద్ధించాక పదేళ్లు అధికారం చెలాయించి నిత్యం క్రియాశీలంగా ఉన్న నాయకుడు ఒక్కసారిగా తెరపై నుంచి తప్పుకోవడాన్ని, ఆరు మాసాలు కనబడక, వినబడక పోవడాన్ని ప్రజలు ఒకింత వింతగానే చూస్తున్నారు. గెలిచి తీరుతాం అని నమ్మిన చోట జనం ఇంత దారుణంగా ఓడించడమేమిటి? అన్న బాధ ఆయన్ని కొంతకాలం వేధించే ఉంటుంది. 'మేము చెప్పిన నిజాలు నమ్మలేదు, కాంగ్రెస్ అబద్ధాలను ప్రజలు నమ్మటం వల్లే మా అధికారం పోయింది, సరే అసెంబ్లీ పోతే పోయింది, లోక్‌సభ ఎన్నికల్లోనైనా పది, పన్నెండు సీట్లిస్తే గట్టిగా స్వరం వినిపించడానికి, తెలంగాణ అస్తిత్వం నిలబెట్టడానికి ఉంటుందని తానే స్వయంగా కోరినా ఒక చోటైనా బిఆర్ఎస్‌ను గెలిపించకపోవడాన్ని ఎలా అర్థం చేసుకోవాలి' అన్న ప్రశ్న ఆయన్ని వెంటాడింది. దాని మూలంగా 'ఏహే, ఈ జనం ఇంతే, వారికి నేనింత జేసినా చివరకు ఇవా ఫలితాలు? ఇదా పరిణామం?' అనే రాజకీయ వైరాగ్యమేమో? అందుకే ఆయన బయటకు రావట్లేదేమో! నోరి విప్పట్లేదేమో? అనే సందేహానికీ ఆస్కారముంది. కానీ, తరచి చూస్తే, అలా అనిపించట్లేదు. సమకాలికుల్లో ఎంతో పరిణతి చెందిన నాయకుడాయన. రాజకీయ వైరాగ్యమేమీ ఆయనకు లేదని, ఇది వ్యూహాత్మక మౌనమే అనుకోవడానికి ఊతమిచ్చే సంకేతాలు తరచూ వెలువడుతున్నాయి. ఒకోసారి ఒంటరిగా, చిన్న బృందాలుగా, సమూహాలుగా పార్టీ నాయకులు కార్యకర్తలు అప్పుడప్పుడు కెసిఆర్‌ను కలుస్తున్నారు. వారినుద్దేశించిన ఆయన జరిపే ప్రసంగాలు, సంభాషణలను విశ్లేషించినా అదే స్పష్టమవుతోంది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు, సీనియర్ మాజీ మంత్రి టి. హరీష్‌రావులకు తరచూ సూచనలు, సలహాలు ఇస్తుండటం, దిశానిర్దేశం చేస్తుండటాన్ని బట్టి ఆయనకొక నిర్దిష్ట వ్యూహమున్నట్టు తెలుస్తోంది. పార్టీ మారిన ఎంఎల్ఎలను 'ఫిక్స్' చేసి, ఎండగట్టడానికి అవిశ్వాస తీర్మానం మంచి అస్త్రమనే ప్రతిపాదన ఒకటి పార్టీలో వచ్చింది. దాన్ని తిరస్కరించి, అది తొందరపాటవుతుంది తప్ప ఫలితమీయదని ఆ ఆలోచనను కెసిఆర్ విరమింపజేసినట్టు సమాచారం. అదే సమయంలో న్యాయపరంగా పటిష్ట పోరాటం చేయాలన్న ఆయన సంకల్పమే కేసును తాజా స్థితివరకు తెచ్చింది. ఉప ఎన్నికల పరిస్థితి తేవాలని ఆయన పట్టుదలగా ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలే తిరస్కరిస్తారు, అంత వరకు ధైర్యం కోల్పోకుండా ఓపిగ్గా ఉండాలని పార్టీ శ్రేణులకు బోధిస్తున్నారు. అందులో భాగంగానే ఆయన మౌనం వహిస్తున్నట్టుంది. కెసిఆర్ తనయ, ఎంఎల్సి కవితకు ఢిల్లీ లిక్కర్ కేసులో సుప్రీం కోర్టు బెయిల్ ఇచ్చే వరకు కూడా ఈ అంశం ఆయన్ని మానసికంగా కృంగదీయడం తెలిసిందే! బెయిల్‌పై విడుదల తర్వాత ఆయన లాగే ఆమె కూడా దాదాపు మౌనాన్నే ఆశ్రయించారు.

## వ్యూహం. ఎంత కాలం?

తాను బయటకు రాకపోయినా, మౌనం వీడి మాట్లాడకపోయినా పార్టీ సీనియర్ నాయకుల్ని, శ్రేణుల్ని ప్రభుత్వంపైకి కెసిఆర్ బాగానే ఉసిగొల్పుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసే తప్పిదాల్ని ఎప్పటికప్పుడు ఎత్తి చూపాలనే విషయంలో ఆయనకు భిన్నాభిప్రాయం లేదు. తాను మాత్రం నోరు విప్పి మాట్లాడటం లేదు. బహిరంగ ప్రకటనలేవీ చేయట్లేదు. తాను నోరిప్పితే సిఎంతో సహా మంత్రి మండలి మొత్తం ఒంటికాలిపై లేచి, గాయిగాయి చేసి గత్తర లేపుతారని, అంతకన్నా మౌనమే మంచిదని ఆయన ఓ నిశ్చితాభిప్రాయానికి వచ్చినట్టుంది. కొన్ని కీలక విషయాల్లో మాట్లాడినా పదేళ్ల తమ హయాంలో అవే అంశాల్లో జరిగిన తప్పిదాలు, లోపాలు ఎత్తిచూపే, ఎండగట్టి నిందించే అస్త్రాలను కాంగ్రెస్ చేతికిచ్చినట్టవుతుందనే భయం కూడా లోలోపల ఉండొచ్చు. రుణమాఫీతో సహా రైతు సమస్యల నుంచి సర్పంచులకు బిల్లులు చెల్లించని దీనస్థితి వరకు ఏది ఎత్తుకున్నా ఎదురు నిందలు తప్పట్లేదు. ఈ స్థితిలో కొంతకాలం నిరీక్షణే మంచిదని ఆయన వ్యూహం. 2023 అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ, 'కాంగ్రేసోల్ల మాటలు నమ్మి ఓట్లేయక మీరు మమ్మల్ని ఓడిస్తారనుకోండి, మాకు పోయేదేమీ లేదు, మేం పోయి రెస్ట్ తీసుకుంటం, గప్పుడు ఇగ మీకే కష్టాలు' అని కెసిఆర్ స్వయంగా చెప్పారు. ఫలితాల తర్వాత కూడా. హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చదని, ప్రజల్ని ఇబ్బందుల పాల్జేసుందనీ మాట్లాడిన సందర్భాలున్నాయి. రోజులు గడిచే కొద్దీ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వంపై కోపం, అసహనం, చీత్కారం పెరుగుతాయని ఆయనకి తెలుసు. 'తప్పులు చేస్తున్నారు, చేయనీయండి.. వాళ్ల పతనం వాళ్లే లిఖించుకుంటారు' అనే తలంపుతో, 'పరిస్థితి పక్వానికి రావాలనే'ది ఆయన ఆలోచన. అది గ్రహించని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆవేశపడిపోతున్నారని, నాలుగేళ్ల పాటు ఆర్థిక మానవ వనరుల్ని వృథా చేసుకోవడం అనవసరమనేది కెసిఆర్ నిశ్చితాభిప్రాయం.

## ఉద్యమకాలం వేరు

తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావం తర్వాత దాదాపు పదమూడేళ్ల ఉద్యమ కాలంలో కెసిఆర్ వ్యూహాత్మక నాయకత్వం నెరిపారు. ఉద్యమాన్ని ఒకోసారి ఉధృత స్థితికి, ఇంకోసారి మంద్ర స్థితికి తీసుకువెళ్తూ 'ఢీల్ మాంజా' వ్యూహం పాటించేది. ఉద్యమం కనుక అప్పుడది సాగింది. తానే ప్రకటించినట్టు ఇప్పుడు బిఆర్ఎస్ ఓ ఫక్తు రాజకీయ పార్టీ! పోటీ పార్టీలు రంగంలో ఉన్నాయి. కెసిఆర్ ప్రత్యక్ష నేతృత్వం లేకుండా పార్టీని వదిలేస్తే ఆ రాజకీయ శూన్యతలోకి వ్యాపించడానికి బిజెపి వంటి పార్టీలు సిద్ధంగా ఉన్నాయి. ఢిల్లీ నాయకత్వం కూడా 'దక్షిణ' ప్రాధాన్యతతో దూకుడుగా ఉంది. గుడులని, ఇతర ప్రజా సమస్యలని ఇప్పటికే బిజెపి ప్రజాక్షేత్రంలో ప్రత్యక్ష పోరాటాలు మొదలెట్టింది. అసెంబ్లీ ఓటమి తర్వాత త్వరగా కోలుకోనందునే లోక్‌సభ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు అధ్వానపు ఫలితాలొచ్చాయి. పొరుగునున్న ఆంధ్రప్రదేశ్‌లో 23 సీట్లకు పరిమితమైన 2019లో చంద్రబాబు గానీ, 67 ఒకసారి (2014), అయిదేళ్ల అధికారం అనుభవించిన 151 నుంచి 11కు మరోసారి (2024) పడిపోయినపుడు జగన్మోహన్‌రెడ్డి గానీ పక్షం రోజుల్లో కోలుకొని ప్రజాక్షేత్రంలోకి వచ్చారు. జనాలకి అండగా నిలబడి, పార్టీ శ్రేణులకు కొత్త నమ్మకాన్ని కలిగించారు. బిఆర్ఎస్‌కు ఎన్నికల్లో ఓటమి కొత్తేమీ కాదు. సవాల్‌గా రాజీనామా పత్రాలు విసిరి తెప్పించిన ఉప ఎన్నికల్లోనూ పలు చోట్ల ఓడింది. 2009లో ఇతర పార్టీలన్నిటితో కలిసి మహాకూటమి గట్టి పోరినా.. డజన్ సీట్లూ దక్కని దుస్థితి. ఉద్యమకాలంలో మద్దతిచ్చినట్టు సబ్బండ వర్గాలు ఇపుడు పార్టీ వెంట నడవటం లేదు. ఎప్పట్లాగే రెడ్డి సామాజిక వర్గాన్ని కాంగ్రెస్ మచ్చిక చేసుకుంటే బిజెపి బిసి రాగం వినిపిస్తోంది. తొలి రెండు ఎన్నికల్లోనూ లభించినంత బిసిల, ముస్లిం మైనారిటీల, దళితుల మద్దతు బిఆర్ఎస్‌కు 2023, 2024 ఎన్నికల్లో లభించలేదు. కుటుంబ పాలన అనే తప్ప. ఇన్నేళ్లలో పార్టీకి 'వెలమ' అని కులముద్ర పడలేదు. కానీ, దూరమైన సామాజిక వర్గాలను తిరిగి సమీకరించుకోవడానికి కెసిఆర్ ప్రత్యక్ష నేతృత్వానికి మించిన అస్త్రం పార్టీకి మరోటి లేదు.

# దుఃఖ వికసిత భారత్‌కు దారి



బ్రిటిష్ వారు పరిపాలన చేసిన కాలం కంటే, ఇప్పుడు మన దేశంలో ధనవంతులకు, పేదలకు మధ్య అంతరం అనేక రెట్లు అధికంగా ఉంది. ఆదాయం, సంపద పంపిణీ మన సమాజంలో ఎంతో అస మానత్వంతో కూడుకొని ఉంది. ఇప్పటికే దేశంలో వున్న కోటీశ్వరు లకు తోడు, 2023 నాటికి మరో 94 మంది కొత్తగా బిలియనీర్లు జత అయ్యారని 'హురన్ రీసర్చ్ ఇన్‌స్టిట్యూట్' తెలిపింది. 2024 ప్రపంచంలోని అత్యంత ధనికుల జాబితా ప్రకారం చూసినా, ఒక్క అమెరికా మినహాయిస్తే, మరి ఏ ఇతర దేశంలోనూ జరగని విధంగా, భారతదేశంలో ఒక్క ఏడాది కాలంలోనే ఇంత ఎక్కువ మంది బిలియనీర్ల జాబితాలోకి చేరడం జరిగింది. బుద్ధుడు జన్మించిన లుంబిని నుండి, అతడు నిర్వాణం చెందిన కుశినార లేదా కుశినగర్‌కి మధ్య ఉన్న దూరం మరీ ఎక్కువ ఏం కాదు. కానీ వందల ఏళ్ల క్రితం బుద్ధుడు చేసిన ఈ మహత్తర ప్రయాణంలో, ఆయన ప్రతిపాదించిన జ్ఞానం, విలువలు భారతీయ సమాజానికి ఇంకా సుదూర లక్ష్యాలు గానే ఉన్నాయి. 29 ఏళ్ల వయసులో హృదయం వుండాల్సిన చోట వున్న యువరాజు సిద్ధార్థుడు, ఒక వృద్ధుడిని, రోగ పీడితుడిని, కుళ్ళిపోతున్న శవాన్ని, సన్యాసిని చూసిన తర్వాత, రాజ్యాన్ని త్యజించాడు అని చెబుతారు. మనిషి దుఃఖ కారణాలు, వాటి నివారణ మార్గాలను అన్వేషిస్తూ బయలుదేరిన అతడు చివరకు బుద్ధుడై, బిక్షుకుడై, లోకమంతా తిరుగుతూ, బోధిస్తూ తన 80వ ఏట మరణించాడు. ఆయన పుట్టింది, మరణించింది ఒకప్పటి పురాతన భారతదేశమే. మనిషి దుఃఖానికి హేతువేమిటి? అది పోయే మార్గం ఏమిటి అనే ప్రశ్న ఈ లోకంలో ఎల్లప్పుడూ ఉన్నప్పటికీ, దాన్ని పట్టించుకునే వాళ్ళు తక్కువే. ఈ అన్వేషణ వ్యక్తులుగా, ఎవరైనా, ఎక్కడైనా చేస్తూ ఉండొచ్చు. కానీ, బుద్ధుడు పుట్టిన ఈ దేశంలో అధికారంలో వుంటూ ప్రజలను పరిపాలించే ప్రభుత్వాలకి, ఎన్నికల సమయం లో ఊరూరూ తిరిగే, ఓటమి పాలయ్యాక పాదయాత్రలు చేసే రాజకీయ నాయకులకు మన దేశంలో మెజారిటీ ప్రజలు ఎదుర్కొంటున్న పేదరికం, కుల, జెండర్, మతపర వివక్ష పట్టాలి కదా. కానీ ఇవి వారికి ఎన్నడూ, పెద్దగా పట్టలేదు. నిజానికి వాళ్ళ దృష్టిలో భారత దేశం జ్వలామాయంగా వెలిగిపోతోంది ఇప్పుడు. మొన్నటికి మొన్న, అత్యంత కుబేరుడు అంబానీ కొడుకు పెళ్లి వేడుకలను వైన, వైన కథనాలుగా ప్రసార మాధ్యమాలు చూపినప్పుడు, మిరుమిట్లు గొలిపిన ఆ వెలుగులు, దేశంలోని చీకటి కోణాలపైకి ఎంత వద్దనుకున్నా ప్రసరించినప్పుడు, ఎలాంటి వ్యత్యాసాల మధ్య, ఎంతటి కటిక చీకట్ల మధ్య ఈ దేశ ప్రజలు బతుకుతున్నారో, అన్ని రకాల రంగాలలోనూ అసమానతలు ఎంత ఎక్కువగా ఈ దేశంలో వున్నాయో చాలా మందికి అర్థం అయింది. దేశం వెలిగిపోతూ, దూసుకుపోతూ వుందని మనకి ఎప్పుడూ చెబుతూ వుండే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ఎర్రకోట సాక్షిగా, భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశాల సరసన చేరుస్తామని, అంటూ 'వికసిత్ భారత్ 2047' ప్రకటించినప్పుడు, ఆ వెలుగుల వైపు చాలా మంది, ముఖ్యంగా భారతీయ జనతా పార్టీ అభిమానులు ఆరాధనగానే చూశారు. ఎకనామిక్స్‌ను అంటే, అర్థ శాస్త్రాన్ని 'మోడీ నో మిక్స్' గా పిలిచే అంతగా వారు పరవశించారు. సంపదలెల్ల పోగుపడిన వెలుగు ధగధగలకి అధిపతులు జనాభాలో కేవలం 10 శాతంగా ఉన్న జనాభానే. వాళ్ళ చేతుల్లో 77% జాతీయ సంపద పోగుపడి ఉంది. మళ్లీ వీళ్ళలోనూ ఒక శాతం జనాభా చేతుల్లోనే 57% జాతీయాదాయం ఉంది. 1947 స్వాతంత్ర్యానంతరం, దేశంలో కోటీశ్వరులు ఉన్నప్పటికీ, ఆనాడు అవలంబించిన, మిశ్రమ ఆర్థిక విధానాలు, కీలకమైన రంగాలు అన్నింటా కేంద్ర ప్రభుత్వ సంస్థల ఏర్పాటు, భూసంస్కరణలు, ఇలాంటి అనేక చర్యల ఫలితంగా వీరి సంపదలు, గత రెండు, మూడు దశాబ్దాలలో పెరిగినంత వేగంగా మాత్రం పెరగలేదు. 1980 నాటి నుండే ప్రభుత్వాలు ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టడానికి ప్రయత్నించినప్పటికీ, 1990ల నాటికల్లా, నూతన ఆర్థిక విధానాలు, లిబరలైజేషన్, గ్లోబల్ మార్కెట్ రంగ ప్రవేశం, బహుళజాతి కంపెనీల పెట్టుబడులకు గేట్లు బార్లా తెరవడం, ప్రభుత్వ సంస్థల అమ్మకాలు, విమానాశ్రయాలు, గనులు, పోర్టులు, ప్రాజెక్టులు ఒకటనేది ఏమిటి, సకల రంగాలను ప్రైవేటు వారికి కట్టబెట్టడం వంటి అనేక విధానాలు ముందుకొచ్చాయి. మొదటి నుండీ సంపదలు కొద్దిమంది చేతిలో కేంద్రీకృతం కావడం మనకి కొత్త కాకపోయినప్పటికీ, స్వాతంత్ర్యం నాటికి, ఇప్పటికీ మధ్య చాలా తేడా వుంది. 1947 ప్రాంతాలలో 1.3 శాతంగా, 1982 నాటికి 6.1.శాతంగా వున్న ఈ పెరుగుదల, నూతన ఆర్థిక విధానాల తర్వాత, ఎన్నో రెట్లు స్వల్ప కాలంలోనే ఎంతో వేగంగా పెరిగి, 2022 నాటి కల్లా 22.6%గా నమోదు అయింది. బ్రిటిష్ వారు పరిపాలన చేసిన కాలం కంటే, ఇప్పుడు మన దేశంలో ధనవంతులకు, పేదలకు మధ్య అంతరం అనేక రెట్లు అధికంగా ఉంది. ఆదాయం, సంపద పంపిణీ మన సమాజంలో ఎంతో అసమానత్వంతో కూడుకొని ఉంది. ఇప్పటికే దేశంలో వున్న కోటీశ్వరులకు తోడు, 2023 నాటికి మరో 94 మంది కొత్తగా బిలి యనీర్లు జత అయ్యారని 'హురన్ రీసర్చ్ ఇన్‌స్టిట్యూట్' తెలిపింది. 2024 ప్రపంచంలోని అత్యంత ధనికుల జాబితా ప్రకారం చూసినా, ఒక్క అమెరికా మినహాయిస్తే, మరి ఏ ఇతర దేశంలోనూ జరగని విధంగా, భారతదేశంలో ఒక్క ఏడాది కాలంలోనే ఇంత ఎక్కువ మంది బిలియనీర్ల జాబితాలోకి చేరడం జరిగింది. భారత దేశానికి సంబంధించిన అతి పెద్ద పారిశ్రామికవేత్తలు, కోటీశ్వరులు అయిన ముఖేష్ అంబానీ, గౌతమ్ అదానీ, సజ్జన్ జిందాల్ వంటి వారు జఫ్ బెజోస్, ఎలాన్ మస్క్ స్థాయి ప్రపంచ కుబేరుల జాబితాలో చోటు సంపాదించుకుంటూ ఉన్నారు. నిజానికి మన దేశంలో పన్నుల భారం కూడా పేదవారిపైనే అత్యధికంగా ఉంది. సుమారు 64% గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ (జిఎస్‌టి) ని 50% మంది జనాభా చెల్లిస్తూ వున్నారు. ఇక సంపద అంతా చేతుల్లో ఉన్నటువంటి ఆ పది శాతం మంది, కేవలం నాలుగు శాతం జిఎస్‌టిని మాత్రమే చెల్లిస్తున్నారు. అంతేకాదు, బ్యాంకుల నుండి వేల కోట్ల రూపాయల రుణాలను తీసుకొని, పన్నులు ఎగవేసేది, దేశం విడిచిపోయేది వీరే. మన దేశం లో 63 మిలియన్ల మంది జనాభా పేదరికం కారణంగా వైద్యం కోసం తమ ఆదాయంలో అత్యధిక భాగం ఖర్చు చేయడం వల్ల పేదరికంలోకి ప్రతి సంవత్సరం నెట్టబడుతున్నారు. 'స్టేట్ ఫుడ్ సెక్యూరిటీ అండ్ న్యూట్రిషన్ ఇన్ ద వరల్డ్ %-% 2023' నివేదిక ప్రకారం, 74% మంది భారత జనాభా ఆరోగ్యకరమైన, కడుపునిండా ఆహారాన్ని పొందలేకపోతూ ఉంది. భారతదేశంలో భూమిపైన ఆధారపడి బతికే జనాభా పెద్ద సంఖ్యలోనే ఉన్నారు. అయితే ఈ జనాభాలో చాలా మందికి భూమి లేదు. గ్రామీణ ప్రాంతంలో పనిచేస్తున్న వాళ్లు పేదరికంలో మగ్గడమే కాకుండా, కొన్ని తరాలపాటు ఆర్థిక అసమాతల మధ్యనే జీవించాల్సి వస్తుంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు, అలాగే వివిధ రాష్ట్రాలకు, ఒకే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు మధ్య ఆర్థికపరమైన అసమానత్వం చాలా పెద్ద ఎత్తున, వేగవంతంగా పెరిగింది. నిజానికి మన దేశంలో ఆర్థిక అంతరాలపై జరిగినంత చర్చ, సామాజిక వ్యవస్థకు సంబంధించిన అంతరాలపై జరగాల్సిన జరగలేదు. వ్యవస్థలోని అంతరాలను మనం లెక్కించేటప్పుడు ఆదాయం, ఆరోగ్యం, విద్య, కులం, మతం, జెండర్ ఇంకా ఆస్తిపాస్తులు ఇలా అనేక విషయాలను పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉంది. మరీ ముఖ్యంగా ఆర్థిక వ్యవస్థ, అంతరాలు, కుల వ్యవస్థతో ఎలా ముడిపడి వున్నాయో అర్థం చేసుకునేందుకు మరింత లోతైన విశ్లేషణ జరగాలి. జెండర్ అసమానతలున్న 146 ప్రపంచ దేశాల్లో 127వ స్థానంలో భారతదేశం ఉందని 'గ్లోబల్ జెండర్ గ్యాప్ రిపోర్ట్ 2023' చెప్తూ ఉంది. దీన్ని బట్టి స్త్రీల స్థితి ఏమిటో తెలుసుకోవచ్చు. కోట్లాది మంది భారతీయ ప్రజలు ప్రభుత్వం ఇస్తున్న మినిమం గ్యారంటీ వేజ్ ఎంప్లాయిమెంట్ ప్రోగ్రాంలో భాగంగా 100 రోజుల పని మీద ఆధారపడి, రోజుకి నాలుగు డాలర్లు సంపాదిస్తూ, ఆ వేతనంపైనే కుటుంబం అంతా బతకాల్సిన స్థితిలో జీవిస్తునారు. పబ్లిక్ పాలసీ, సంక్షేమ పథకాలు అన్నీ కూడా అనేక మార్పులకు గురికావడనే కాకుండా, కుదించబడుతూ ఉన్నాయి. ప్రభుత్వం ప్రజా సంక్షేమాలపైన, ఆరోగ్యం, విద్య, పౌష్టికాహారం వంటి అంశాల పైన పెట్టే ఖర్చును తగ్గించి వేసింది. ఆర్థిక అంతరాలు గతం నుండీ ఉన్నా, ఇప్పటికీ ఈ అతి పెద్ద అంతరం అనేది 2014లో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాతే శరవేగంగా, విస్తృత స్థాయిలో జరిగింది. ప్రభుత్వాలు ఆర్థిక, రాజకీయపరమైన నిర్ణయాల్ని తీసుకునేటప్పుడు, అతి ధనవంతులైన కొద్ది మంది బృందాలకు ఎక్కువ అనుకూలంగా చేయడం వల్ల, అంతేకాకుండా ఈ అతి పెద్ద వాణిజ్యవేత్తలతో, బృందాలతో ప్రభుత్వం ప్రత్యక్ష సంబంధాలను నెరపడం ద్వారా తక్కువ కాలంలోనే సంపద కేంద్రీకరణ కొద్ది మంది చేతుల్లోకి వెళ్లడం జరిగిందని, సమాజంలో వ్యత్యాసాలు తీవ్రం అయ్యాయని అధ్యయనాలు తెలుపుతున్నాయి. కనీస జీవన ప్రమాణపు రేఖలకు దిగువని జీవించే ప్రజల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నది. దేశంలో నిరుద్యోగం, అంతర్గత వలసలు, పేదరికం, కుల, మతపర హింస పెరుగుతున్నాయి. 2000 సంవత్సరంలో 54.2 శాతంగా ఉన్న చదువుకున్న నిరుద్యోగుల సంఖ్య 2022 నాటికి 65.7% పెరిగింది అని ఐఎల్ఓ చెప్పింది. 2014 నుండి శ్రామికుల నిజవేతనాలలో పెంపుదల లేదని ప్రముఖ ఆర్థిక శాస్త్రవేత్త జాన్ డ్రీజ్ పేర్కొన్నాడు. ఇండియా ప్రపంచంలోనే ఐదవ అతిపెద్ద గ్లోబల్ ఎకానమీ కావచ్చు కానీ వ్యక్తుల పరంగా తీసుకున్నప్పుడు ఆర్థిక అభివృద్ధి స్థానంలోని సూచీలో 140వ ర్యాంకులో ఉంది. సంపద వికేంద్రీకరణ మన వద్ద జరగలేదు. 2047 నాటికల్లా భారతదేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా, ఆర్థికంగా ఎదిగిన దేశంగా చేస్తానని మోడీ ప్రభుత్వం చెబుతున్నప్పటికీ అది సాధ్యమయ్యే వాస్తవ పరిస్థితులు మాత్రం మన వద్ద లేవు. గౌతమ బుద్ధుడు జన్మించిన ఈ నేలన, ఇప్పుడు ఈ దేశపు మానవుల దుఃఖానికీ, దుర్భర జీవితాలకీ కారణాలను అన్వేషించే తీరిక అధికారంలో ఉన్న, హృదయాలను కోల్పోయిన వారికిలేదు. అందుకోసం అధికారాన్ని త్యజించడం అన్న మాట ఊహకు కూడా అందని విషయం. ఇప్పుడు నడుస్తున్న తీరులోనే 'మోడీ నో మిక్స్' ఆర్థిక వ్యవస్థ నడిస్తే, మన దేశం దుఃఖ వికసిత భారత్‌గా మాత్రం తప్పక మారుతుంది.

## కులగణన సర్వే పై విపక్షాల విమర్శలు అర్థరహితం



**హైదరాబాద్, :** కులగణన సర్వే పై విపక్షాల విమర్శలు అర్థరహితం అన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. తాజాగా సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. సమగ్ర కుటుంబ సర్వే శాస్త్రీయంగా జరుగుతోందని తెలిపారు. ఏ కుటుంబానికి ఏం అవసరం.. ఏ గ్రామానికి ఏం అవసరం సర్వే ద్వారా తెలుస్తోంది. సరైన మార్గంలోనే సర్వే జరుగుతుంది. మనిషి ఎక్స్ రే మాదిరిగా సర్వే జరుగుతుంది. ఇప్పటి వరకు 58 శాతం సర్వే పూర్తి అయింది. హైదరాబాద్ 37 శాతం పూర్తయింది. ఈనెల 30 వరకు సర్వే పూర్తవుతుందని తెలిపారు. కోటి 16 లక్షల 14వేల కుటుంబాలు ఉన్నట్టు అంచనా వేసినట్టు తెలిపారు మంత్రి పొంగులేటి. ముఖ్యంగా కులగణన సర్వేను ఫార్మాట్ ప్రకారం కంప్యూటీకరణ జరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ఇంత మంచి కార్యక్రమాన్ని చేస్తుంటే.. దానికి సహకరించినందుకు ఎమ్మెల్సీ కవితకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు మంత్రి పొంగులేటి. అందరూ సర్వే చేయించుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి, మంత్రులు అందరూ సర్వే చేయించుకున్నారు. చేయించుకోని వారు కూడా చేయించుకోవాలని సూచించారు.

## టీటీడీ పాలక మండలి సంచలన నిర్ణయం.. ఏంటది?



**అమరావతి,:** తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి (తితిదే బోర్డు) సంచలన నిర్ణయం తీసుకుని, భక్తులకు శుభవార్త చెప్పింది. సామాన్య భక్తులకు కేవలం రెండు మూడు గంటల్లోనే శ్రీవారి దర్శనం చేయించేలా ఇకపై చర్యలు తీసుకోనున్నారు. అలాగే, తితిదేలో పని చేస్తున్న ఇతర మతాలకు చెందిన వారికి వీఆర్ఎస్ ఇవ్వడం లేదా ప్రభుత్వ శాఖల్లోకి బదిలీ చేయాలని నిర్ణయించింది. తితిదే కొత్త పాలక మండలి చైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన సోమవారం తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో జరిగింద. ఇందులో అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారు. శ్రీవాణి ట్రస్టును రద్దు చేస్తూ ప్రకటన జారీచేసింది. సామాన్య భక్తులకు రెండు లేదా మూడు గంటల్లో దర్శనం కల్పించేలా మార్పులు చేసేందుకు చర్యలు చేసింది. కంపార్టుమెంట్లలో భక్తులు ఇబ్బందులు పడకుండా త్వరతిగతిన స్వామివారి దర్శనం కల్పించేందుకు ప్రణాళికలు రూపొందించింది. తితిదే పనిచేస్తున్న అన్యమత ఉద్యోగులకు వీఆర్ఎస్ లేదా ప్రభుత్వం శాఖల్లోకి బదిలీ చేయాలని నిర్ణయించింది. డంపింగ్ యార్డులోని చెత్తను మూడు నెలల్లో క్లియర్ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అలిపిరిలో దేవలోక్‌కు కేటాయించిన 20 ఎకరాల భూమిని తిరిగి తితిదేకు అప్పగించే విధంగా ప్రభుత్వానికి లేఖ రాయాలని నిర్ణయం తీసుకున్నారు. తిరుమలలో రాజకీయాలు మాట్లాడటాన్న నిషేధించారు. ఈ నిబంధనను ఉల్లంఘించేవారిపై కేసులు నమోదు చేస్తారు. స్థానికులకు ప్రతి నెల మొదటి మంగళవారం శ్రీవారి దర్శనం కల్పిస్తారు. ప్రైవేట్ బ్యాంకుల్లో డిపాజిట్లు ప్రభుత్వ బ్యాంకుల్లో జమ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అన్నదాన ప్రసాదంలో కొత్తగా మరో ఐటమ్ వడ్డించాలని నిర్ణయించారు. శ్రీవారి ప్రసాదాల్లో నాణ్యమైన నెయ్యి వినియోగించేందుకు కమిటీ ఏర్పాటు చేయాలని, శారదా పీఠానికి కేటాయించిన భూములు రద్దు చేసి, శారదా పీఠం నిర్మించిన భవనాన్ని కూల్చివేయాలని పాలక మండలిలో నిర్ణయం తీసుకున్నారు. అలాగే, పర్యాటక శాఖకు కేటాయిస్తున్న నాలుగు వేల ఎస్ఈడీ టిక్కెట్లను రద్దు చేశారు.

## మండలి నుంచి మళ్లీ మళ్లీ వైసీపీ వాకౌట్..



**అమరావతి,:** శాసన మండలి నుంచి మళ్లీ మళ్లీ వాకౌట్ చేశారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు.. శాసన మండలిలో వైసీపీ ఇచ్చిన ఇసుక కొరత, భవన కార్మికుల కష్టాలపై వాయిదా తీర్మానం, అగ్రిగోల్డ్ బాధితులపై పీడీఎఫ్ ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని తిరస్కరించారు ఛైర్మన్. అయితే, ప్రశ్నోత్తరాల సమయంలోనే సభ్యుల మధ్య వాగ్వాదం మొదలైంది.. రాష్ట్రంలో గత ప్రభుత్వం కంటే ఈ ఐదు నెలల్లో క్రైమ్ రేటు తగ్గిందన్నారు హోం మంత్రి అనిత.. కానీ, మహిళలపై దాడులు, హత్యలు, అత్యారాలు పెరిగిపోయాయన్నారు వరుదు కల్యాణి. దిశ చట్టం తీసుకొస్తారా, దిశ యాప్ కొనసాగిస్తారా లేదా అని ప్రశ్నించారు కల్పలతా రెడ్డి. అయితే, సభ్యుల ప్రశ్నలకు సమాధానం ఇస్తూ గత ప్రభుత్వ పాలనలో అనేక లోపాలున్నాయన్నారు హోం మంత్రి అనిత.. దిశ చట్టం లేదు. నిర్భయ చట్టం ఉంది.. నిర్భయ కింద కేసులు నమోదు చేయలేదు. కేంద్రం నిధులిచ్చిన ఫోరెన్సిక్ ల్యాబ్ నిర్మించలేదు గంజాయి వినియోగం పెరిగే నేరాలు పెరిగాయంటూ మంత్రి అనిత ఫైర్ అయ్యారు.. దీంతో.. అనిత వ్యాఖ్యలను అడ్డుకున్నారు వైసీపీ సభ్యులు.. లా అండ్ ఆర్డర్ ఫెయిల్ కారణంతోనే నీలాంటి వాళ్ళు సభకు వస్తున్నారని దువ్వాడను ఉద్దేశించి మంత్రి అనిత వ్యాఖ్యలు చేశారు.. అంతేకాదు.. సమాధానం వినటానికి దమ్ము ధైర్యం కావాలని పేర్కొన్నారు.. దీంతో, మంత్రి వ్యాఖ్యలకు నిరసనగా సభ నుంచి వాకౌట్ చేశారు వైసీపీ సభ్యులు.. ఆ తర్వాత ప్రశ్నకు మళ్లీ సభలోకి వచ్చారు. అయితే, శాసన మండలిలో మరోసారి వైసీపీ వాకౌట్ చేసింది.. విద్యుత్ ఛార్జీల సవరణ బిల్లును ప్రవేశపెట్టారు మంత్రి గొట్టిపాటి రవికుమార్.. ఈ బిల్లు పీడీఎఫ్ వ్యతిరేకించింది.. మరోవైపు.. విద్యుత్ ఛార్జీలు పెంచమని అధికారంలోకి వచ్చి ట్రూ అప్ ఛార్జీల విధించడాన్ని వ్యతిరేకించిన వైసీపీ.. సభ నుంచి మరోసారి వాకౌట్ చేసింది.. ఈ నేపథ్యంలో మండలికి టీ విరామం ప్రటించారు ఛైర్మన్ మోషేను రాజు..

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com